
"వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం"
"మీ భూమి-మా హామీ"



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం f: fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
23-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 293, పేజీలు : 10+4 వెల : 6.50




100 సం॥ల తర్వాత.. దేశంలో ఎక్కడాలేని విధంగా
చేపట్టిన ఆధునిక సమగ్ర భూ రీసర్వేలో భాగంగా 2000 గ్రామాల్లోని 7,92,238 మంది భూ యజమానులకు భూ హక్కు పత్రాలను నేటి నుండి 15 రోజులపాటు అందజేసే కార్యక్రమాన్ని నేడు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రారంభిస్తున్న గౌ. ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి..

రాష్ట్ర వ్యాప్తంగా మన భూములు, మన ఆస్తుల పరిరక్షణకు మహా యజ్ఞాన్ని చేపట్టిన జగనన్న ప్రభుత్వం..

ఈ భూ యజ్ఞం మన కోసం..
ఎవరూ సవాలు చేయలేని హక్కులు మనకివ్వడం కోసం...
భావితరాలకు వివాదాలు లేని ఆస్తి ఇవ్వడం కోసం....

భూ వివాదాలకు ఇక చరమ గీతం..
భూ లావాదేవీలు ఇకపై సులభతరం, వివాద రహితం..
ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూ హక్కు పత్రం..

# "వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం"



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

## "మీ భూమి-మా హామీ"

### 100 సం॥ల తర్వాత.. దేశంలో ఎక్కడాలేని విధంగా

చేపట్టిన ఆధునిక సమగ్ర భూ రీసర్వేలో భాగంగా 2000 గ్రామాల్లోని 7,92,238 మంది భూ యజమానులకు భూ హక్కు పత్రాలను నేటి నుండి 15 రోజులపాటు అందజేసే కార్యక్రమాన్ని నేడు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రారంభిస్తున్న గౌ. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

### రీ సర్వే షెడ్యూల్

| రీ సర్వే, భూహక్కు పత్రాల జారీ, అందుబాటులోకి గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు.. | పూర్తి కానున్న గ్రామాలు మరియు పట్టణాల సంఖ్య |
|---|---|
| 23 నవంబర్, 2022 నాటికి | 2,000 |
| ఫిబ్రవరి, 2023 | 4,000 |
| మే, 2023 | 6,000 |
| ఆగస్టు, 2023 | 9,000 |
| అక్టోబర్, 2023 | 13,000 |
| డిసెంబర్, 2023 | 17,584 |
| | (రాష్ట్రంలోని మొత్తం గ్రామాలు, పట్టణాలు) |

డిసెంబర్ 2023
నాటికి దశలవారీగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో భూముల రీసర్వే పూర్తి..
శాశ్వత భూ హక్కు పత్రాల జారీ..

### భూ రికార్డుల ప్రక్షాళన..

భూ కమతం ఒక సర్వే నెంబర్ క్రింద ఉండి,కాలక్రమేణా విభజన జరిగి చేతులు మారినా కూడా సర్వే రికార్డులు అప్ డేట్ కాకపోవడంతో వస్తున్న భూ వివాదాలు, ఇంకా ఇతరత్రా వివాదాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యే గత పరిస్థితికి ఇక చెల్లు చీటీ.. రీసర్వే ద్వారా భూ రికార్డులను ప్రక్షాళన చేసే ప్రతి భూకమతానికి విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించి మీ రికార్డులను సురక్షితంగా, వివాదరహితంగా మీకు అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం..

72.33 mts 45.60 mts

### 1 అత్యాధునిక సాంకేతికత...

- 10,185 గ్రామ సర్వేయర్లు, 3,664 వార్డు ప్లానింగ్ సెక్రటరీల నియామకం... రూ.1000 కోట్ల వ్యయం, 4,500 సర్వే బృందాలు, ఎయిర్ క్రాఫ్ట్‌లు, హెలికాప్టర్లు, డ్రోన్లు, 70 కార్స్ బేస్ స్టేషన్లు, 2,000 రోవర్ల ద్వారా అత్యాధునిక సాంకేతికతతో రీసర్వే...
- ప్రతి భూకమతాన్ని సర్వే చేసి అత్యంత ఖచ్చితత్వంతో అక్షాంశ, రేఖాంశాలు, విశిష్ట గుర్తింపు సంఖ్య, సమగ్రంగా భూ వివరాలు తెలిపే QR కోడ్‌తో కూడిన భూ కమత పటం భూ యజమానులకు జారీ...
- గ్రామ స్థాయిలో భూ రికార్డులన్నీ క్రోడీకరించి తయారు చేసిన మ్యాపులు (భూ కమతాలతో కూడిన గ్రామ పటం), ఇతర భూ రికార్డులు ఇక మీ గ్రామాల్లోనే అందుబాటు.. టాంపరింగ్‌కు ఏమాత్రం అవకాశం లేకుండా ఫిజికల్ మరియు డిజిటల్ పద్ధతిలో భూ రికార్డులు ఇక మీ గ్రామాల్లోనే భద్రం..

34.32mts 41.39mts

### 2 భూ రక్ష...

- ప్రతి భూకమతానికి ఉచితంగా భూరక్ష హద్దు రాళ్ళు..
- డూప్లికేట్, మోసపూరిత రిజిస్ట్రేషన్‌లకు ఇక చెక్..

44.62mts 69.84mts

### 3 శాశ్వత భూ హక్కు..

- జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష క్రింద అందించే భూ సంబంధిత సేవలన్నీ గ్రామ సచివాలయాల్లో సింగిల్ డెస్క్ ద్వారా అందజేత.. ప్రతి స్థిరాస్తికీ ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూ హక్కు పత్రం జారీ..
- భూ లావాదేవీలు, బ్యాంకు రుణాలు ఇకపై సులభం.. వివాద రహితం...

120.39mts 41.39mts

### 4 పారదర్శకత...

- సర్వే ప్రతి అడుగులో భూ యజమానుల భాగస్వామ్యం..
- మండల మొబైల్ మేజిస్ట్రేట్ బృందాల ద్వారా గ్రామస్థాయిలోనే అభ్యంతరాల పరిష్కారం.. భూ యజమానులకు అప్పటికీ ఏమైనా అభ్యంతరాలు మిగిలి ఉంటే సెక్షన్ 12 (S&B యాక్ట్ 1923) కింద పున:పరిశీలనకు కూడా మరో అవకాశం..
- తొలిసారిగా గ్రామ కంఠాలు, పట్టణ ప్రాంతాల్లోని ఇళ్ళు, స్థిరాస్తుల సర్వే మరియు యాజమాన్య ధృవీకరణ పత్రాల జారీ..

72.36 63.83mts

### 5 గ్రామాల చెంతకే సేవలు..

- ఇకపై గ్రామ సర్వేయర్ల ద్వారానే, ఫీల్డ్ లైన్ దరఖాస్తులు 15 రోజుల్లో, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు 30 రోజుల్లో పరిష్కారం..
- ఇకపై గ్రామ సచివాలయాల్లో సర్వే, సబ్ డివిజన్ మ్యుటేషన్ మరియు స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు..
- భూ సమాచారాన్ని ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడినుంచైనా పొందవచ్చు...

74.62mts 63.83mts

### 6 భద్రత...

- నకిలీ పత్రాలకు ఇక తావులేదు..
- భూ యజమానికి తెలియకుండా రికార్డుల్లో ఎలాంటి మార్పులు వీలుపడవు..
- భూ లావాదేవీల ఆధారంగా భూ రికార్డుల్లో వెనువెంటనే మార్పులు...
- అవసరమైన చోట సబ్ డివిజన్ మార్పులు, మ్యుటేషన్లు, రిజిస్ట్రేషన్లు..

24.32mts 60.23


### 7 సర్వే, రిజిస్ట్రేషన్ సేవలు

- జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల సంఖ్య కేవలం 295, మండల సర్వేయర్ల సంఖ్య కేవలం 676.. సర్వే, మ్యుటేషన్ , ఇతరత్రా రిజిస్ట్రేషన్ సేవల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే దుస్థితి.. లంచాలు, వివక్ష.. కానీ మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన గ్రామంలోనే మన గడప వద్దే అత్యంత పారదర్శకంగా సర్వే, సబ్ డివిజన్స్, భూహక్కు పత్రాల జారీ, రిజిస్ట్రేషన్ తదితర సేవలు..


భూ హక్కు పత్రం


QR కోడ్‌తో కూడిన భూ కమత పటం


భూ రక్ష రాయి


డ్రోన్


కార్స్ బేస్ స్టేషన్


రోవర్

ఇప్పటికే రీసర్వే జరిపిన 2000 గ్రామాల్లో కేవలం గత 8 నెలల్లోనే 4.31 లక్షల సబ్ డివిజన్లు, 2 లక్షల మ్యుటేషన్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే చేయడంతో భూ యజమానులకు వారి విలువైన సమయంతో పాటు 27.80 కోట్ల రూపాయల ఆదా..

శ్రీ ధర్మాన ప్రసాదరావు, రెవిన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 23 నవంబర్ 2022 నాడు ఉదయం 11 గంటలకు "వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం" క్రింద భూ హక్కు పత్రాల జారీ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా నరసన్న పేటలో ప్రారంభిస్తారు.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు,యువకుడు

# లారీని ఢీకొట్టిన బొలెరో

ఈ ప్రమాదంలో బొల్లేరో వాహనం నుండి 8మంది ఎగిరి పడగా అక్కడి అక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.నలుగురు గాయపడగా వారిని ఇడిపల్లి ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుండిక్షతగాత్రులను భద్రాచలం తరలించగా చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతిచెందారు. దాంతో మృతుల సంఖ్య 8కి చేరింది.డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి మృతదేహాలు బోల్లేరోలో ఇరుక్కొని పోవటంతో స్దానికులు,పోలీసులు బోల్లేరు డోర్లను గడ్డపారలతో వంచి రెండు మృతదేహాలను బయటకు తీశారు.దాంతో ఘటన స్దలంలో మృతిచెందిన వారి సంఖ్య ఆరుకు చేరింది. మృతులకు సంబంధించి వివరాలు చెప్పే స్దితిలో ఎవరు లేరు. ఘటనా స్థలంలో దొరికిన ఆధార్ కార్డులను బట్టి గాయపడ్డ వారి పేర్లు మాత్రమే తెలిసే పరిస్దితి.

క్షతగాత్రుల్లో 7సం॥వయస్సు ఒక్క బాలుడు దివ్యాన్షు తప్ప అందరి పరిస్దితి విషమంగానే ఉంది.గాయపడ్డ వారిలో దివ్యాన్షు అనే ఈ బుడతడు చెప్పిన వివరాల ప్రకారం వీరి కుటుంబాల ఆచుకి కొంత తెలిసింది..ప్రమాదం సమాచారం తెల్సుకున్న చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి ఘటన స్దలానికి చేరుకొని మృతదేహాలను చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.చింతూరు ఐటిడిఎ పివో ఘటన స్థలాన్ని సందర్శించి క్షతగాత్రులకు భద్రాచలంలో మెరుగైన వైద్యం అందిచేలా డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌ను ఆదేశించారు.

# మహిళలకు మరింత చేయూత

రూ.1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టం చేసారు.రాష్ట్రంలో 55,667అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మారుస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీ చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఆ దిశలో మనం చర్యలను వేగవంతంగా చేపట్టాలన్నారు. సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్థికంగా లక్షాధికారి కావాలన్నారు.ఇంట బయటా గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.ప్రభుత్వం మహిళలు కోసం తీసుకుంటున్న చర్యలు వలన 21వ శతాబ్దపు భారతీయ మహిళ మన రాష్ట్రంలోనే రూపు దిద్దుకోవాలన్నారు.. రెండేళ్ళ తమ పాలనలో అమ్మ ఒడి,రైతు భరోసా, ఫించను కానుక, సున్నా వడ్డీ పథకం,విద్యాదీవెన, వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.42,465 కోట్లు 3.58 కోట్ల లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సీఎం జగన్ తెలిపారు.కోవిడ్ సమయంలో వృత్తి కార్మికుల కుటుంబాలు కష్టంగా బతుకుతున్న పరిస్దితి చూసామన్నారు.అందుకే ఆయా సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేసారు.ఆయా పథకాల కింద అర్హత ఉండి,లబ్ది అందని వారికి అధికారులు ఖచ్చితంగా ప్రయోజనాన్ని కలిగించాలన్నారు.ఏ ఒక్క అర్హుడికి లబ్ది లభించకుంటే అందుకు అధికారులు బాధ్యులవు తారన్నారు.

వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.4500 కోట్లు పైగా ఇచ్చామన్నారు.. 45-60 ఏళ్ళ లోపు మహిళలకు చేయూతను అందిస్తామన్నారు. ఎంపిక చేసిన మహిళలకు ఏటా రూ. 18,750లు ఇస్తామన్నారు.మొత్తంగా ఈ పథకం కింద మహిళలకు నాలుగేళ్ళలో రూ.75వేలు అందజేస్తామన్నారు.మహిళలకు స్దిరమైన ఆదాయం కల్పించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.ఆ మేరకు అమూల్ సంస్దతో సహా పలు ప్రఖ్యాత సంస్దలతో ఒప్పందాన్ని కొనసాగిస్తున్నారు. దాదాపు కోటి మం దికిపైగా మహిళలకు చేయూత,ఆసరా ద్వారా ప్రయోజనం లభిస్తోందన్నారు.తొమ్మిదిలక్షల మంది మహిళలకు రూ.6700కోట్లు ఆసరా కింద ఇస్తున్నామన్నారు.ఏటా రూ.11వేల కోట్లు చొప్పున నాలుగేళ్ళలో రూ.44వేల కోట్లు మహిళలకే అందజేయనున్నామన్నారు.ఆ దిశలో కార్యచణ సాగుతుందన్నారు.

తద్వారా కోటి మంది మహిళ లకు చేతికి ఆర్దిక సహాయం అందిస్తున్నామన్నారు. మహిళలు ఆర్దికంగా కుటుంబాలను స్దిరం చేస్తారన్నారు.ఇది గ్రామీణ ఆర్దిక వ్యవస్దను,మహిళల జీవితాలను మారుస్తుందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల్లోని మహిళల జీవితాల్లో వెలుగును నింపుతుందన్నారు.వారి కాళ్ళమీద వాళ్ళు నిలబడగలిగేలా వారికి మనం సహకారం అందించాలన్నారు. మహిళలకు రక్షణ,భద్రతను కల్పించేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



మంగళవారం కాంబోడియాలో ఆస్ట్రేలియా రక్షణమంత్రి రిచర్డ్ మార్లెస్‌తో భేటీ అయిన భారత్ రక్షణమంత్రి రాజ్‌నాథ్

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కృషి చేస్తామని అన్నారు. 2047 నాటికి స్వాతంత్రంవచ్చి 100 ఎళ్లు పూర్తి అవుతుందని అన్నారు. అప్పటికి దేశ వ్యాప్తంగా 10 లక్షల ఉద్యోగాలు యువతకు అందిస్తామని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నూతనంగా ఉద్యోగాలు పొందిన 70 మందికి నియామక పత్రాలు అందించారు. వీరు సిఐఎస్ఎఫ్, బ్యాంకింగ్, ఎఐఎంసి, బిఎస్ఎఫ్, ఐటిబిపి తదితర విభాగాల్లో నియమితులైయ్యారు. రోజ్‌గార్ మేళా ఉద్దేశాలతో కూడిన విడియో ప్రదర్శన ఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి సిజియం రమేష్ చంద్ర,సిఐఎస్ఎఫ్ డిఐజి నందన్, ముఖేష్, బిజెపి రాష్ట్ర అద్యక్షులు సోము విర్రాజు,ఎమ్మెల్సీ మాధవ్,మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విభజన సమస్యలపై నేడు కీలక సమావేశం

2016 సెప్టెంబర్ వరకే ఏపీ పెండింగ్ అంశాలపై తమ వద్ద జాబితా ఉందని స్పష్టం చేసింది.2016 సెప్టెంబర్ వరకే ఏపీ పెండింగ్ అంశాలపై తమ వద్ద జాబితా ఉందని స్పష్టం చేసింది. పెండింగ్ అంశాల జాబితాను అప్డేట్ చేయాలని ఇప్పటికే రాష్ట్రానికి కేబినేట్ సెక్రటేరియట్ లేఖ రాసింది.ఈ నేపథ్యంలో ఏపీ పెండింగ్ అంశాలపై కేబినెట్ సెక్రటేరియట్ సమావేశం జరుగుతుంది.

# వైఎస్సార్సీపై తిరుగుబాటుకు ప్రజలు రెడీ: నాదెండ్ల

దృష్టిపెట్టామని, ప్రణాళికాబద్ధంగా పటిష్టతకోసం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలు చేశారని తెలిపారు. విజయనగరంజిల్లాలో ఉన్న చెరకు, కోపరేటివ్ వ్యవస్థ పరిశ్రమలను నాశనం చేశారని ఆరోపించారు. జగనన్న కాలనీలు చూసేందుకు పవన్ కళ్యాణ్ విజయనగరం వచ్చినప్పుడు అక్కడ అంతా అవినీతే కనబడిందన్నారు. భూసేకరణ నుండి ఇంటి నిర్మాణం వరకు ప్రతీ అంశంలో అవినీతే జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుందని చెప్పి, ఇప్పుడు సొంత డబ్బులతో కట్టుకోవాలని లబ్ధిదారులను వాలంటీర్లు బెదిరిస్తున్నారని ఆరోపించారు. విజయనగరం జిల్లాలో యువతకి ఉపాధి అవకాశాలు లేక వలసలకు వెళ్లిపోతున్నారన్నారు. విజయనగరంలో పలువురు సమస్యలను పవన్ కళ్యాణ్‌కు తెలియజేసినప్పుడు ఆయన చలించిపోయారన్నారు. యువతకు సంబంధించి ఉపాధి కల్పించేందుకు అన్నిరకాల కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. విజయనగరం జిల్లాలో సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉండి జిల్లాను అభివృద్ధి చేయకపోవడం వారి చేతకాని తనానికి నిదర్శనమన్నారు. సీనియార్టీ ఉంటే ఏమి ఉపయోగమని ప్రశ్నించారు. వైకాపా నాయకులు విమర్శలు చేయడం మానుకొని అభి వృద్ధి చేస్తే మంచిదని హితవుపలికారు. భారీ మెజార్టీతో గెలిసిన వైకాపా పాలకులకు పాలన చేతకాక అసమర్థ పాలనతో రాష్ట్రంలో అరాచకాలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలుఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏ రంగం చూసినా అభివృద్ధి శూన్యంగా కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి సొంతజిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసకోవడం ఆయన ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. 2024లోజగన్మోహన్‌రెడ్డి, ఆయన పార్టీ దిగిపోవడం ఖాయమన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి పవన్‌కల్యాణ్‌ను తిట్టడం కోసమే మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవాచేశారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా జనసేన బలోపేతం అవుతుందనడంలో ఎటువంటి సందేహం అవసరం లేదన్నారు.

# సలహాదారుగా మంగ్లీ

చినట్లు సమాచారం.ఈ విషయంపై అధికారికంగా ఎటువంటి సమాచారం విడుదల కానప్పటికి ఇటీవల తిరుపతి వచ్చిన మంగ్లీ సలహాదారుగా బాధ్యతను స్వీకరించినట్లు ప్రచారం జరుగుతుంది.ఆమె ఈ బాధ్యతలో రెండేళ్ళు కొనసాగుతారని సమాచారం.ఆమెకు నెలకు రూ.లక్ష వేతనం లభిస్తుందని చెబుతున్నారు. మంగ్లీ ఒక తెలుగు న్యూస్ ఛానల్‌లో వ్యాఖ్యాతగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు.ఒక చిత్రంలో కథానాయికగా పలు చిత్రాల్లో కీలక పాత్రలో నటించారు.పలు చిత్రాలకు హిట్ సాంగ్స్ పాడారు.ఆమె జగన్ పాదయాత్ర సందర్భంలోను,ఆయన ఎన్నికల ప్రచారానికి పాటలు పాడారు.అధికార పార్టీ కార్యకర్తల్లో ఈ పాటలు మంచి జోష్‌ను నిలిపాయి.అత్యంత ప్రతిష్టాత్మక బాధ్యతను అప్పగించినందుకు మంగ్లీ సీఎం జగన్‌కు టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం.

# వాయుగుండంతో భయం భయం

బాగోగులు విచారించారు. తడ మండలం భీములవారిపాలెం, తడ తదితర పడవల రేవుల్లో ఇప్పటికే పడవలు నిలిచిపోయాయి. తిరుపతి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తడ మండల తహాశీల్దార్ ఎస్.రామయ్య మండల పరిధిలోని లోతట్టు గ్రామాలకు వెళ్లి పరిశీలించారు. అనపగుంట, తడ ప్రాంతాల్లోని ఎస్టీ కాలనీలకు వెళ్లి తుపాను గాలులు ఎక్కువ తీస్తే పునరావాస కేంద్రాలకు రావాలని ఆదేశించారు. తడ హైస్కూల్, ఇతర చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, తుపాను ప్రభావం ఎదుర్కొనేందుకు తాము 24 గంటలూ అందుబాటులో ఉన్నామని తహాశీల్దార్ తెలిపారు.

ఇప్పటికే తీరప్రాంతాల్లో ఉన్న సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. తడ తహాశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు.

### మెడికల్ కాలేజీల్లో సీనియర్ రెసిడెన్సీ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌ను

# తాత్కాలికంగా సస్పెండ్ చేసిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లో సీనియర్ రెసిడెన్సీ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌ను ఏపీ హైకోర్టు మంగళవారం తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.సీనియర్ రెసిడెన్సీ పోస్టుల నియామకాల్లో ప్రైవేటు మెడికల్ కళాశాల విద్యార్థులను అనుమతించకపోవడంపై డాక్టర్ ఎం.ఝాన్సీరాణి హైకోర్టులో పిటిషన్ వేసారు.ఈ ఫిల్‌పై నేడు విచారణను హైకోర్టు నిర్వహించింది.పిటిషనర్ ఝాన్సీరాణి తరపున హైకోర్టులో న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు విన్పించారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన డాక్టర్‌ను మాత్రమ అనుమతించడం డిసిఐ నిబంధనలకు పూర్తి విరుద్ధమన్నారు.దీనికి సంబంధించిన పత్రాలను న్యాయవాది జడశ్రావణ కుమార్ హైకోర్టు అందించారు. ప్రభుత్వం నిబంధనలను పరిశీలించకుండానే ఉద్యోగాల భర్తీ వ్యవహారంలో వ్యవహరిస్తోందన్నారు. ఆయన వాదనలతో ఏపీ హైకోర్టు అంగీకరించింది.ఈ విషయంలో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లో సీనియర్ రెసిడెన్సీ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది. ప్రభుత్వం దాఖలు చేసిన అంగీకార పత్రంలో నోటిపికేషన్ జారీకి అనుసరించిన అంశాలు, వ్యతిరేకంగా వచ్చిన అభ్యంతరాలపై స్పష్టమైన వివరణను కోరింది.ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# రాజధాని విషయంలో సిఎం జగన్ నిర్ణయానికి కట్టుబడి ఉంటా

### మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్



**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమ గ్రాభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్న ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి తాను పూర్తి అండగా ఉంటానని మైలవరం ఎంఎల్‌ఏ వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేసారు.ముఖ్యమంత్రి రాజధాని విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉంటాన్నారు.మంత్రివర్గం నిర్మాణ విషయంలో సీఎం జగన్ సుదీర్ఘంగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నారన్నారు.ఫలానా సామాజిక వర్గానికి పదవిచ్చారనే ప్రశ్న సరికాదన్నారు.సీఎం జగన్ నిర్ణయాలు, సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్య క్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. కమ్మ సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో ప్రాధాన్యత లేదంటూ తన తండ్రి వసంత నాగేశ్వరరావు అభిప్రాయాలకు తనకు పొంతన పెట్టవద్దన్నారు. తాను తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ఆచితూచి వేసే అడుగు వేస్తారన్నారు.ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారన్నారు. సీఎం జగన్‌ను అనుసరించే తాను ఉంటానన్నారు, జగనన్న ఇళ్లు అత్యంత ఆధునీకంగా నిర్మిస్తున్నారు. జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు సీఎం జగన్ కల్పి స్తున్నారన్నారు.

# 71వేలమందికి ఉద్యోగపత్రాలు

లోను, ప్రస్తుతం కొనసాగుతున్న గుజరాత్‌లోకూడా డబుల్‌ఇంజన్‌నినాదం ఎక్కువ మారుమోగింది. విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా 71,056 మందికి నియామకపత్రాలు అందచేసారు. దేశవ్యాప్తంగా మొత్తం 45 ప్రాంతాల్లో నియామకపత్రాలను అందచేస్తున్నట్లుప్రధానిమోడీ వివరించారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నికలున్నందున ఆరాష్ట్రాలు మినహా ఇతరప్రాంతాల్లో నియామకపత్రాలు అందచేసామన్నారు. గడచిన నెలరోజుల్లోనే మహారాష్ట్ర, గుజరాత్‌లలో వేలాదిగా నియమాకపత్రాలు అందచేసాయి కొన్నిరోజులముందు ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వ కూండా అనేకమంది యువతకు నియామకపత్రాలు అందచేసింది. జమ్ముకాశ్మీర్, లడక్, అండమాన్‌నికోబార్‌దీవులు, లక్షద్వీప్, దాద్రానాగర్ హవేలి, డామన్ డయ్యూ, చండీఘర్ వంటిప్రాంతాల్లో కూడా రోజ్‌గార్‌మేళాలు నిర్వహించి వారికి నియామకపత్రాలు అందించామని ప్రధానిమోడీ తెలిపారు.

# వేటకొడవళ్లకు రేంజర్ బలి

### రక్తసిక్తమైన పోడు పోరు
### గుత్తికోయల దాడిలో ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావు మృతి



**చంద్రుగొండ, నవంబరు 22ప్రభాతవార్త:** ఛత్తీసగఢ్ రాష్ట్రంవలస గొత్తికోయల వేట కొడవళ్ల వేటుకు ఫారెస్టు ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు (45) మృతి చెందిన సంఘటన సంచలనం సృష్టించింది. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామంలో నివసిస్తున్న ఛత్తీసగఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గొత్తికోయల అడవిలో నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌లో గొత్తికోయలు పశువులను మేపుతున్నారన్న సమాచారం మేరకు రోజు మాదిరిగానే విధి నిర్వహణలో పోకలగూడెం పరిధిలో అడవిలో లేబర్ పనులు చేస్తున్న వారిని పరిశీలిస్తున్న రేంజర్‌కు బెండాలపాడు పరిధిలో వాచర్ భూక్యా రాములు పాలనంటేషన్‌లో పశువులు మేపుతున్నారన్న విషయాన్ని తెలిపాడు. దీంతో ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు సెక్షన్ ఆఫీసర్ రామారావుతో బైక్‌పై వెళ్లి బెండాలపాడు ప్లాంటేషన్‌కు చేరుకున్నారు., వెంటనే పశువులను వెళ్లగొట్టాలని చెప్పడంతో వాచర్ రాములు సెక్షన్ ఆఫీసర్ రామారావులు పశువులను బయటికి తోలుతున్న క్రమంలో శ్రీనివాసరావు పశువులను చిత్రీకరిస్తున్న క్రమంలో అక్కడే ఉన్న ఇద్దరు గొత్తికోయలు వీడియోలు తీస్తున్నారంటూ శ్రీనివాసరావుపై కత్రతో దాడి చేయగా కిందపడ్డ శ్రీనివాసరావుపై వేటకొడవలితో విచక్షణా రహితంగా నరకడంతో ముఖంపై నుదుటిపై మెడ తెగడంతో అక్కడే శ్రీనివాసరావు కుప్పకూలి పోయాడు. ఆయన వెంట వెళ్లిన సెక్షన్ ఆఫీసర్ రామారావు అక్కడ నుంచి ప్రాణభయంతో పారిపోయి జరిగిన సంఘటనను పోలీసులకు అటు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి అధికారులు చేరుకున్నారు. రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న శ్రీనివాసరావును స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ వసంతకుమార్, స్థానిక ఎస్సై విజయలక్ష్మీ, శ్రీనివాసరావుపై దాడి వివరాలు తెలుసుకొని వెంటనే ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు. ఇదిలా ఉండగా శ్రీనివాస రావుకు మెరుగైన వైద్యం కోసం అంబులెన్సులో ఖమ్మం తరలించగా పరీక్షించిన వైద్యులు శ్రీనివాసరావు మృతి చెందినట్లు చెప్పారు. మండలంలో జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీ వినీత్ చంద్రుగొండ చేరుకొని హత్య జరిగిన వివరాలు తెలుసుకొని ఎస్పీ వినీత్ కూడా ఘటనా స్థలానికి చేరుకొని పరిశీ లించారు. హత్యకు గురైన శ్రీనివాసరావు వెంట ఉన్న సెక్షన్ ఆఫీసర్ రామారావును హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అప్పటికే హత్యకి పాల్పడ్డ ఇరువురిని స్థానిక పోలీసులు స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

**23-11-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ

అమావాస్య తె.04-26; విశాఖ రా.10-00

వర్జ్యం రా.01-50 ల 03-22

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు స్థిరాస్తులు కలిసి వస్తాయి.

**వృషభం:** సంతానాభివృద్ధి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు. వాహన యోగం.

**మిథునం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబ బాధ్యతలు అధికం.

**సింహం:** ధార్మిక చింతన అలవడుతుంది. ధర్మ రక్షణకై పాటు పడతారు.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ధన యోగం.

**తుల:** వివాదాలు సమసిపోతాయి. స్థిరాస్తి కొనాలన్న ఆలోచన ఫలిస్తుంది.

**వృశ్చికం:** శత్రువులు మిత్రులవుతారు. చిరకాల కోరిక తీరుతుంది. గృహ యోగం.


**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**మకరం:** సాహితీ సభల్లో పాల్గొంటారు. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మీనం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.36కోట్లు

మరణాలు-66.28 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 294

మరణాలు - 5

**తెలంగాణలో**

తాజా కేసులు- 14

మృతులు -0

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:22/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 524393
2nd Prize Rs.7000/- 93165
3rd Prize Rs.3500/-
05900 17317 17686 27629 37410
42365 63393 67253 75701 76637
4th Prize Rs.200/-
1396 1666 2877 5994 6036 6455 7441
7783 8804 9546
5th Prize Rs.100/-
1537 2078 2735 4764 5314 6540 8246
8892 9342 9882
6th Prize Rs.50/-
0074 1778 3176 4881 6028 7397 9401
0125 1893 3178 4919 6109 7502 9443
0257 2209 3256 5156 6190 7824 9459
0271 2445 3262 5207 6340 7955 9527
0378 2496 3267 5429 6369 8240 9652
0389 2534 3412 5436 6462 8264 9675
0951 2649 3750 5511 6463 8350 9716
1031 2831 3792 5560 6651 8418 9777
1221 2905 3866 5651 6865 8581 9789
1249 2960 3868 5743 7198 8662 9805
1290 2965 4279 5790 7241 8769
1382 3026 4374 5873 7308 8807
1386 3081 4458 5882 7373 8989
1400 3112 4472 5895 7377 9072
1530 3134 4514 5966 7388 9303

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 178728
2nd Prize Rs.7000/- 10203
3rd Prize Rs.3500/-
09461 14690 26738 38173 44249
44685 56551 66099 73938 95896
4th Prize Rs.200/-
0041 0227 0394 3690 3914 5087 6743
6874 7280 8857
5th Prize Rs.100/-
0214 1906 2527 5202 5998 8394 8429
9171 9873 9982
6th Prize Rs.50/-
0126 1556 2974 4651 5952 7565 8727
0146 1674 3223 4665 6082 7677 8818
0147 1694 3240 4679 6243 7735 8842
0179 1724 3545 5016 6380 7761 9042
0786 1751 3663 5056 6554 7880 9175
0792 1938 3726 5283 6849 7923 9567
1005 1946 3749 5322 6853 7985 9574
1044 1960 3883 5543 6888 8106 9721
1089 2004 4093 5560 6904 8227 9854
1095 2036 4477 5561 7175 8253 9954
1138 2130 4512 5576 7339 8278
1166 2246 4545 5626 7381 8408
1349 2432 4575 5721 7396 8480
1483 2497 4580 5759 7479 8630
1533 2959 4586 5777 7489 8651

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:22/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 656461
2nd Prize Rs.7000/- 45301
3rd Prize Rs.3500/-
05681 11689 19372 28814 52068
67494 68353 86454 89379 99969
4th Prize Rs.200/-
3195 4499 4895 5006 5187 5446 5856
8440 8538 9072
5th Prize Rs.100/-
0200 0598 0844 1132 1871 5501 5906
6572 8509 9509
6th Prize Rs.50/-
0074 2432 3249 5084 6188 8100 9485
0116 2487 3408 5147 6243 8140 9563
0241 2559 3483 5309 6397 8182 9589
0257 2588 3629 5339 6637 8203 9678
0371 2606 3638 5390 6643 8306 9721
0662 2621 3688 5493 6651 8508 9817
0699 2850 3865 5516 6693 8686 9821
0781 2855 4083 5598 7187 8747 9868
1370 2898 4111 5615 7267 8894 9926
1668 2917 4208 5628 7500 9190 9962
1952 2922 4294 5802 7518 9297
2172 2989 4305 5920 7633 9310
2263 3008 4375 6027 7989 9394
2335 3124 4610 6112 8004 9421
2431 3217 4770 6126 8085 9452

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 734629
2nd Prize Rs.7000/- 92176
3rd Prize Rs.3500/-
01775 03238 13413 31180 41441
68517 69219 74014 87547 91264
4th Prize Rs.200/-
0064 0831 1055 2404 3492 5253 7061
8640 9781 9816
5th Prize Rs.100/-
0592 1502 3285 4067 4966 6030 6299
8003 8065 8575
6th Prize Rs.50/-
0029 1745 3158 4100 5546 7362 8945
0201 1900 3249 4186 5869 7528 9007
0332 1902 3249 4293 5942 7570 9018
0415 1918 3254 4242 6069 7662 9080
0417 1967 3283 4377 6164 7668 9214
0643 1997 3312 4392 6410 7692 9268
0785 2380 3395 4403 6621 7738 9318
0858 2596 3536 4479 6690 7910 9473
0885 2738 3556 4543 6711 8064 9921
0929 2801 3591 4751 6754 8079 9950
0945 2815 3643 4924 6835 8173
1420 2826 3849 4952 6979 8520
1532 2863 3863 5165 7151 8716
1562 3117 3908 5359 7212 8829
1601 3148 4035 5545 7356 8841

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:22/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 278945
2nd Prize Rs.7000/- 62130
3rd Prize Rs.3500/-
08453 14196 21263 29143 59557
59798 62183 74503 85675 95080
4th Prize Rs.200/-
0206 0997 3895 5755 5881 5955 8614
8742 8845 9963
5th Prize Rs.100/-
0227 1955 2147 2613 3283 3508 5034
5044 5330 5959
6th Prize Rs.50/-
0195 1715 3056 4234 5773 7152 8935
0248 2102 3070 4273 5836 7261 9153
0271 2286 3115 4382 5847 7345 9181
0495 2323 3142 4439 5854 7710 9324
0584 2354 3165 4567 5933 7773 9351
0607 2419 3196 4637 5989 7799 9546
0649 2484 3255 4663 6118 7824 9565
0668 2584 3320 4672 6192 7861 9633
0700 2604 3417 4989 6270 8063 9692
0747 2693 3676 5240 6327 8162 9978
0976 2718 3700 5280 6450 8189
1130 2744 3782 5348 6498 8482
1279 2765 3827 5381 6647 8564
1500 2983 4092 5562 6820 8720
1673 3054 4124 5740 7054 8814

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 167526
2nd Prize Rs.7000/- 15675
3rd Prize Rs.3500/-
12007 33269 34479 45484 52724
62958 70237 81323 86376 99667
4th Prize Rs.200/-
0240 1529 2177 3662 3925 7237 7629
7732 9213 9307
5th Prize Rs.100/-
0775 4342 4520 4554 4655 4668 5476
6015 8004 9008
6th Prize Rs.50/-
0073 1641 2770 4169 6029 7100 9021
0097 1657 2784 4353 6070 7384 9079
0099 1765 2916 4449 6183 7607 9188
0136 2059 2923 4494 6215 7679 9448
0197 2137 2940 4733 6240 7797 9632
0355 2230 2972 4871 6274 7878 9635
0551 2275 3206 4899 6352 7888 9654
0628 2426 3429 4974 6358 8245 9771
0668 2525 3626 5071 6439 8261 9923
0881 2537 3641 5087 6444 8265 9933
1056 2594 3766 5138 6666 8267
1065 2596 3798 5403 6823 8540
1327 2614 3802 5460 6926 8810
1612 2637 3979 5624 7063 8881
1619 2681 4013 5631 7091 9011

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:22/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 196583
2nd Prize Rs.7000/- 41346
3rd Prize Rs.3500/-
04506 10847 15309 17529 25783
29625 30275 43873 74128 95652
4th Prize Rs.200/-
0490 2547 3718 4159 5000 5960 6698
6784 7825 8411
5th Prize Rs.100/-
0949 1535 1818 1994 2174 2322 7600
9269 9383 9936
6th Prize Rs.50/-
0117 1787 2870 4362 5514 7353 9092
0217 1859 2925 4400 6171 7457 9109
0263 1864 3025 4615 6244 7807 9146
0299 1975 3201 4946 6326 7860 9366
0364 2018 3213 4959 6562 7950 9389
0444 2147 3349 5009 6572 7982 9727
0625 2273 3385 5147 6575 8040 9732
0728 2276 3497 5148 6585 8089 9831
0877 2388 3691 5196 6618 8506 9904
0885 2447 3769 5216 6865 8640 9948
0922 2488 3815 5244 6912 8804
1148 2587 3816 5253 6984 8827
1561 2619 4026 5304 6997 8865
1620 2718 4199 5417 7216 9034
1704 2771 4338 5475 7320 9078

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 588413
2nd Prize Rs.7000/- 41521
3rd Prize Rs.3500/-
04433 09746 10297 11231 27379
38541 43330 49438 73868 91752
4th Prize Rs.200/-
0325 1075 3015 3061 3202 5154 6457
7430 7690 9053
5th Prize Rs.100/-
1450 1581 2399 3036 4121 4946 5758
5776 7555 8198
6th Prize Rs.50/-
0074 1355 2735 4001 5720 7260 8954
0111 1387 2787 4159 5722 7305 9168
0183 1461 2901 4293 5797 7458 9394
0241 1503 3048 4420 5833 7561 9494
0282 1603 3165 4462 6328 7759 9540
0295 1927 3203 4510 6447 7891 9585
0383 2031 3377 4836 6519 7970 9691
0408 2072 3419 4930 6523 8019 9727
0507 2131 3441 5164 6530 8124 9737
0554 2290 3442 5211 6591 8321 9989
0589 2345 3470 5390 6619 8567
0789 2413 3607 5424 6627 8607
0841 2517 3814 5524 6641 8721
0995 2532 3849 5569 7082 8838
1004 2581 3898 5665 7184 8923

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:22/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 823323
2nd Prize Rs.7000/- 33196
3rd Prize Rs.3500/-
05105 12210 25736 33540 55682
72906 80417 80828 81244 92583
4th Prize Rs.200/-
0387 2356 3018 3437 3895 4340 5746
5846 8148 9506
5th Prize Rs.100/-
0477 1002 1796 2450 3106 3336 4538
8888 8889 9487
6th Prize Rs.50/-
0141 1299 2494 4179 5286 7017 8672
0215 1374 2504 4376 5354 7055 8757
0221 1402 2526 4407 5616 7099 8821
0429 1463 2587 4495 5621 7213 8898
0479 1602 2911 4594 5864 7359 8961
0515 1801 3192 4675 6007 7392 9460
0598 1934 3266 4843 6073 7418 9497
0601 1980 3664 4863 6103 7468 9534
0620 1999 3678 4889 6219 7567 9542
0645 2080 3724 4918 6223 7724 9768
0696 2221 3767 4932 6289 7732
0974 2228 3794 5108 6387 7793
0981 2298 4125 5111 6585 7922
0989 2361 4126 5216 6625 8381
1005 2406 4141 5277 6789 8489

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 536757
2nd Prize Rs.7000/- 32536
3rd Prize Rs.3500/-
02603 27066 39335 47574 48066
52259 59600 71014 87621 90779
4th Prize Rs.200/-
1438 2820 3802 4155 4415 4828 5706
6465 7832 9350
5th Prize Rs.100/-
2153 4378 4519 4768 4930 4953 6005
6174 7646 9836
6th Prize Rs.50/-
0154 1689 3294 5073 6784 7775 9498
0159 1742 3429 5400 6814 7959 9589
0302 2245 3683 5421 6817 8180 9605
0375 2284 3850 5590 6922 8186 9669
0519 2328 3860 5844 6948 8224 9673
0659 2351 4041 5950 7016 8273 9690
0737 2440 4215 5958 7129 8478 9724
0849 2473 4228 6065 7159 8598 9753
0941 2479 4382 6125 7226 8603 9905
0972 2517 4409 6192 7286 8638 9989
1097 2622 4654 6423 7482 8714
1294 2790 4694 6624 7527 8893
1322 2806 4787 6630 7537 8898
1597 3174 4847 6674 7605 8987
1662 3217 5018 6780 7668 9238

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:22/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 929528
2nd Prize Rs.7000/- 75339
3rd Prize Rs.3500/-
18506 29218 29725 31443 42104
53332 64838 75612 86909 97706
4th Prize Rs.200/-
0142 1292 1694 2583 5543 6353 7604
7698 8022 8991
5th Prize Rs.100/-
0854 1018 1259 1307 1745 3109 4738
6987 8465 9045
6th Prize Rs.50/-
0028 1460 2725 3838 5186 6929 8968
0176 1505 2758 4197 5362 7356 9089
0208 1602 2788 4252 5417 7484 9177
0229 1614 2803 4511 5432 7600 9192
0325 1675 2874 4599 5539 7608 9386
0532 1718 2963 4796 5544 7662 9430
0680 1786 3067 4891 5588 7774 9597
0785 1813 3076 4920 5902 8040 9755
0805 2035 3083 4928 6167 8119 9797
0882 2074 3300 4950 6183 8170 9816
0889 2186 3381 4981 6246 8182
1007 2285 3383 4999 6431 8305
1045 2314 3470 5019 6549 8655
1342 2347 3622 5027 6737 8765
1446 2716 3791 5087 6891 8766

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 241103
2nd Prize Rs.7000/- 74148
3rd Prize Rs.3500/-
17413 28449 39305 41512 41852
52678 63643 74685 85795 96292
4th Prize Rs.200/-
0469 1625 2393 3750 5362 6485 6566
6950 7802 9142
5th Prize Rs.100/-
2061 2969 3122 4963 5686 5846 8113
8279 8313 8400
6th Prize Rs.50/-
0095 1587 3203 4423 5751 7696 9012
0153 1668 3261 4472 5870 7758 9196
0220 1853 3289 4770 5898 7777 9225
0243 2040 3364 4863 5914 7808 9403
0407 2052 3368 4874 5937 7846 9416
0416 2143 3475 5007 6059 7982 9680
0460 2148 3527 5090 6066 7985 9701
0551 2191 3705 5116 6286 8033 9762
0690 2217 4025 5201 6334 8198 9862
0835 2218 4057 5223 6579 8360 9886
0916 2295 4123 5293 7027 8493
0939 2552 4129 5313 7176 8615
1032 2629 4183 5354 7246 8618
1272 2865 4325 5433 7304 8732
1469 3202 4373 5649 7382 8838

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
23-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 293, పేజీలు : 10+4 వెల : 6.50

## 268కి పెరిగిన భూకంప మృతులు 5లో

## ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం: 38 మంది మృతి



చింతూరు వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదం దృశ్యం

### నెత్తురోడిన జాతీయ రహదారి

# లారీని ఢీకొట్టిన బొలెరో

● అక్కడికక్కడే ఆరుగురు మృతి ● చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరో ఇద్దరు మృతి ● ఇద్దరి పరిస్థితి విషమం

**చింతూరు, నవంబరు 22,ప్రభాతవార్త:** చింతూరువద్ద జాతీయ రహదారిపై మంగళవారం మిట్ట మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలం వద్ద ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మృతుల సంఖ్య ఏనిమిదికి చేరింది. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఇడిపల్లి పిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందతూ ప్రేమ్‌సింగ్(45), మనీషాటాగూర్(18) మృతి చెందారు. కార్తీక్ అనే యువకుడికి వెన్నుపూస విరగగా, మరో 7సం॥ వయస్సు ఉన్న బాబు దివ్యాన్ష క్షేమంగా ఉన్నాడు. ప్రభావార్త ప్రాథమికంగా సేకరించిన సమాచారం ప్రకారం కొండాగావ్‌జిల్లా దనోరా పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఒక కానిస్టేబుల్ నవంబర్ 14న ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ నేపథ్యంలో కీడుపోగొట్టుకోవటంలో భాగంగా కుటుంబ సభ్యులు భద్రాచలం వచ్చి కార్యక్రమాలు ముగించి, దైవదర్శనం చేసుకొని వెనుతిరిగినట్టు తెలిసింది. తిరుగు ప్రయాణంలో అనుకోని ప్రమాదం జరిగి 8మంది ప్రాణాలు కోల్పోయారు. ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్‌జిల్లా పందిరిపాని కొందరిది కాగా, కొందరిది కొండాగావ్‌జిల్లా బీమిని గ్రామం. మొత్తం 10మంది సిజి 17, కేజి 3630 నెంబరుగల బొలెరో పికప్ వాహనంలో భద్రాచలం దైవదర్శనానికి వెళ్లి, తిరిగి ఛత్తీస్‌ఘడ్ వెళ్తుండగా చింతూరు మండల కేంద్రానికి 20కిలోమీటర్ల దూరంలో ఉన్న బోడ్డుగూడెం గ్రామంలో ప్రమాదం జరిగింది. అత్యంత వేగంగా చింతూరు వైపు వస్తున్న బొలెరో వాహనం, చింతూరు వైపు నుండి భద్రాచలం వైపువెళ్తున్న సిజి18, హెచ్ 1660 నెంబరుగల లారీని ఎదురుగా ఢీకొట్టింది. ≫2

# మహిళలకు మరింత చేయూత



### అగ్రవర్ణ పేదమహిళల కోసం ఇబిసి నేస్తం
### మంచి ఫలితాలిస్తున్న వైఎస్సార్ చేయూత, ఆసరా
### మహిళల స్థిర ఉపాధికి ప్రణాళిక: సీఎం జగన్

**విజయవాడ, నవంబరు 22 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం మహిళలు ఆర్థిక సామాజిక రంగాల్లో నిలద్రొక్కునే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణ చేపట్టి పలు పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అన్ని సామాజిక వర్గాల్లోని పేద మహిళలకు కుటుంబపోషణ నిమిత్తం ఆర్థికంగా సహకరించే పథకాలను నిర్వహిస్తుంది. ఇందుకు అనుగుణంగా అగ్రవర్ణ సామాజిక వర్గాలకు చెందిన పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇబీసీ నేస్తాన్ని అమలులోకి తెచ్చింది. ఒక నిరంతర ప్రక్రియగా ఈ పథకానికి లబ్దిదారులను ప్రభుత్వం అమలులో చేస్తోంది. ఇందులో భాగంగా వైఎస్సాఆర్ ఈబీసీ నేస్తం కార్యక్రమం విషయంలో గతంలో ఎంపిక చేసిన లబ్దిదారులతో పాటుగా అర్హత ఉన్న కొత్త వారిని చేర్చాలని సీఎం జగన్ ఇప్పటికే ద్వారా 45 నుంచి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవరాల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్ళల్లో రూ.45వేలు నగదు ప్రోత్సహం అందజేస్తామని తెలిపారు. వీరందరు ఆర్థికంగా స్వావలంబన పొందే విధంగా మూడేళ్ళలో మొత్తంగా రూ.1800కోట్లు అందజేస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ.600కోట్లుకు పైగా నిధులుకేటాయించామన్నారు. త్వరలోనే రెండో విడత ఈబీసీ నేస్తం నిధులను లబ్దిదారుల ఖాతాలకు జమ చేస్తామన్నారు. వైఎస్సాఆర్ ఆసరా. వైఎస్సాఆర్ చేయూత లబ్దిదారులైన మహిళలు తాము ఆర్థికం నిలద్రొక్కునేందుకు తీసుకునే కార్యక్రమాలన్నింటికి పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఆసరా, చేయూతల కింద 66,702 రిటైల్ దుకాణాలు పెట్టుకునేందుకు ఆప్షన్ ఇచ్చామని, ఇప్పటికే 98శాతం మందిపైగా దుకాణాలు ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు. వైఎస్సాఆర్ చేయూత, వైఎస్సాఆర్ ఆసరా కార్యక్రమాలు, జగనన్న జీవన క్రాంతి, జగనన్న పాల వెల్లువ, జగనన్నతోడుపై సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను ఇచ్చారు. సందర్భంగా వారి పలు అంశాలపై సీఎం జగన్ మార్గదర్శకాలను జారీ చేస్తూ వైఎస్సాఆర్ చేయూత, ఆసరా కింద వ్యాపారాలు నడుపుకుంటున్న వారికి ఏదేనా సమస్య వచ్చిన పక్షంలో వెంటనే తీర్చడానికి రిటైల్‌కాల్ సెంటర్ కుడా పెట్టామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. రిటైల్ దుకాణాలు కాకుండా చిరువ్యాపారులు, టెక్స్‌టైల్స్, హాండీ క్రాఫ్ట్స్. ఫుడ్ ప్రోడక్ట్స్, జ్యూయలరీ కెమికల్ తదితర వ్యాపారాలను ఆప్షన్‌గా పెట్టుకున్న వారు 16.25లక్షల మంది ఉన్నారని తెలిపారు. వారికి కుడా వారి, వారి వ్యాపారాలను చేసుకొవడం ద్వారా స్థిర ఉపాధికి ప్రణాలిక వేసినట్లు వెల్లడించారు. ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యంతో ఈ ఉపాధి మార్గాలను కల్పిస్తామన్నారు. వీలైనంత త్వరగా వీరికి తోడుగా అండగా నిలవాలని ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ విషయంలో బ్యాంకర్లు, అధికారుల సమన్వయంతో వేగంగా ముందుకు కదలాలని సీఎం జగన్ ఆదేశించారు. చేయూత, ఆసరా కింద ఆప్షన్లు ఎంచుకున్న వారికి ఉపాధి కార్యక్ర మాలు సక్రమంగా జరిగే విధంగా ఏజెన్సీని నియమించాల న్నారు. జీవన క్రాంతి పథకంలో భాగంగా 70,719 మేకలు, గొర్రెలు అందజేసా మన్నారు. ప్రతి నెలా 5వేల మందికి మేకలు గొర్రెలు అందజేయాలన్నారు. దేశంలోని మిగిలిన రాష్ట్రాలతో పొల్చితే సంక్షేమ పథకాల అమలులో ఏపీ చాలా ముందుకు పోతుందని సమావేశంలో బ్యాంకర్లు వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఈ పథకాల్లో రికవరీ పూర్తిశాతం ఉంటుందనే నమ్మకం కలిగిందన్నారు. ప్రభుత్వం లబ్దిదారులకు కీలక గ్యారంటరుగా ఉంటుందన్నారు. వలంటీర్లును సత్కరించే కార్యక్రమం సీఎం జగన్ అధికా రులు పలు వివరాలు తెలిపారు. ఉపాధి హామీ కార్యక్రమం కింద2020-21లో 2328 లక్షల అత్యధిక పని దినాలు చేసినట్లు తెలిపారు. వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ్ కార్యక్రమం అమలులో లోపాలు తలెత్తకూడదన్నారు. ఈ పథకం కింద మనం మహిళలు, పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గతంలో ఎన్నడులేని రీతిలో ≫2



### టిటిడి ఎస్వీబిసికి సలహాదారుగా
# మంగ్లీ

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** గాయని సత్యవతి రాథోడ్(మంగ్లీ)కి అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవం లభించింది. తెలంగాణ నుంచి ఆమెను తిరుమల తిరుపతి దేవస్దానం నిర్వహిస్తున్న ఎస్‌వీబీసీ ఛానల్‌కు సలహాదారుగా ఏపీ ప్రభుత్వం నియమించింది. మంగ్లీ పేరుతో జానపద, చలనచిత్ర గాయని సత్యవతి ప్రసిద్దురాలు. ఆమె భక్తి పాటలు పాడటంలోను దిట్ట జగ్గిబాబా ఆశ్రమంలో ఏటా శివరాత్రి, ఇతర సందర్భాల్లో ఆమె భక్తి, వేదాంత గీతాలను అద్భుతంగా పాడిఆధ్యాత్మికవాదులను తన్మయంలో ముంచెత్తిన సందర్భాలు ఉన్నాయి. మంగ్లీని ఎస్‌వీబీసీఛానల్ సలహాదారుగా కొద్ది నెలల క్రితమే నియమితులయ్యారు. అయితే ఆమె తాజాగా బాధ్యతలను స్వీకరిం ≫2

# గడప,గడపకు సంక్షేమం

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** ప్రజా సంక్షేమమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మంత్రి సురేష్ అన్నారు. యర్రగొండపాలెం మండలంలోని కాశికుంట తండాలో సచివాలయం పరిదిలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం రాష్ట్రపురపాలక పట్టణాభివృద్దిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నిర్వాహించారు. ముందుగా కాశికుంట తండాలో ఏర్పాటు చేసిన నూతన రైతుభరోసా, విలేజ్ క్లినిక్ భవనాలను మంత్రి సురేష్ ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏవిధంగా చేరుతున్నాయని మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం లబ్ది చేకురించదని ఎంతో ఆనందంగా ఆయనకు తెలిపారు. ప్రతి కుటుంబాన్ని కలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్దిదారుల మనోగతాన్ని తెలుసుకుంటూ ముందుకు సాగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ది, సంక్షేమ పథకాలను వారికి వివరించి ప్రజలను అప్యాయంగా పలకరించి వారిని కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్దిసమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సంతకం చేసిన బుక్‌లెట్‌ను అందజేశారు. గడప గడపకు మన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలు అర్హత ఉన్న వారు ఎవ్వరు కూడా సంక్షేమ పథకాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాలపై ప్రతి కుటుంబంతో మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో నూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపలేదని అమ్మఒడి వైయస్సార్ పించన్ కానుక, వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర వైయస్సార్ వసది దీవెన, వైఎస్సార్ విద్యదీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ గడప గడపకు ఆయన పర్యటన సాగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశ్యం తో ఏర్పాటైన సచివాలయ వ్యవస్థ ద్వారా ఏ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం అవుతున్నాయని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వాలంటీర్లు చక్కగా వివరించి లబ్ది చేకూరుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహిస్తున్న బాదుడే బాదుడుకు స్పందన లేకపోవడం 2024లో చంద్రబాబు బై బై చంద్రబాబు అని ప్రజలు గుణపాఠం చెప్పాలి. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎల్‌డివో బీవీఎస్ సాయి కుమార్, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంద కిరణ్‌గౌడ్, జడ్పీటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా కోఆప్షన్ మెంబర్ సాబిర్‌బాష, ముడమంచు బాలగురయ్య, ఎకువల ముసరలారెడ్డి, మండల స్థాయి అధికారులు నాయకులు పాల్గొన్నారు.

### రైతుభరోసా, విలేజ్ క్లినిక్‌లతో మెరుగైన సేవలు
### సచివాలయాలతో అన్ని సమస్యలకు పరిష్కారం
### రాష్ట్ర పురపాలక మంత్రి ఆదిమూలపు సురేష్



# 71వేలమందికి ఉద్యోగపత్రాలు

### రోజ్‌గార్ మేళాలో అందజేసిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** దేశంలో డబుల్‌ఇంజన్ ప్రభుత్వాల్లో ఉపాధి మేళాలు మరింతగా కొనసాగుతాయని, కేంద్రంలోను, రాష్ట్రంలోను ఒకే పార్టీ అధికారంలో ఉంటే భారీ ఎత్తున ఉద్యోగనియామకాలకు మరింత వీలు కలుగుతుందని ప్రధాని మోడీ అన్నారు. మంగళవారం 71వేల మంది యువతకు ఉద్యోగ నియామకపత్రాలను ఆయన అందచేసారు. ఇదే తరహా రోజ్‌గార్ మేళాలు ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లోను, కేంద్ర పాలితప్రాంతాల్లో ఒకపర్యాయం నిర్వహించామని, నిరుద్యోగ యువతకు ఎంతో మేలు కలుగుతున్నదన్నారు. డబుల్ ఇంజన్‌ప్రభుత్వం నినాదం బిజెపికి అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఒక నినాదంగా మారింది. ఇటీవలే ముగిసిన హిమాచల్‌ప్రదేశ్ ≫2

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

### రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ఉద్యోగాలు పొందిన వారితో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు

**పరవాడ,(విశాఖపట్నం) నవంబర్ 22, ప్రభాతవార్త** భారత దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్టీపిసి సింహాద్రిలో రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ మేళానుద్దేశించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్చువల్ సందేశాన్ని అందించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వారినుద్దేశించి మాట్లాడుతు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తిని కలిగిన భారత్ భవిష్యత్ ఎంతో బాగుండనుందని అన్నారు. జి20సదస్సును త్వరలో భారత్‌లో నిర్వహించనున్నామని అన్నారు. యువత భారత్ లక్ష్యం నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు. కరోనా కష్టకాలంలో భారత్ కొంత మేర వెనుకంజ పడిన ప్రపంచ దేశాల్లో భారత్‌ను ప్రధాని నరేంద్ర మోడీ మెరుగైన దిశగా అడుగులు వేయ డానికి అనేక కఠిన నిర్ణయాలు కారణంగా కొవిడ్ మహామ్మరి నుండి ప్రజలందిరికి టీకాలు వేయించి ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు. భారత్‌లో యువశక్తికి ప్రాధాన్యతనిస్తూ ఖర్మ భారత్ పేరుతో ఉపాధి అవకాశాలు కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి నెల 70వేల మందికి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. యువతకు మౌలిక సదుపాయాల రంగంలో కూడా ముందజంలో ఉండడానికి స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమాల ద్వారా వారికి శిక్షణనిస్తున్నామన్నారు. కరోనా సమయంలో వైద్య పరికరాలు, వేక్సిన్‌లు సైతం విదేశాలకు ఎగుమతి చేసేస్థాయికి భారత్ ఎదిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అవీనితిలేని భారత్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014 నాటికి దేశంలో 723 యూనివర్సిటీలు ఉంటే ప్రస్తుతం 1050 యూనివర్సిటీలు దేశంలో ఉన్నాయని అన్నారు. విదేశీ యువతను విద్య కోసం ఆకర్షించే స్థాయికి భారత్‌ను చేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. దేశంలో ప్రధాని జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. గ్రీన్ ఫీల్డు రహదారులు అభివృద్ది పనులు ప్రారంభమైయ్యాయని అన్నారు. యువతకు ప్రభుత్వ రంగంలో ఉపాది కల్పించేందుకు రోజ్‌గార్‌మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అజాదికా అమృత మహోత్సవాలు జరుగుతున్నాయన్నారు. వచ్చే యేడాది ఆగస్టు నాటికి అన్ని రంగాల్లో కలుపుకుని ≫2



### వైఎస్సార్సీపై తిరుగుబాటుకు ప్రజలు రెడీ: నాదెండ్ల

**విజయనగరం/ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తిరగబడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. విజయనగరంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశాలకు విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై తీవ్రవిమర్శలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జనసేనకు కాండక్ట్ సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్నందుకే తమపార్టీని రౌడీ సేన అంటున్నారని, ముఖ్యమంత్రి జగన్ స్థాయి తగ్గించుకుని వ్యాఖ్యలు చేస్తున్నారని మనోహర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో పరదాలు లేకుండా సీఎం జగన్ తిరగలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రా లో జనసేన పార్టీ బలోపేతంపై ≫2

# విభజన సమస్యలపై నేడు కీలక సమావేశం

**విజయవాడ, నవంబరు22 ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర కేబినేట్ సెక్రటేరియట్ ఆధ్వర్యంలో ఏపీ పెండింగ్ అంశాలపై ఈ నెల23న బుధవారం కీలక సమావేశం జరుగుతుంది. కేబినెట్ సచివాలయంలోని కేంద్ర, రాష్ట్రాల సమన్వయ కార్యదర్శి నేతృత్వంలో ఈ సమావేశం ఏర్పాటు చేసారు. కేంద్రం నుంచి పెండింగ్‌లో ఉన్న అంశాల జాబితాను ఈ నెల మొదటివారంలోనే అందించాలని ఏపీని కేబినెట్ సెక్రటేరియట్ ఆదేశించింది. ఆ మేరకు ఏపీ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మకు సమాచారం అందించింది. ఆయా మంత్రిత్వ శాఖల వద్ద ఏపీకి సంబంధించిన పెండింగ్ అంశాల జాబితాను కుడా కేబినెట్ సెక్రటరియట్ కోరింది. విభజన చట్టంలో ఏపీ కోసం ప్రత్యేకంగా ఇచ్చిన హామీలు, నేరవేర్చిన అంశాలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటిపై తొలిసారి సమీక్షను జరుపనున్నారు. ఉన్నత విద్యాసంస్థలు, ఎయిమ్స్, మౌలిక సదుపాయాలు, పోలవరం ప్రాజెక్ట్, రైల్వేజోన్, ప్రత్యేక హోదా ,రాజధానిని హైదరాబాద్‌కు అనుసంధానం చేయడం, కొత్త రాజధానికి ఆర్థిక సహకారం అందించడం వంటి వివిధ మంత్రిత్వశాఖలకు చెందిన మొత్తం 34 పెండింగ్ అంశాలను కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ అజెండాలో పెట్టింది. ≫2

# వాయుగుండంతో భయం భయం

### పులికాట్ సరస్సులో ఆగిన చేపల వేట



పులికాట్ తీరంలో వేట లేకుండా నిలిచిన పడవలు

**తడ, నవంబరు 22 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారుతుందన్న వాతావరణ హెచ్చరికలతో పులికాట్ తీరప్రాంతం భయాందోళనతో ఉంది. తిరుపతి జిల్లా పరిధిలో విస్తరించిన పులికాట్ సరస్సు దీవులు, జాలర్ల కుప్పాలలో పనులు మానుకున్నారు. అధికారులు కూడా ఈ గ్రామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. మంగళవారం మత్స్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, కుప్పాల జాలర్ల గురించి ఆరా తీశారు. ఇప్పటికే వేట మానుకొని వెనక్కి వచ్చిన జాలర్లు మళ్లీ పడవలు తీయవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సరస్సులో సోమవారం మధ్యాహ్నం ఒక పడవ మొరాయించి దిశ మారడంతో ఇరకం దీవి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మళ్లీ అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మత్స్యశాఖకుచెందిన సాగరమిత్రలు, గ్రామ మత్స్యసహాయకులు కుప్పాలకు వెళ్లి వారి ≫2

# వేటకొడవళ్లకు రేంజర్ బలి

### తెలంగాణలో గుత్తికోయల దారుణకాండ 2లో

వార్త

కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.

-జాన్ లాసెటర్

-చార్లెస్ బక్స్‌టన్

# భయపెడుతున్న భూకంపాలు!


ప్రకృతి విలయాలకు కేంద్రంగా కొనసాగుతున్న ఇండోనేషియాను మరోసారి భూకంపం వణికించింది. రెండురోజుల్లోనే రెండుసార్లు సంభవించిన భూప్రకంపనలతో ప్రజలు వణికిపోయారు. అత్యంత జనసాంద్రత కలిగిన సింజయూర్‌ప్రాంతంలో సంభవించిన భూకంపం రిక్టర్‌స్కేలుపై తక్కువస్థాయిలోనే ఉన్నా ప్రాణనష్టం, ఆస్తినష్టాలు అపారంగా ఉన్నాయి. గతంలో జపాన్, ఇండోనేషియాల్లో తరచూ భూకంపాలు వస్తుండేవి. రానురాను జపాన్‌లో అవి తగ్గినా ఇండోనేషియాలో మాత్రం భూప్రకంపనలు పెరిగి పోతున్నాయి. 27 కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియాలో భూకంపం వస్తేచాలు వారంతా భయపడిపోతారు. పసిఫిక్ రింగ్‌ఆఫ్‌ఫైర్‌గా పేరున్న ఈ ప్రాంతంలో ఎక్కువ అగ్నిపర్వతాలున్నాయి. అదే రింగ్‌ప్రాంతంలో ఇండోనేషియా ఉండటంవల్లనే ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవించి ప్రాణ, ఆస్తినష్టాలను కలుగ చేస్తున్నాయి. ఇండోనేషియా మొత్తం భారీ అగ్ని పర్వతంపై ఉంటుందని సర్వేల్లో గతంలోనే వెల్లడి అయింది. భూమిలోపల ఉన్న టెక్టానిక్‌ప్లేట్ల రాపిడి కారణంగా సంభవించడం, అగ్నిపర్వతాలనుంచి వచ్చే అతితీవ్ర ఒత్తిడివల్ల భూఫలకాలు కదులుతుండటం వల్ల భూకంపాలు సంభవిస్తున్నట్లు భూగర్భసర్వే శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. అందువల్లనే తరచూ ఇండోనేషియాలో భూకంపాలు సంభవిస్తున్నట్లు వారి కథనంగా ఉంది. తాజాగాజరిగిన భూకంపం అత్యంత జనసాంద్రత కలిగిన ప్రధాన ద్వీపం జావాలో సంభవించింది. సియాంజూర్ ప్రాంతంలో భూమికి పదికిలోమీటర్ల లోతున సంభవించిన భూకంపం ప్రజల్లో ప్రకంపనలు సృష్టించింది. లెక్కలు తేలనివిధంగా మృతుల సంఖ్య పెరుగుతూ పోతోంది. ఇప్పటివరకూ 268 మంది చనిపోయారని, వెయ్యిమందికి పైగా గాయపడినట్లు కథనాలు వెలువడుతున్నాయి. విద్యుత్‌సరఫరా లేకపోవడం, ఆసుపత్రుల్లో అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతుండటంతో కొన్ని చోట్ల ఆసుపత్రి వెలుపలే బాధితులకు చికిత్సలు అందిస్తున్నారు. ప్రకృతి విలయాల రక్షణ బృందాలు తవ్వి శోధిస్తున్నకొద్దీ అక్కడ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఈ పట్టణంలో భూప్రకంపనల ధాటికి భవనాలు శిథిలం కావడంతోమరణాలు, క్షతగాత్రుల సంఖ్య ఎక్కువగా ఉంది. సియాంజూర్‌కు వంద కిలో మీటర్ల దూరంలోని రాజధాని జకార్తాలో కూడా ఈ ప్రభావం కనిపించింది. అక్కడసైతం అపార్టుమెంట్లు, కార్యాలయాలు కూడా కంపించాయి. ప్రాణభయంతో ప్రజలు, ఉద్యోగులు వీధుల్లోకి పరుగులుతీసారు. ఈ ఏడాది ఫిబ్రవరినెలలోనే పశ్చిమ సుమత్రా ప్రాదేశిక ప్రాంతంలో 6.2 తీవ్రతతో వచ్చిన భూకంపంలో 25 మందిచనిపోయారు. 460 మందిచనిపోయారు. గత ఏడాది జనవరిలో సులవేసిద్వీపంలో వచ్చిన భూకంపం ధాటికి 100మందికిపైగా చనిపోయారు. తాజాగా సంభవించిన భూకంపం తర్వాతకూడా 1.8నుంచి నాలుగు పాయింట్ల తీవ్రతతో 25సార్లుప్రకంపనలు సంభవించాయి. ధ్వంసమైన ఇళ్లనుంచి నిరాశ్రయులైన 13వేలమందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. సిజేదిల్‌గ్రామంలోకూడా శిథిలాలకింద ఇప్పటికీ కొందరు చిక్కుకున్నారు. ఇదిలా ఉంటే భూకంపం భయాలు మరువకముందే సాల్మన్‌దీవుల్లో తాజాగా భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేలుపై 7 పాయింట్ల తీవ్రతతో నమోదయిందని సీస్మిక్‌సర్వే విభాగం అధికారులు తెలిపారు. రాజధాని హోనైరికి ఆగ్నేయంగా సుమారు 56 కిలోమీటర్ల దూరంలో 13 కిలోమీటర్ల లోతున భూకంపం కేంద్రీకృతం అయిందని అమెరికా భూగర్భసర్వేవిభాగంప్రకటించింది. పసిఫిక్‌రింగ్‌ఆఫ్‌ఫైర్‌గా పిలుస్తున్న ఇండోనేషియాలో భూకంపాల చరిత్ర ఎక్కువే. సులవేసి, సుమత్రా, పశ్చిమ న్యూగుయినా, మలక్కా, జావా, వార్టన్ బేసిన్, పపువా, ఉత్తర మలుకు ప్రాంతాల్లోనే ఎక్కువ సంభవిం చాయి. ఎక్కువశాతం భూకంపాలన్నీ కూడా ద్వీపకల్పాలు అత్యంత జనావాస ప్రాంతాల్లోనే సంభవించాయి. హిందూమహాసముద్రంలో సంభవించిన సునామితోనే 2.5 లక్షలమంది చనిపోయిన సంగతి తెలిసిందే. ఈసునామి ప్రభావం ఆనాడు ఇరుగుపొరుగు ప్రపంచదేశాలపై తీవ్రస్థాయిలో చూపిం చింది. ప్రస్తుత భూకంపం లో స్కూలు విద్యార్థులు భవనాలు శిథిలం అయి చిక్కుకుపోయారు. మృతుల్లో చిన్నారులు కూడా అధికంగా ఉన్నట్లు తేలింది. ఓవైపు విద్యుత్‌సరఫరా లేకపోవడం, ఆసుపత్రుల్లో అవసరమైన వనరులు కొరవడటంతో బాధితులు అల్లాడిపోతున్నారు. అంబులెన్సులు సకాలంలో చేరలేకపోవడంతో అందుబాటులో ఉన్న పికప్ ట్రక్కులు, బైక్‌లపై కూడా ఆసుపత్రులకు తరలించారు. పార్కింగ్ ప్రాంతాలు దవాఖానాలుగా మారిపోయాయి. ఈ ప్రాంతంలో ఇస్లామిక్ బోర్డింగ్ స్కూళ్లు, మసీదులు ఎక్కువ ఉంటాయి. ఇక్కడ పగటిపూట తరగతులు పూర్తయ్యాక అదనపు తరగతులకోసం విద్యార్థులు స్కూళ్లలోనే ఉండిపోయారు. ఈసమయంలో భూకంపం రావడం, పాఠశాల భవంతులు కూలి పోవడంతో ఎక్కువమంది చిన్నారులు విగతజీవులుగా మారిపోయారు. సముద్రగర్భంలోను, భూగర్భంలోను ఏర్పడుతున్న టెక్టానిక్ ప్లేట్ల కదలికల కారణంతోనే ఈ భూకంపాలు సంభవిస్తున్నాయి. ఇండోనేసియా వంటి దేశాలు పసిఫిక్‌రింగ్‌ఆఫ్ ఫైర్‌లో ఉండటంతో ఈభూకంపాలు మరింతగా ఎదుర్కొంటున్నాయి. ఈ ఏడాదిలోనే మూడుసార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. వీటిని అరికట్టే సామర్థ్యం, పరిజ్ఞానంవైపు అడుగులు వేయలేకపోయినా ఈ వైపరీత్యాల ధాటికి తట్టుకునే విధంగా ప్రజలను సన్నద్ధంచేయడం ఒక్కటే ఇపుడు పాలకుల ముందున్న తక్షణ కర్తవ్యం అని చెప్పకతప్పదు.

మోక్షం అంటే నిష్క్రియలో స్వేచ్ఛ కాదు. క్రియాశీలతలో స్వేచ్ఛ కలిగి ఉండడమే మోక్షం.



స్వామి చిన్మయానంద

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు



### ప్రజాధనం వృథా!

రాష్ట్ర హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటే కోర్టు తీర్పు ఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేదన్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృథా అవటంతో ప్రజల సమస్యలకు పరిష్కారం లేకుండా పోతున్నది. ప్రజలు అసలు కోర్టును ఆశ్రయించాల్సినపరిస్థితి ఎందుకువస్తుంది.కోర్టు తీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది?ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏ మేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావించాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### స్పష్టత అవశ్యకం

పవన్‌కళ్యాణ్ ప్రభుత్వం వ్యతిరేకఓటు చీలనీయమంటున్నారు. అదే సందర్భంలో రోడ్‌మ్యాప్ అన్నారు. ప్రధానిని కలిశారు. ఏమి మాట్లాడుకున్నారో తెలియాలి. మరోవైపు జగన్‌మోహన్ రెడ్డి మా బంధం బలీయమైనదని ప్రధాని సమక్షంలోనే తేల్చి చెప్పారు. ఇప్పుడు బిజెపితో కొనసాగాలా లేక ఇతర ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ప్రభుత్వంపై పోరాడాలా అన్నది పవన్ కోర్టులోఉంది. వారు సరైన నిర్ణయం తీసుకుంటే వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. ఏబలం లేని బిజెపితో కలిసి ముందుకు పోతానంటే అదివారి ఇష్టం.బిజెపి స్వరానికి,జనసేన స్వరానికి తేడా కనపడుతున్నది. నాదెండ్ల మనోహార్ ఒకటి చెప్తుంటే సోమువీర్రాజుఅందుకు భిన్నమైనసంకేతాలు ఇస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనారావచ్చు. ఇప్పుడు అన్ని వైపుల నుంచి స్పష్టత వస్తే ఆయా పార్టీలశ్రేణులు వారివారి కార్యక్రమాలతో ముందుకు పోతారు. ఇప్పుడు బంతి జనసేన కోర్టులోనే ఉంది..

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తాప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకువిజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరకాలంగడిచిపోయింది.అయినా ప్రభుత్వంవైపు నుంచి ఎటువంటి స్పందనలేదు.మూడు రాజధానులు,పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే ఏర్పాటు చేయాలి.

-కె.రామ్మోహన్‌రావు, విజయవాడ

### టిపిసిసి పేరు మార్చాలి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంఏర్పడి దాదాపు పదేళ్లు పూర్తవుతున్నా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ 'ప్రదేశ్ కాంగ్రెస్' అన్న పేరుతోనే కొనసాగడం విడ్డూరంగా ఉంది. 2012లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంమొత్తం తెలంగాణ స్టేట్ (టిఎస్) పేరు మాత్రమే కనిపించాలని అన్నిప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ పేరుతోపాటు, రాష్ట్రంలోని అన్ని వాహనాలు నెంబర్లుకూడా తక్షణం టిఎస్ కోడ్‌లోకి మారిపోయాయి.రాజకీయపార్టీలు, స్వచ్ఛందసంస్థలు కూడా తెలంగాణ స్టేట్ పేరుతోనే కొత్త నామకరణం చేసుకున్నాయి. అయినప్పటికీ జాతీయ కాంగ్రెస్ పార్టీ మాత్రం తెలంగాణ కాంగ్రెస్ విభాగానికి తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ కమిటీ అని కాకుండా తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ పేరుతోనే రాష్ట్ర పార్టీని కొనసాగించడంసరికాదు. ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్‌సీనియర్ నేతలు ఆలోచించి టిపిసీసీ పేరుని టిఎస్‌సిసి పేరుగా మార్చాలి.

- పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ప్రజలు బుద్ధిచెప్పారు

మునుగోడులో గెలుపుకోసం బిజెపి తీవ్రంగా ప్రయత్నించింది. కేంద్ర మంత్రులు రాష్ట్ర నాయకులు నెలరోజుల నుంచి మునుగోడులో తిష్టవేసుకూర్చున్నారు. లెక్కలేనన్ని బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు. ఇంతేకాక విచ్చలవిడిగా డబ్బులు, మద్యం, మాంసం పంపిణీ చేశారు. ఇన్నీచేసినా ఉప ఎన్నికలో బిజెపి గెలవలేకపోయింది. ఆ పార్టీ అభ్యర్థి రెండో స్థానం మాత్రం దక్కించుకోగలిగారు. రాజగోపాల్‌రెడ్డి మునుగోడులో గల పేరు ప్రతిష్టలు అక్కడి ప్రజలకు ఆయనపై గల ప్రేమాభిమానాలే అందుకు కారణం. ఉప ఎన్నికను బిజెపి అనవసరంగా తెచ్చిపెట్టింది. అందుకు తగ్గ మూల్యం చెల్లించుకుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమల్లో పలుఅవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది. భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటినుంచిభోజనం తీసుకువస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరోకోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకులకు ఆ మేరకు పెంచకపోవడం, సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం ప్రధాన కారణాలు. వాస్తవ పరిస్థితి ఇలాఉంటే ప్రభుత్వంజగనన్న గోరుముద్దలు,విద్యారంగంలో విప్లవాత్మక మార్పులంటూ కోట్ల రూపాయలతో ప్రకటనలు ఇవ్వడం సిగ్గుచేటు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

# ఫలితాలు అన్ని పార్టీలకు మును(పటి)గోడే

**మునుగోడులో ఉప ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ ఒక్కమారే గెలిస్తే,వామపక్షాలకు ఐదుసార్లు గెలిచిన చరిత్ర ఉంది. ఈవిజయాలను పరిగణనలోకి తీసుకొని ఇక్కడ వామపక్షాలే పోటీకి సిద్ధమై, కెసిఆర్ మద్దతు కోరుంటే మునుగోడు ఉపఎన్నిక చరిత్ర మరోలా ఉండేది. బిజెపి బలపకుండా ఉండడానికి టిఆర్ఎస్‌కు మద్దతిచ్చినట్లు వారు సమర్థించుకుంటారు. అయితే ఇంతకాలం కెసిఆర్ ప్రభుత్వంపై వారు చేసిన విమర్శలన్నీ ఒప్పుఅవుతాయా? టిఆర్ఎస్‌తో ఉంటూనే ప్రజాసమస్యలపై నిలదీస్తామంటారు. టిఆర్ఎస్‌తో జతకట్టినప్పటి నుండి వారు రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలపై కంటే కేంద్రప్రభుత్వ వైఫల్యాలనే ఎత్తిచూపిస్తున్నారనేది బహిరంగ రహస్యం.వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ వామపక్షాల మధ్య అవగాహన ఉంటుందనే వార్తలొస్తున్నాయి. అప్పుడు మళ్లీ ఈ వామపక్షాలు కొన్ని స్థానాలకే పరిమితమవడం ఖాయం.**

ఐ.వి. మురళీకృష్ణ శర్మ

దేశంలోనే అత్యంత ఖరీదైన మునుగోడు ఉప ఎన్నికల హడావుడి ముగియడంతో ఇప్పుడురాష్ట్రంలో భవిష్యత్ రాజకీయాలపై చర్చలు మొదలయ్యాయి. మునుగోడు ఎన్నికల ఫలితాల ప్రభావంతో రాబోయేకాలంలో రాష్ట్ర రాజకీయాలు ఎలా ఉండబోతున్నాయనే ఆసక్తికరమైన చర్చప్రారంభమైంది. టిఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్షాలకు మునుగోడు బలమైన నియోజకవర్గం. 2018 సాధారణ ఎన్నికల్లో 12వేల ఓట్లు మాత్రమే సాధించి బిజెపి బలం నామమాత్రమే అయినా ఆ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వ్యక్తిగతంగా పట్టుఉంది. 2014లో 38వేల ఓట్లమెజార్టీ సాధించిన కూసుకుంట ప్రభాకర్‌రెడ్డి ఇప్పుడు కెసిఆర్ మొదలుకొని మంత్రులు, పార్టీ రాష్ట్రయంత్రాంగం అంతా అస్త్రశస్త్రాలతో అదరగొట్టినా పదివేల మెజార్టీతో గట్టెక్కారు.బిజెపి రాష్ట్ర రాజకీయాల్లో బలోపేతం కావడానికి మునుగోడును ఒక ప్రయోగశాలగా చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి ఓటమి చెందినా మరోవైపు రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు మేమే ప్రత్యామ్నాయంగా ఆవిర్భవిస్తున్నాం అనే సందేశాన్ని మాత్రం బిజెపిఇవ్వగలిగింది. మునుగోడులో ఎంతో ఘనచరిత్ర ఉన్న కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోవడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ. టిఆర్ఎస్ మునుగోడు ఉప ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ఓటర్లను ఆకట్టుకునేందుకు వరాలు గుప్పించింది. మద్యం, డబ్బు పంపిణీ విచ్చలవిడిగా పంచిందనే ఆరోపణలు ఈ పార్టీపై వచ్చాయి. మద్యానికి సంబంధించి స్వయానా మంత్రి మల్లారెడ్డి ఉన్న వీడియోలు సంచలనంగా మారాయి. టిఆర్ఎస్ అధికారాన్ని కూడా అనుకూలంగా మల్చుకుందనే వార్తలు రోజూ చూశాం. చివరికి ఎన్నికలరోజు కూడా ఓటు వేయని గ్రామస్తులకు అభివృద్ధి పనులకు సంబంధించి స్వయానా కెటిఆర్ ఫోనులో హామీ ఇచ్చిన ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విధంగా అర్థ, అంగ బలాన్ని టిఆర్ఎస్ పార్టీ దుర్వినియోగం చేసిందని ఆరోపణలు వచ్చాయి. వామపక్షాలకు సుమారుపాతిక వేల వరకు ఓటు బ్యాంకుండడంతో కెసిఆర్ ముందుచూపుతో వారితో జతకట్టారు. ఈ పరిణామాల మధ్య టిఆర్ఎస్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందనే అంచనాలు ఏర్పడ్డా ఎన్నికల ఫలితాలు మాత్రం టిఆర్ఎస్ ఊహించిన స్థాయిలో లేవనే చెప్పవచ్చు. గ్రామీణస్థాయిలో కూడా టిఆర్ఎస్‌కు బిజెపి సవాలు విసిరింది. ఈ ఫలితం ప్రభావం ఆ పార్టీపై వచ్చే సాధారణ ఎన్నికల్లో తప్పకుండా ఉంటుంది. రెండుసార్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌పై ప్రభుత్వ వ్యతిరేకత ప్రారంభమైందనడానికి ఈ ఫలితాలు నిదర్శనం. ఒక ఎన్నికపై ఇంత దృష్టిపెట్టిన ఆ పార్టీ వచ్చే సాధారణ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాలపై ఈ విధంగా కేంద్రీకరించడం సాధ్యం కాదు. 2018 ఎన్నికల తర్వాత ఇతర పార్టీల నుండి ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లో చేరడంతో ఆయా నియోజకవర్గాల్లో అప్పుడు ఓడిపోయిన టిఆర్ఎస్ అభ్యర్థుల అసంతృప్తి నెలకొంది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే మునుగోడులో గెలిచినా టిఆర్ఎస్‌కు అంతర్గతంగా హెచ్చరిక సూచనలే కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో బిజెపిది బలం కాదని ప్రచారం చేయడానికి మాత్రం అనుకూల పరిస్థితులు కెసిఆర్ బృందానికి ఏర్పడ్డాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక సీటు మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న బిజెపికి 2019లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా వీచిన మోడీ అనుకూల పవనాలతో నాలుగు లోక్‌సభ స్థానాలను గెలిచింది.దుబ్బాక, హుజురాబాద్ ఉపఎన్నికలు, గ్రేటర్ ఎన్నికల ఫలితాలు కలిసి వచ్చాయి. ఈ విజయాలతో దూకుడు ప్రదర్శించిన బిజెపి మరింత ఎదగాలనే భావనతో మునుగోడు ఎన్నికను ఏరికోరి తెచ్చుకుంది. నియోజకవర్గం అభివృద్ధికోసమే తాను రాజీనామా చేసినట్టు రాజగోపాల్‌రెడ్డి చెప్పినా కాంట్రాక్టులకోసమే ఆయన పార్టీమారారనే విషయాన్ని టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఇవి అనవసర ఎన్నికలనే అభిప్రాయం ప్రజల్లో తీసుకురాగలిగాయి. గంపగుత్తుగా కాంగ్రెస్ నేతలు,ద్వితీయశ్రేణి నాయకులు పార్టీ మారుతారని బిజెపి భావించినా రాజగోపాల్‌రెడ్డి అనుచరులు, అభిమానులు తప్పపూర్తిస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు రాలేదు. టిఆర్ఎస్‌తో పోటీపడుతూ బిజెపి కూడా మద్యం, డబ్బు పంపిణీ చేసిందనే ఆరోపణలు వచ్చాయి. మునుగోడు ఎన్నికల్లో విజయం సాధిస్తేరాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలోని అసంతృప్తి నేతలతోపాటు వివిధ సామాజిక వర్గనేతలు పార్టీలో చేరుతారని ఆ పార్టీ ప్రణాళికలు రూపొందించింది. కానీ తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్టు మునుగోడులో బిజెపి ఓటమి రాష్ట్రంలో ఆపార్టీ విస్తరణకు కాళ్లకు బంధాలేసినట్టు అయింది. బిజెపి ఓటమితో ఆపార్టీలోకి చేరుదామనుకునే నేతలు ఆలోచించుకోవాల్సిన పరిస్థితులుఏర్పడ్డాయి. బిజెపిలో చేరాలనుకునేవారు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. అదీగాక ఆపరేషన్ ఫాంహౌస్ ఘటనతో కూడా జంకుతున్నారు.మునుగోడు ఎన్నికల్లో అన్ని విధాలా నష్టపోయింది నిస్సందేహంగా కాంగ్రెస్ పార్టీయే. గతంలో నియోజకవర్గంలో ఆరుసార్లు విజయంసాధించి కాంగ్రెస్ ఇప్పుడు డిపాజిట్ కోల్పోవడం స్వయంకృతాపరాధమే. రేవంత్‌రెడ్డి పార్టీ రాష్ట్ర పగ్గాలు చేపట్టి నుండి పార్టీలో మొదలైన వర్గపోరు మునుగోడు ఎన్నికతో పరాకాష్ఠకు చేరింది. అభ్యర్థి ఎంపిక నుండి ప్రచారం వరకూ అన్ని అంశాలలో అసంతృప్తులు బట్టబయలయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీకి కీలక నేతలున్నా మునుగోడులో ఘోర పరాజయం పార్టీకి కోలుకోలేని దెబ్బే. 2014లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన స్రవంతికి 27వేల ఓట్లురాగా ఇప్పుడు 23వేల ఓట్లే రావడం ఇక్కడ గమనార్హం. రేవంత్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేసినా లాభం లేకుండాపోయింది. ఎన్నికలకు ముందే తనను,పార్టీని అణగదొక్కడానికి టిఆర్ఎస్, బిజెపి పార్టీలతో కొందరు కాంగ్రెస్ నేతలు చేతులు కలిపారని రేవంత్ కన్నీరు పెట్టారు. ఈ ఎపిసోడ్‌తో ఆయనకు ఎంత సానుభూతి వచ్చిందో అటుంచితే ఎన్నికకు ముందే ఆయన చేతులెత్తేశారనే సంకేతాలు వెళ్లడంతో పార్టీ అభిమానులు, తటస్థంగా ఉన్న ఓటర్లు, ప్రభుత్వ వ్యతిరేకుల ఓట్లు బిజెపికి బదిలీ అయి కాంగ్రెస్ ధరావత్తు కోల్పోవడానికి కూడా కారణమయ్యాయి. కాంగ్రెస్ నేతల అంతర్గత రాజకీయాలకు పార్టీఅగ్రనేత రాహుల్‌గాంధీ జోడోయాత్ర కూడా తోడయింది. ఎన్నికల ప్రచారంపై ఆసక్తి లేనివారు మునుగోడు కాకుండా జోడోయాత్ర సాకుతో పలాయనం చిత్తగించారు. దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ రాష్ట్రంలో ఉన్నప్పుడే ఈ ఎన్నికల్లో ఆ పార్టీ డిపాజిట్ కోల్పోయిన ఫలితం రావడం యాదృచ్ఛికమే అయినా ఆయనకు ఇబ్బందికరమైన అంశమే. టిఆర్ఎస్‌లోని అసంతృప్తి నేతలకు రాష్ట్రంలో సంస్థాగతంగా బలంగాఉన్న కాంగ్రెస్ ఒక ఆశాజనకంగా ఉండేది.అయితే ఉపఎన్నికల్లో ఆ పార్టీవరుసగా పరాజయాలు పాలుకావడంతో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయంగా భావిస్తున్న వారు మరోదారి చూసుకునే అవకాశాలున్నాయి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలహీనపడుతున్న ప్రస్తుత దశలో బిజెపి వెంటఉంటే లాభదాయకమని తటస్థ నేతలు భావిస్తారు.మతతత్వ పార్టీ అయిన బిజెపిని అడ్డుకుంటామనే వామపక్షాలు ఎంఐఎంకు మిత్రపక్షంగా ఉన్నటిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడం అవకాశవాదమే.మునుగోడులో ఉప ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ ఒక్కమారే గెలిస్తే,వామపక్షాలకు ఐదుసార్లు గెలిచిన చరిత్ర ఉంది. ఈవిజయాలను పరిగణనలోకి తీసుకొని ఇక్కడ వామపక్షాలే పోటీకి సిద్ధమై, కెసిఆర్ మద్దతు కోరుంటే మునుగోడు ఉపఎన్నిక చరిత్ర మరోలా ఉండేది. బిజెపి బలపకుండా ఉండడానికి టిఆర్ఎస్‌కు మద్దతిచ్చినట్లు వారు సమర్థించుకుంటారు. అయితే ఇంతకాలం కెసిఆర్ ప్రభుత్వంపై వారు చేసిన విమర్శలన్నీ ఒప్పుఅవుతాయా? టిఆర్ఎస్‌తో ఉంటూనే ప్రజాసమస్యలపై నిలదీస్తామంటారు. టిఆర్ఎస్‌తో జతకట్టినప్పటి నుండి వారురాష్ట్రప్రభుత్వ వైఫల్యాలపై కంటే కేంద్రప్రభుత్వ వైఫల్యాలనే ఎత్తిచూపిస్తున్నారనేది బహిరంగ రహస్యం.వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ వామపక్షాల మధ్య అవగాహన ఉంటుందనే వార్తలొస్తున్నాయి. అప్పుడు మళ్లీ ఈ వామపక్షాలు కొన్ని స్థానాలకే పరిమితమవడం ఖాయం. ●



# పోషకాహారలోపం మహిళలకు శాపం

ఐ.పి.రావు

పురాతన కాలంగా మనదేశం పితృస్వామిక కుటుంబ వ్యవస్థ. దీనిలో భాగంగానే దాదాపు ప్రతీఇంట్లో పురుషులు, ఇంట్లో పెద్దలు భోజనాలు అయ్యాక మాత్రమే, మహిళలు ఆఖరున భోజనం చేయడం అలవాటుగా వస్తున్నది. కుటుంబ పనిభారం అధికంగా ఉండుట జరుగుతుంది. దీంతో మిగిలిన ఆహారం భుజించడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించకపోవడంతో తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. ముఖ్యంగా మైక్రో న్యూట్రీషన్లు అనగా ఐరన్, జింక్, ఫోలిక్ వంటివి లభించక బలహీనత ఏర్పడుతుంది.దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారు అని ఇటీవల జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేతెలిపింది. ఇక కోవిడ్ కారణంగా చాలామంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోవడం వల్ల చాలా కుటుంబాల్లో మూడు పుటలా తిండిలేని స్థితిలో ఉండటంతో, మహిళలు ఆరోగ్యపరిస్థితి క్షీణిస్తుంది అని వైద్యనిపుణులు చెబుతున్నారు. సంపాదన లేమి కారణంగా మహిళలకు స్వయం సమృద్ధి లేకపోవడంవల్ల సరైన ఆహారం అందుటలేదు. చాలా కుటుంబాల్లో వేతన జీవులు మగవారే. దీంతో మహిళలు తమకు కావలసిన ఆహారం,ఆరోగ్య అవసరతలు తీర్చుకోవడానికి మగవారిపై తరచూ ఆధారపడి ఉండుట వలన వీరి జీవితాలు అసంపూర్ణంగా ఉండుట గమనార్హం. ఒకవేళ ఏ రకమైన ఉపాధి కార్యక్రమాల్లో పాల్గొన్నా, నేటికీ పురుషులతో సమానంగా మహిళల వేతనాలు సౌకర్యాలు పొందుట లేదు. అసంఘటిత రంగంలో, వ్యవసాయరంగంలో ఈ వివక్షత ఎక్కువగాకొనసాగుతోంది. నిరక్షరాస్యత, బాల్యవివాహాలు, కుటుంబ కట్టుబాట్లు, సామాజిక అంశాలు మహిళల విషయంలో పెద్దపాత్ర పోషించుటచే నేటికీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వెనుకంజలో ఉంటున్నారు.పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి విషయాల్లో సమాన హక్కులున్నా, సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నా నేటికీ అవి అన్నియు నీటిమీదరాతలే అన్నట్లు ఉన్నది. మహిళలు, బాలికలు పట్ల వివక్షత కుటుంబస్థాయి నుంచి కొనసాగుతున్న వైనం. పురుషాధిక్య సమాజంలో మహిళలకు రక్షణ, విద్య,వైద్యం, స్వయం సమృద్ధి, స్వావలంబన సాధించాలంటే పురుషుల ఆలోచనాధోరణి మారాలి. మహిళలు విద్య అభ్యసించాలి. ప్రభుత్వాలు కోర్టులు కలిగించిన సౌకర్యాలు, ఉత్తర్వులు మహిళలు సాధ్యమైనంత త్వరగా అవగాహన చేసుకోవాలి. వారి జీవితాలు వెలుగుమయం చేసుకోవాలి. ప్రభుత్వాలు, పోలీసు, న్యాయవ్యవస్థ మహిళలు బాలికలకు రక్షణ భద్రత కల్పించాలి. ఇప్పటికే ఆరోగ్యం చికిత్సలు,అమ్మఒడి,బాలింతలకు పోషకాహారం, విద్యాసౌకర్యాలు,మధ్యాహ్నభోజన పథకం ద్వారా చిక్కీలు, గుడ్లు అందించడం శుభపరిణామం.అలాగే శానిటరీ నేపకిన్స్ వంటివి అందించుట జరుగుతుంది.ఎంత తిన్నాం అని కాకుండా ఏమితిన్నాం అనే భావన అందరిలోరావాలి. శరీరానికి అవసరమైన పోషకాలు ప్రాధాన్యంగా ఆహారం తీసుకోవాలి. అయితే ప్రస్తుతం ఉన్న అధికధరలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటివి కుంగదీస్తున్నాయి. పేదరికం రోజురోజుకు పడగ విప్పి నాట్యం చేస్తున్నది. వారానికి ఒక రోజు కూడా పని దొరకని పరిస్థితుల్లో అనేక కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా మరెన్నో నిత్యావసర సరకులు పంపిణీ చేయాలి. భవిష్యత్తులో భారత్ జనరేషన్ తరం బలంగా ఉండాలంటే మహిళల ఆరోగ్యం, శక్తిమీదనే ఆధారపడి ఉంటుంది అనే విషయాన్ని మరువరాదు. లేనియెడల భవిష్యతు తరం బలహీనంగా మారుట తథ్యం. అనారోగ్యంతో బాధపడుతూ రోగాలతో, నిసత్తువతో నీళ్లేనమిలే పరిస్థితి ఏర్పడుతుంది. దీనినిఅధిగమించడానికి ముఖ్యంగా మహిళలు,బాలికలుఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు ముఖ్యంగా ప్రభుత్వాలు సరైన చర్యలు చేపట్టాలి. విద్యవైద్యం మహిళాసంక్షేమ పథకాల పట్ల ఎక్కువ నిధులు మంజూరు చేయాలి. పురుషులు, మహిళలు సమానమే అనేభావన ఇంటి నుంచి ప్రారంభంకావాలి. ముఖ్యంగా గృహహింస విడనాడాలి.మహిళలు లేకపోతే పురుషులు మనుగడేలేదని గ్రహించాలి.సాటిమానవుల వలే మహిళలను చూసేవిధానం అందరిలోరావాలి.మహిళలను దేవతలువలే చూసే ఈ దేశంలో, మహిళలపట్లమగవారిలో ఉన్నవివక్షత ఇకనైనా తొలగిపోవాలి.●



# పరస్పర హనన విధానాలతో మానవాళికి ముప్పు

బి.లలితానంద ప్రసాద్

ప్రపంచ ఆర్థికం మరోమారు సంక్షోభం ఎదుర్కొంటుంది. ఈసారి ప్రచ్ఛన్న యుద్ధ అనంతరం ప్రపంచమంతా పరస్పర సహకార లోపం వలన ఇప్పటి వైఫల్యం మరింత క్లిష్ట పరిస్థితిగా మారింది. గతంలోలాగా సహకారానికి బదులు సంపన్న శక్తివంత దేశాలు ఇప్పుడు ఒకరినొకరు కుదించుకునే ప్రయత్నాలూ ఎంతకు ముగియని ఆర్థిక సంక్షోభాలకు కారణం అవ్వడం ఎంతైనా దురదృష్టకరం.ఇది మానవాళికి ఎంతో ముప్పు. ఎంతగానో అభివృద్ధి నిరోధకం. బహురూపాల ఈ రిణామాలు ప్రపంచ మానవాళి అందరికీ ప్రమాదకరం, ఆందోళనకరం.ఈ అవాంఛిత పరిణామాల్ని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్స్ ప్రెసిడెంట్ అయిన ఆడమ్ పోసిన 'ఆర్థిక అంశాలను ఒక స్థాయిలో ఇంతగా ఆయుధీకరించడం గత దశాబ్దాల్లో బహుశా ఎన్నడూ చూడలేదు' అన్నారు. "మనకు జీ-20 ఆర్థిక వ్యవస్థలు మరో జి-20 ఆర్థికవ్యవస్థలకు హాని కలిగించేవిగా ఉన్నాయి.ఇది ఒక విభిన్న ప్రపంచం' అని విపులీకరించారు. ఇటీవల ముగిసిన జీ-20 దేశాలసమావేశం వీటికి ఎలాంటి పరిష్కారాలు చూపించనున్నదో మన దేశ నేతృత్వంలో అని ఆసక్తితో వేచి చూస్తుంది ప్రపంచమంతా.యూరోప్ ఇప్పటికే ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతోంది. అందుకు పెరిగిన ధరలతో పాటు రష్యా నుంచి తగ్గిపోయిన సహజ వాయువు సరఫరా రష్యా ఇంధన సప్లై పై యూరోపు నిషేధాల కారణమని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను 1.75 శాతం పెంచింది గతంలోని 0.75 శాతం నుండి. దీనికి ద్రవ్యోల్బణం నివారణ కారణంగా చెబుతున్నారు.ఇప్పుడు యూకేలో గత 41సంవత్సరాలలో ఎన్నడూ లేనంత అధిక ద్రవ్యోల్బణం ఉంది. ఈ వడ్డీల ప్రభావం ఉత్పత్తి వ్యయంపై మరింతగా చూపక మానదు. అమెరికా వాణిజ్య విభాగం గత నెల మొదటివారంలో ప్రకటించిన ప్రకారం ద్రవ్యోల్బణంతో సవరించిన జి.డి.పి. 2.6 శాతం ఈ సంవత్సరం సెప్టెంబరులో ముగిసిన మూడోక్వార్టర్లో పెరిగినట్లు పేర్కొన్నారు. ఇది గత రెండు క్వార్టర్లో లేక తొలి అర్ధ సంవత్సరంలో తగ్గిన జిడిపితో పోల్చినప్పుడు మెరుగుదల. కానీ అక్కడ వినియోగ వ్యయం కొనుగోలు శక్తితగ్గడంతో మందగించింది. ట్విట్టర్, అమెజాన్, మెటా లాంటి అనేక పెద్దసంస్థలు సైతం పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించే ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో ఇవి అనేక దుష్పరిణామాలకు దారితీస్తున్నాయి. వేతనాలు లేక పెరగక అక్కడ హౌసింగ్ కుదించుకుపోయింది. ఈ పరిణామాలు అక్కడ మరోసారి ఆర్థిక బలహీనతలు చూపిస్తున్నట్లు ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్ పెంచిన వడ్డీరేట్లు గృహ నిర్మాణంపై ప్రతికూలంగా ప్రభావితం గావిస్తుంది. అదే విధంగా చమురు ధరలు వేసవి అనంతరం తిరిగి పెరగడం ప్రారంభించాయి.ఈ సమస్యల్లో అంతర్లీనంగా సౌదీఅరేబియా ప్రమేయముంది.అమెరికా ఎంత మొరపెట్టుకున్నా వినకుండా మొహం చాటు చేసింది. వారి కోరిక మన్నించలేదు. పైగా వ్యతిరేకంగా వ్యవహరించింది. వారి చమురు ఉత్పత్తి పెంచకపోగా తగ్గించింది.పర్యవసానంగా అమెరికా తన ఆయిల్ ఉత్పత్తి పెంచుకోకతప్పలేదు. అది ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోసింది. ఇప్పుడు అక్కడ ద్రవ్యోల్బణం గత నలభై సంవత్సరాలలో ఎన్నడూ లేనంతా ఉంది. ఈ పరిణామాలతో ఉభయ దేశాలు తమ దీర్ఘకాల వ్యూహాత్మక పొత్తుపై పునరాలోచన దిశగా పయనించడం తాజా పరిణామం. ఒకప్పటి అంతర్జాతీయ పరస్పర సహకార వికాసం అంతా కనుమరుగై పరస్పరం పరిహరించే కపట, స్వార్థ వ్యూహాలు తెర పైకి వచ్చి ద్వంద్వ ప్రమాణాల గజ్జె కట్టి నాట్యం చేస్తున్నాయి. పరస్పర హననం గావించుకునే ఈ ప్రయత్నాల్లో మానవాళి అంతాఅనుదినం అనంత విపత్కర పరిస్థితులను ఎదుర్కోక తప్పడంలేదు. వీటికి కారకులెవరయినా ఫలితం మాత్రం ప్రతిఒక్కరు నిత్యం ఏదో రూపంలో అనుభవిస్తూనే ఉన్నారు. వీటి కారణంగా ప్రతిచోట ఉత్పత్తి, లాభాలు తరిగిపోవడం, నిరుద్యోగం పెరగడం సర్వసాధారణమైంది. ఏక కాలంలో అనేక దేశాలలో ఈ పరిణామాలు వేతనాలతో పాటు స్టాక్ మార్కెట్ల పైన, పరోక్షంగా జన జీవనంపైనా పడటం గమనార్హం. ప్రపంచ ఆర్థిక ఉద్రిక్తతలకు మరో మూల కారణం 'ఫెడరల్ రిజర్వ్'. అది తన వాణిజ్య భాగస్వాముల్ని తక్కువ చేయకున్నా ప్రపంచ వ్యాప్తంగా వాటి వృద్ధికి దోహదపడింది తక్కువ.వడ్డీరేట్లు పెంచడం ద్వారా వినియోగ డిమాండ్ తగ్గడానికి కారణమైంది. దీంతో మూడోక్వార్టర్లో దిగుమతులు గణనీయంగా తగ్గాయి. అమెరికాతో పాటు ఈ ఫెడ్ రిజర్వ్‌వడ్డీరేట్లు పెంపు విశ్వవ్యాపిత పరిణామాలకు కారణమైంది. ఇతర దేశాల్లోని ఇంత కాలంగా ఉన్న ద్రవ్య పెట్టుబడులు ఇక ఆ దేశాలను వదిలి బాండ్లు, డిపాజిట్ల రూపంలో అమెరికాకి ప్రవహిస్తాయి. దీని పర్యవసానంగా ఆయా దేశాల కరెన్సీ మారకం విలువ తగ్గి డాలర్ విలువ పెరుగుతుంది. పర్యవసానంగా ఆయా దేశాలవారు ఇంతవరకూ చెల్లించే వాటికి అదనంగా ఇంధన, ఆహార, ఇతరఅవసరాలకి చెల్లించాల్సివస్తోంది. అందునా ఆ ధరలు డాలర్లపై ఆధారపడి ఉన్నప్పుడు మరింతగా. దీనితో కొన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు తమ మారకపు విలువ పతనం నిలుపుకునే ప్రయత్నంలో భాగంగా వారివడ్డీరేట్లనుపెంచుతున్నారు. అది అంతిమంగా వారివారి ఆర్థిక వ్యవస్థల పైన వివిధ రూపాలలో ప్రభావితమవుతుంది.ఏ రూపంలో, ఏ స్థాయిలో, ఎక్కడైనా, ఏ అంశానికి సంబంధించిన పరస్పర హనన ప్రయత్నాలూ ఉభయులకు ఉపయోగించవు. పైపెచ్చు వారితో పాటు మిగతా ప్రపంచానికి దీర్ఘకాల తీవ్రహాని కలుగజేస్తాయి. ఈ సదవగాహన, విజ్ఞత, వివేకాలు విధాన నిర్దేశకులకి తప్పనిసరిగా ఉండితీరాలి. అప్పుడే వారు తమ ప్రజలకు నిజాయితీగా, సమర్థవంతంగా తగిన మేలు చేయగలరు. ఇక సరఫరా గొలుసులకు చెందిన ప్రతిబంధకాలు అనేకం. ఇప్పుడు సడలి మెరుగుదల కనిపిస్తుంది. ఈ కారణంగా విశ్వవ్యాప్త వాణిజ్యంలో ధరల పెరుగుదల ఒత్తిళ్లను తగ్గించే అవకాశం ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై విచారణకు సుప్రీం సమ్మతి



## అన్ని పెండింగ్ పిటిషన్లపై డిసెంబరు ఆరున విచారణ

న్యూఢిల్లీ, నవంబరు 22: ఎలక్టోరల్‌బాండ్ల జారీని సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు సమ్మతించింది. వచ్చేనెల ఆరవ తేదీ ఈ బాండ్లకు సంబంధించిన అన్ని పిటిషన్లను కలిపి విచారణచేయనున్నట్లుప్రకటించింది. అంతేకాకుండా ఎన్నికల బాండ్లజారీని మరో 15 రోజులు పొడిగిస్తూ జారీచేసిన నోటిఫికేషన్‌ను కూడా సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను కూడా అదేరోజు విచారణచేయనున్నట్లు బెంచ్‌ప్రకటించింది. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లీ, జెబి పార్దీవాలాలతోకూడిన బెంచ్ కాంగ్రెస్ నేత జయతాకూర్ దాఖలుచేసిన పిటిషన్‌తోపాటు ఇతర పెండింగ్ పిటిషన్లు అన్నింటినీ కూడా విచారణచేస్తామని ప్రకటించింది. అలాగే 2018 ఎన్నికల బాండ్లపథకం విడుదలను, చెల్లుబాటును సవాల్‌చేస్తూ ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. నగదు విరాళాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్టోరల్ బాండ్లను రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చేందుకు కేంద్రం నోటిఫైచేసింది. 2018 జనవరి రెండోతేదీని బాండ్ల జారీని కేంద్రం నోటిఫైచేసింది. ఈస్కీంలో ఎన్నికల బాండ్లను ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ భారత ప్రభుత్వం గుర్తించినదై ఉండాలి. వ్యక్తి భారతీయ పౌరుడై ఉండాలి ఎవ్వరైనాసరే విరాళాలకు బాండ్లను కొనుగోలుచేయవచ్చని తేలింది. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 29ఎ కింద బాండ్లజారీని చట్టబద్ధంచేసింది. ఎన్నికలు జరగనున్న అసెంబ్లీలపరిధిలో ఈ బాండ్ల జారీ గడువును 18 నెలలపాటు పెంచింది. ఇటీవలే తాజా నోటిఫికేషన్‌జారీచేస్తూ కేంద్రం ఈ ఎన్నికల బాండ్లపథకం మరో 15రోజులపాటు పెంచింది. కాంగ్రెస్ నేత జయాతాకూర్ ఈ నోటిఫికేషన్‌ను సవాల్‌చేసింది. జస్టిస్ బిఆర్ గవాయితోఉన్న మరో బెంచ్ పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు ప్రజాప్రయోజన వ్యాజ్యాలను స్తంభింపచేసింది. స్వచ్ఛంద సంస్థ ఎడిఆర్‌తోపాటు సిపిఎం మరికొందరు పిటిషనర్లు ఈ నోటిఫికేషన్‌ను సవాల్‌చేసారు. గత అక్టోబరు 14వ తేదీ కేంద్రం బెంచ్‌కు ఈ ఎలక్టోరల్ బాండ్లపై వివరణ ఇచ్చింది. ఎంతో పారదర్శకంగా రాజకీయ విరాళాలకు ఈపథకం తెచ్చామని, దీనివల్ల ఎలాంటి నల్లధనం, లెక్కలు తేలని గుప్తధనం చట్టబద్ధం అయ్యే అవకాశం ఉండదని వివరించింది. విరాళాల స్వీకరణ కూడా ఎంతో పారదర్శకంగా ఉందని వివరించింది. దశలవారీగా అన్నింటినీ వివరిస్తామని చెప్పిన కేంద్రం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎలాంటి విఘాతం ఉండదని వాదించింది. ప్రభుత్వం తరపున సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా వాదనలు వినిపించారు. ఎడిఆర్ తరపున న్యాయవాదిప్రశాంత్‌భూషణ్ తన వాదనలు వినిపించారు. పిటిషన్లనఅన్నింటినీ మొత్తం వచ్చేనెల ఆరవ తేదీ విచారిస్తామని చట్టబద్ధమా కాదా లేక పారదర్శకత ఉన్నదా లేదా అన్నది పరిశీలించనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా ఈ బాండ్లస్కీం విచారణను విస్తృత ధర్మాసనానికి బదలీచేసింది. అంతకుముందు ప్రశాంత్‌భూషణ్ తాము దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని అత్యవసర విచారణచేయాలనికోరారు. గత ఏడాది అక్టోబరు నాల్గవ తేదీ లిస్ట్ అయిందని, అత్యవసర విచారణచేయాలని కోరారు. సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల బాండ్లపథకంపై స్టే ఇచ్చేందుకు గతంలో నిరాకరించింది. ఈకేసును మరింత లోతుగా విచారణచేయాల్సి ఉందని, కేంద్రం, ఎన్నికల సంఘాలు కొన్ని కీలక అంశాలను లేవనెత్తినందున ఇప్పటికిప్పుడు స్టే ఇవ్వలేమని న2019 ఏప్రిల్‌నెలలోనే స్టేకు నిరాకరించింది. కేంద్రం, ఎన్నికలసంఘాలు రెండు కూడా విభిన్న వాదనలు వినిపించాయి.

# అసోం, మేఘాలయ సరిహద్దుల్లో హింస



## అటవీ గార్డు సహా ఆరుగురు మృతి

## సరిహద్దు జిల్లాల్లో హైఅలర్ట్

షిల్లాంగ్, నవంబరు 22: అస్సాం మేఘాలయ సరిహద్దుల్లో చెలరేగిన హింసలో ఒక అటవీశాఖ గార్డు సహా ఆరుగురు వ్యక్తులుచనిపోయారు. సరిహద్దుల్లోని పశ్చిమ కార్బిఇ ఆంగ్లాంగ్ జిల్లాలో ఈ తెల్లవారుఝామున హింస ప్రజ్వరిల్లిందని మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా వెల్లడించారు. ఆరుగురిలో ఐదుగురు మేఘాలయ నివాసితులని ఒకరు అస్సాం అటవీశాఖ గార్డు అని తెలిపారు. అక్రమంగా కలపను తరలిస్తున్న ఒకట్రక్కును పట్టుకోవడంతోనే ఈ ఘర్షణ చెలరేగిందని తేలింది. ఈ సంఘటన తర్వాత అస్సాం పోలీసులు అన్ని జిల్లాల్లోను హై అలర్ట్‌ప్రకటించారు. మేఘాలయకు సరిహద్దుల్లో ఉన్న అన్ని జిల్లాల్లోనుశాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా గట్టిచర్యలు తీసుకున్నారు. అస్సాం అటవీశాఖ బృందం ముక్రు ప్రాంతంలో అక్రమ కలపను రవాణాచేస్తున్న ఒక ట్రక్కును నిలిపివేసారు. పశ్చిమ జైంతియా హిల్స్ జిల్లాకు వెళుతున్నట్లు గుర్తించారు. మేఘాలయలోని పశ్చిమ కార్బి ఆంగ్లాంగ్ ప్రాంతానికి వెళుతుండగా అస్సాం అటవీశాఖ అధికారులు గుర్తించ ఇపట్టుకున్నట్లు ఎస్‌పి ఇమాందాద్ ఆలి తెలిపారు. అయితే ట్రక్కును ముందుకు పోనిచ్చేందుకు ప్రయత్నించగా అటవీ శాఖ గార్డులు కాల్పులు జరిపారని, టైర్ల పంక్చరుతో నిలిచిందని అన్నారు. దీనితో వాహన డ్రైవర్, ఇతర సిబ్బంది మరొక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారని, మరికొందరు తప్పించుకున్నట్లు తెలిపారు. అటవీశాఖ గార్డులు జిరికెండింగ్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెనువెంటనే ఆప్రాంతానికి చేరుకున్నారు. స్పాట్‌కువెళ్లినవెంటనే మేఘాలయనుంచి భారీ సంఖ్యలోప్రజలు దాగర్లతో వచ్చారు. ఉదయం ఐదుగంటల ప్రాంతంలో వీరంతా ఆప్రాంతానికి చేరుకున్నట్లు తెలిపారు.

ఈ మూకలు అటవీశాఖ గార్డులను ఘెరావ్‌చేసారని, అదుపులోకి తీసుకున్న అందరినీ వెంటనే విడుదలచేయాలని వారిపై దాడికి దిగారని ఎస్‌పి తెలిపారు. దీనితో పోలీసులు పరిస్థితిని అదుపుచేసేందుకు కాల్పులు జరపాల్సి వచ్చిందన్నారు. మేఘాలయలోని ఖాసి ఆతికి చెందిన ముగ్గురు, ఒక అటవీశాఖ హోంగార్డు ఈ సంఘటనలో చనిపోయారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. అయితే అటవీగార్డు మిద్యాసింగ్ లేక్తే బుల్లెట్‌గాయంతో చనిపోయాడా మరే ఇతరకారణాలతోచనిపోయాడా అన్నది నిర్ధారణ కాలేదు. ఇరురాష్ట్రాలసరిహద్దుజిల్లాల్లోని పోలీసు స్టేషన్లు అన్నింటినీ అప్రమత్తంచేసి హై అలర్ట్ ప్రకటించారు. అయితే వాహనాల రాకపోకలకు మాత్రం ఎలాంటి ఆంక్షలు లేవు. అలాగే ప్రనయాణీకుల రాకపోకలకు అంతర్‌రాష్రన టసరిహద్దులవద్దకూడా ఎలాంటి ఆంక్షలు లేవు. అస్సాం మేఘాలయ సరిహద్దుప్రాంతంలో 12 ప్రాంతాలపై సుదీర్ఘకాలంగా వివాదం నడుస్తోంది. 884.9 కిలోమీటర్ల అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ రెండు ఈశాన్యరాష్ట్రాలు ఇప్పటికే గత మార్చిలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సమక్షంలో ఒక ఒడంబడికను కూడా చేసుకున్నారు.

12 అంశాల్లో ఆరు అంశాలు పరిష్కరించుకోగలిగాయి. రెండురాష్ట్రాల్లోను మిగిలిన ఆరుప్రాంతాల్లో సమస్యలుపరిష్కారానికి సామరస్య వాతావరణంలో చర్చించుకునేందుకు కూడా అంగీకరించాయి. 1972లోనే మేఘాలయ అస్సాంనుంచి వేరుపడి ప్రత్యేకరాష్ట్రంగా ఆవిర్భవించింది. అంతేకాకుండా అస్సాం పునర్వ్యవస్థీకరణచట్టం 1971ని సవాల్‌చేయడంతో వివాదం అప్పటినుంచీ కొనసాగుతోంది.

# 64.36 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 66.28 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, నవంబరు 22: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా సరఫరా అందని చిన్న దేశాలకు ఈ వైరస్ పెరుగుదల మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 64.36 కోట్లమందికిపైగా కరోనాబారినపడి 66.28 లక్షలమందిచనిపోయారు. మరో 36,139 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 72.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.69 కోట్లమందికికరోనాసోకి 19.56 లక్షల మంది చనిపోయారు. మరో 7650 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.88 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.61 లక్షలమందిచనిపోయారు. మరో 7932 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.43 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 19.75 కోట్లమందికి కరోనాసోకి 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9452 మంది పరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 18.94 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 65.76లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.30 కోట్లవరకూ రికవరీకాగా మరో 4.15 లక్షలమందివైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58, 023 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,26,792 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22, 064 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.25 కోట్లకుపైగా 2,98, 364 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికల ందాయి.

64.36 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

66.28 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, నవంబరు 22: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా సరఫరా అందని చిన్న దేశాలకు ఈ వైరస్ పెరుగుదల మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 64.36 కోట్లమందికిపైగా కరోనాబారినపడి 66.28 లక్షలమందిచనిపోయారు. మరో 36,139 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 72.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.69 కోట్లమందికికరోనాసోకి 19.56 లక్షలమందిచనిపోయారు. మరో 7650 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.88 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.61 లక్షలమందిచనిపోయారు. మరో 7932 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.43 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 19.75 కోట్లమందికి కరోనాసోకి 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9452 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 18.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 65.76లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.30 కోట్లవరకూ రికవరీకాగా మరో 4.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగాకరోనాబాధితులుంటే వారిలో 2,58,023 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,26,792 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 22,064 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,98,364 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.



# మంచుదెబ్బకు స్తంభించిపోయిన 72 రోడ్లు

## హిమాచల్‌ను వణికిస్తున్న చలిపులి

సిమ్లా, నవంబరు 22: శీతాకాలంలో మంచు విపరీతంగా కురుస్తుండటంతో మంచుదెబ్బకు 72 రోడ్లు స్తంభించిపోయాయి. రెండోవారంలోకూడా మంచు విపరీతంగా కురవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. సుమారు వంద రోడ్లకుపైగా ఈపరిస్థితి ఎదురవుతున్నదని, గతవారంలోనే వాహనాల రాకపోకలకు అనుమతించినా మళ్లీ మంచు విపరీతంగా కురుస్తుండటంతో రోడ్లపై పేరుకునిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించింది. లాహౌల్, స్పిటి ప్రనాంతాల్లో 61 రోడ్లు, కుల్లూలో ఐదు రోడ్లు, రోహతంగ్‌పాస్‌రూట్, కాంగ్రాలో మూడురోజడ్లు, చంబాలో రెండు రోడ్లు మంచుతో నిండిపోయాయి. సిర్మౌర్ జిల్లాల్లో ఇప్పటికీ ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయిందని అధికారులు తెలిపారు. కనీస ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. ప్రతిరోజూ మైనస్ ఉష్ణోగ్రతలే నమోదవుతున్నాయి. రాత్రివేళల్లో మరింతగా చలిపులి వణికిస్తోంది. గిరిజనలాహౌల్, స్పిటి ప్రాంతాల్లోని కుకుమ్‌సేరి అత్యంత చలిప్రాంతంగా నమోదయింది. 3.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఆ తర్వాత కేలాంగ్‌లోమైనస్ 3.2డిగ్రీలు, కల్పాలో 0.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మనాలి, నర్కండ, సిమ్లా, డల్హౌసీ, ధర్మశాల ప్రాంతాల్లోకూడా 3.2డిగ్రీల నుంచి 10.2 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రతలున్నట్లు అధికారులుతెలిపారు. స్థానిక వాతావరణశాఖ అధికారులు మరో ఐదురోజులపాటు ఈ పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు.

# గుజరాత్‌లో భూపేంద్రపటేల్ ఒక పప్పెట్ సిఎం

## ఎన్నికల ప్రచారంలో ఆప్ అధినేత కేజ్రీవాల్



దేవ్‌భూమిద్వారక, నవంబరు 22: గుజరాత్‌ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఒక కీలుబొమ్మ ముఖ్యమంత్రి అని ఆమ్ ఆద్మీపార్టీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ విమర్శించారు. ఆయన తన ప్యూనును కూడా తాను నియమించుకోలేడని అన్నారు. ఖంబాలియాలోజరిగిన ఎన్నికల ర్యాలీలోమాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్‌లమధ్య రహస్య ఒప్పందం ఉందని ఎన్నికల్లో లబ్ధికోసం కుమ్మక్కవుతున్నారని ఆరోపించారు. ఖంబాలియానియోజకవర్గంనుంచే ఆప్ సిఎం అభ్యర్థి ఇసుదాస్ గాధ్విపోటీలో ఉన్నసంగతి తెలిసిందే. గుజరాత్‌ఎన్నికల్లో ఇపుడు రెండు ముఖాలే కనిపిస్తున్నాయని, ఒకటి తమ పార్టీనుంచి ఇసుదాస్ గాధ్వి, రెండోది బిజెపినుంచి భూపేంద్రపటేల్ అన్నారు. మీరు ఎవరికి ఓటువేస్తారని, మీరు ఎవరిని ముఖ్యమంత్రిని చేస్తారని ఆయన ప్రశ్నించారు. నిరుపేదలకోసం తపనపడే వ్యక్తి గాధ్వి అని ఆయన కూడా ఒక రైతు కుమారుడేనని ఢిల్లీ సిఎం అన్నారు. టివిలో ఒక షో చేస్తున్న సమయంలోనే ఆయన రైతుల సమస్యలుప్రస్తావించారని, ఎప్పుడూ తూతూమైమై చర్చలునిర్వహించలేదని రైతులకోసం నిరంతరం శ్రమించారని అన్నారు. నిరుద్యోగ యువత, రైతులకోసమే తన జీవితం అంకితంచేసారని కేజ్రీవాల్‌పేర్కొన్నారు. అదే భూపేంద్రపటేల్‌ను చూస్తే ఆయనకు అధికారాలు లేవని, ఆయన ఒక పప్పెట్‌సిఎం అని పేర్కొన్నారు. ఆయన ఎంతో మంచివారని, చెడ్డవ్యక్తికాదని, ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ ఉన్న వ్యక్తి అని తనకు తెలిసిందనిఅన్నారు. అయితే ఏం ప్రయోజనం ఏ ఒక్కరూ ఆయనమాట వినడంలేదన్నారు. విద్యావంతుడైన సిఎం కావాలా మీకు పప్పెట్‌సిఎం కావాలా అని ఆయన ప్రజలనుప్రశ్నించారు. ముందురోజు ఖంబాలాలో జరిగిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ర్యాలీకి ఖాళీకుర్చీలే ఉన్నాయన్న అంశం కూడా ఆయన ప్రస్తావించారు. కంభాలియా ప్రజలు ఆయన ర్యాలీకి హాజరుకాలేదని, మా అభ్యర్థి ఇసుదాస్‌ఖు మాత్రం హారతులు పట్టారన్నారు. బిజెపిని గద్దెదించేందుకు ఇప్పటివరకూ ప్రజలకు ప్రత్యామ్నాయం కనిపించలేదని, ఇపుడు గుజరాత్‌ప్రజలు తమ భూమి పుత్రుడు ఇసుదాన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.



# 268కి పెరిగిన ఇండొనేసియా భూకంప మృతులు

సియాంజూర్, నవంబరు 22: ఇండోనేసియాలోని జావా ద్వీపకల్పంలో సంభవించిన భూకంపంలో మృతులసంఖ్య 268కి పెరిగింది. శిథిలాలు, కూలిన ఇళ్లకింద చిక్కుకున్నవారి మృతదేహాలను ఇంకా వెలికితీస్తున్నారు. శిథిలాలనుంచి సేకరించినశవాలను మృతుల కుటుంబీకులు సేకరించి అంత్యక్రియలకు తరలిస్తున్నారు. రోడ్లపైకి అనేక అడ్డంకులు రావడంతో మృతదేహాలను వెలికి తీయడం మరింత కష్టం అవుతోంది. రిక్టర్‌స్కేలుపై 5.6 అయస్కాంతశక్తితీవ్రతతో నమోదయిన భూకంపం తక్కువ తీవ్రతతో ఉన్నప్పటికీ నష్టం అపారంగా ఉంది. సియాంజుార్ నగరంలోనే ఎక్కువమంది చనిపోయారు. వందలాదిమంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఇప్పటికీ కొన్ని డజన్లమంది శిథిలాలకింద చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. 162 నుంచి ఒక్కసారిగా 268కి మృతుల సంఖ్యపెరిగింది. ఇండోనేసియా ఉపద్రవ నివారణసంస్థ చీఫ్ సహార్యాంతోమాట్లాడుతూ ఇప్పటికి 151 మంది ఆచూకీ గల్లంతయిందని, వెయ్యిమందికిపైగా గాయపడినట్లు తెలిపారు. ముందు శిథిలాలకింద చిక్కుకున్నవారి మృతదేహాలను సేకరించడమే ప్రధాన లక్ష్యంగాపెట్టుకున్నట్లు చెప్పారు. అధ్యక్షుడు జోకో విడోడో మంగళవారం ఈప్రాంతం మొత్తం పర్యటించారు. బాధితులకు పరిహారం ప్రకటించారు. అదనపు సిబ్బందిని రప్పించి వెంటనే సహాయకార్యక్రమాలు ముమ్మరంచేయాలని ఆదేశించారు. ఆస్ట్రేలియా ప్రధాని అంథోని అల్బనీస్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌లు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఇప్పటికే కెనడా, ఫ్రెంచ్ నేతలు భూకంపబాధితులకు తమ సంతాప సందేశాలుప్రకటించారు. పసిఫిక్ రింగ్‌ఆఫ్ ఫైర్‌లో ఉన్న ఇండోనేసియాలో తరచూ భూకంపాలు, భారీ వరదలు సంభవిస్తున్నాయి. 2021జనవరిలో సులవేసి ద్వీపంలో సంభవించిన భూకంపంతో వందమందికిపైగా చనిపోయారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. రిక్టర్‌స్కేలుపై 7.2తీవ్రతతో నమోదయింది.

### సాల్మన్ ద్వీపంలో

# భారీ భూకంపం

## సునామీ హెచ్చరికల జారీ

హోనైరి, నవంబరు 22: సాల్మన్ ద్వీపంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. భూకంప లేఃనిపై దీని తీవ్రతను 7గా నిర్ధారించారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీఅయ్యాయి. భూకంప సమయంలో ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారు. రాజధాని హోనైరికి ఆగ్నేయంగా దాదాపు 56 కిలోమీటర్ల దూరంలో 13 కిలోమీటర్ల లోతుగా భూకంప కేంద్రం ఉందని అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం ధాటికి 20 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇళ్ల కదిలి, ఇంట్లోని టివి, ఇతర సామాన్లు కిందపడిపోయినట్లు పేర్కొన్నారు. ప్రజలు భయంతో ఇళ్ళ, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీసినట్లు వివరించారు. భూకంపం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ సముద్ర అలు ఎగసిపడే ప్రమాదం ఉందని పసిఫిక్ సునామీ కేంద్రం నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాకపోతే భారీ స్థాయిలో ఈ సునామీ ఉండకపోవచ్చని పేర్కొన్నారు. ఈ భూకంపం మీటరు ఎత్తు అలలు సృష్టించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో పాటు పపువా న్యూగినియా, వనవాటువంటి ప్రదేశాల్లో కూడా ఇటువంటి పరిస్థితి నెలకొని ఉండొచ్చని పేర్కొన్నారు. సాల్మన్ ద్వీపం పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉంది. ఇక్కడ చాలా అగ్నిపర్వతాలు సముద్రం అడుగున ఉండడంతో ఇవి బద్ధలైనప్పుడు భూకంపాలు సంభవిస్తాయి.


# ప్రతి 11 నిమిషాలకో మహిళ మృతి

## గుటెరస్ వ్యాఖ్యలు

వాషింగ్టన్, నవంబరు 22: ఐక్యరాజ్య సమితి చీఫ్ అంటోనియా గుటెర్రస్ కీలక వ్యాఖ్యలుచేశారు. ప్రపంచంలో ఏదో ఒక చోట ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక భాగస్వామి లేదా కుటుంబసభ్యుల చేతిలో



చనిపోతున్నారని అన్నారు. వారిఖ హింస ప్రపంచంలో అత్యంత విస్తృతమైన మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు. దీనిని అధిగ మించేందుకు జాతీయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని ప్రభుత్వాలకు పిలుపునిచ్చారు. ఈ నెల 25 మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం నేపథ్యంలో గుటెర్రస్ ఈ వ్యాఖ్యలు చేశారు. కరోనా మహమ్మారి తర్వాత శారీరక, ఇతర దుర్వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. స్త్రీలు, బాలికలు కూడా స్త్రీ ద్వేషపూరిత ప్రసంగం నుంచి లైంగిక వేధింపులు, ఫోటోల దుర్వినియోగంతో పాటు ఆన్‌లైన్ హింసను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. మొత్తం మానవాళిలో సగం మందిని లక్ష్యం చేసుకున్న ఈ వివక్ష, హింసకు మూల్యం తప్పదని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతో అన్ని రంగాలలో మహిళలు, బాలికల భాగస్వామ్యాన్ని పరిమితం చేస్తుందన్నారు. వారి ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలను నిరాకరించడమే కాకుండా, మన ప్రపంచానికి ఆర్థిక పునరుద్ధరణ, స్థిరమైన వృద్ధిని అడ్డుకుంటుందని తెలిపారు. అయితే ప్రభుత్వాలు ఈ విపత్తును పరిష్కరించడానికి జాతీయ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని పిలుపునిచ్చారు. నిధులు సమకూర్చడం, నిర్ణయం తీసుకునే ప్రతి దశలోనూ అట్టడుగు వర్గాలు, పౌర సమాజ సమూహాలు పాల్గొనేలా చేయాలన్నారు. అంతేకాకుండా చట్టాలు అమలు విషయంలో పక్షపాత ధోరణి కూడదన్నారు.




# ఆర్టెమిస్ తొలి చిత్రం: జాబిల్లి చాటున నీలిపుడమి!

న్యూఢిల్లీ, నవంబరు 22: నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్-1 యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. తాజాగా ఓరియన్ క్యాప్సుల్ చంద్రుడి ఉపరితలంపై 81 మైళ్ల ఎత్తులో దూసుకెళ్లి, పెద్ద కక్ష్యలోకి ప్రవేశిస్తోంది. ఇది గంటకు 5,102 మైళ్ల వేగంతో ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో 34 నిమిషాలపాటు భూమితో సంబంధాలు తెగిపోయాయి. ఎందుకంటే చంద్రుడికి అవతలవైపు ఈ ప్రక్రియ జరగడంతో ఇలా జరిగినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ ఆర్టెమిస్-1 అనుకున్నదాని కంటే ఎక్కువ విజయం సాధించిందని నాసా వర్గాలు తెలిపాయి. అక్కడి నుంచి తీసిన చిత్రాలను ఓరియన్ క్యాప్సుల్ పంపింది. దీనిలో భూమి చిన్న నీలం చుక్కలా కనిపిస్తోంది. నాసా డైరెక్టర్ జెబులున్ స్కోవిల్లె మాట్లాడుతూ మీరు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న, కలలుగంటున్న రోజుల్లో ఇదొకటి. త్వరలో మానవయాత్ర కోసం సిద్ధం చేస్తున్న వాహనాన్ని తీసుకెళుతున్న క్రమంలో మంగళవారం ఉదయం చంద్రుడి వెనుక ఉన్న భూమిని చూశాం అని పేర్కొన్నారు. నాసా కూడా ఓరియన్ పంపిన సెల్ఫీలను ఇటీవల షేర్ చేసింది. దాదాపు 50యేళ్ల తర్వాత తొలి స్పేస్ క్యాప్సుల్ చంద్రుడి మీదకు వెళ్లింది. రెండు నెలల పాటు వాయిదాపడిన నాసా ఆర్టెమిస్-1 ప్రయోగం ఎట్టకేలకు గత బుధవారం నుంచి మొదలైంది. రెండు హరికేన్లు, సాంకేతిక లోపాలను దాటు కొచ్చింది. ఫ్లోరిడాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి చరిత్రలోనే అత్యంత శక్తిమంతమైన రాకెట్‌ను ప్రయోగించారు.

# చైనా ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం, 38మంది మృతి

బీజింగ్, నవంబరు22: సెంట్రల్ చైనాలోని ఓ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 38మంది చనిపోగా, ఇద్దరు గాయపడ్డారు. సోమవారం సాయంత్రం హెనాన్ ప్రావిన్స్



అన్యాంగ్ నగరంలోని కాయిక్సిండా ట్రేడింగ్ కంపెనీకి చెందిన ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగింది. విద్యుత్ పరికరాల్లో తలెత్తిన లోపాల వల్ల మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సంస్థ పారిశ్రామిక వస్తువులు, రసాయనాల టోకు వర్తకం చేస్తుంది. ప్రమాదం అనంతరం ఆ ఫ్యాక్టరీ నుంచి అనుమానాస్పద పదార్థాలను చైనా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక అధికారుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఎలక్ట్రిక్ వెల్డింగ్ సమయంలో కార్మికులు భద్రతా నిబంధనలు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. దీనికి సంబంధించి పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఇటీవల చైనాలో జరిగిన అతిపెద్ద ప్రమాదాల్లో ఒకటిగా దీనిని పరిగణిస్తున్నారు. 2015లో టింజిన్‌లోని రసాయన గోదాముల్లో జరిగిన వరుస పేలుళ్లలో 175మంది మృతి చెందారు. గతేడాది షియాన్ నగరంలో జరిగిన గ్యాస్ పేలుడు వల్ల 25మంది చనిపోయారు.

# సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్

## నేటి విద్యారంగంలో సత్యసాయి విద్యాసంస్థలు ఆదర్శం: ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్



స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలో సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశం నిలుస్తున్నదని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ హాలు సభా మండపంలో జరిగిన శ్రీసత్యసాయి డీర్డ్ యూనివర్శిటీ 41వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉదయం 10:30 గంటలకు స్నాతకోత్సవం ప్రారంభించాలని ఛాలర్ చక్రవర్తి కోరగానే 'ఐ డిక్లేర్డ్ ద కాన్వకేషన్ ఓపెన్' అన్న భగవాన్ శ్రీ సత్యసాయి స్వరం వినిపించడంతో ఈ కాన్వకేషన్ ప్రారంభమైంది. వైస్ ఛాన్సలర్ సి.బి.సంజీవ్ ప్రారంభ ఉపన్యాయం చేశారు. తదనానంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన 22 మంది విద్యార్థినీ విద్యార్థులకు బంగారు పతకాలు, 17 మందికి పిహెచ్‌డి పట్టాలు, 486 మందికి ప్రశంసా పత్రాలు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, జీవితంలో మీరు ఎంతో ఎత్తుకు ఎదగడానికి కారణభూతులైన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విస్మరించరాదని వారికి ఎళ్ళవేళలా కృతజ్ఞతగా ఉండాలని ఆయన కోరారు. నేటి విద్యారంగంలో భగవాన్ సత్యసాయి బాబా విద్యాసంస్థలు ఎంతో ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఇక్కడ విద్యను అభ్యశించిన విద్యార్థులు దేశానికి, సమాజానికి మంచి సేవకులుగా ఉంటారన్నారు. ఈ విద్యాసంస్థలలో విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం ఓ ప్రత్యేకత అన్నారు. తాను ఇస్రోలో ఒక సైంటిస్ట్‌గా పని చేస్తున్నందుకు గర్విస్తున్నానని, ఎందుకంటే సమాజానికి, దేశానికి చేస్తున్న శాస్త్రసాంకేతిక సేవలు చాలా ఉపయోగపడుతున్నాయన్నారు. శాటిలైట్ తయారు చేసి ప్రయోగించడం, మరియు దేశానికి ఎదురైన పలు సవాళ్ళను ఎదుర్కొని పరిష్కారించడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. తాను ఎక్కడకు వెళ్ళినా తనను అడిగే మొదటి ప్రశ్న చాలా ఆశ్చర్యానికి గురి చేస్తుందని, శాటిలైట్లు కనుగొనడంలో మీరు ఎవరి సహాయమైన తీసుకుంటున్నారా? లేదా మీరే సొంతంగా తయారు చేస్తున్నారా? అని ప్రశ్నించినప్పుడు ఇంతకు మునుపు సాంకేతికంగా ఇతర దేశాల నుండి సహాయసహకారాలు తీసుకునే వారమని, ప్రస్తుతం భారతదేశం తన స్వశక్తితో అత్యున్నత సాంకేతికతతో ముందుకు దూసుకెళుతున్నదన్నారు. భగవాన్ బాబా ముందు చూపుతో ఆదర్శవంతమైన విద్యాసంస్థలను నెలకొల్పారని, ఇక్కడి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలియజేశారు. అభివృద్ధి చెందిన దేశాలతో భారత దేశం పోటీ పడుతున్నదని, ఐటి ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రస్తుతం దేశానికి ఎంతో అవసరమన్నారు. దేశం ముందుకు వెళ్ళాలంటే మీలాంటి విద్యార్థులు దేశ సేవకోసం ముందుకురావాలన్నారు. కరోనా కష్టకాలంలో భారత దేశం జనరిక్ మందులను కనుగొని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశం ఇంకా సాంకేతిక రంగంలో ఎదిగి ప్రపంచం మనవైపు చూసే విధంగా విద్యావంతులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు వినూత్నమైనటువంటి రీతిలో తమ మేధా శక్తిని ఉపయోగించి సాంకేతిక రంగంలో కొత్తపుంతలు తొక్కే విధంగా ముందుకు సాగాలన్నారు. సాయి విద్యాసంస్థల విద్యార్థులు తమ విలువలను మరచిపోకుండా దేశానికి సేవలు అందిస్తూ సాయిసంస్థకు, తల్లిదండ్రులకు సహాయ సహకారాలు అందించి భవిష్యత్తులో మహోన్నతమైన స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.



## వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా రేపు ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,నవంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** జీవితంలో ఇష్టదైవమ్ ఏడుకొండల వెంకన్న సాఫీగా, ప్రశాంతంగా దర్శించుకుని ఒకసారి తమ మొరవినిపించాలని తపన పడే వృద్ధులు, దివ్యాంగులు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి టిటిడి ఆన్‌లైన్‌లో ఉచిత దర్శన కోటాను జారీచేస్తోంది. రానున్న డిసెంబర్‌నెలకు సంబంధించి ఈ ప్రత్యేక దర్శనాల కోటాను 24వతేదీ గురువారం ఉదయం 10గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. రోజువారీగా వెయ్యిమంది వరకు భక్తులకు ఈ అవకాశం కల్పిస్తోంది. ఆన్‌లైన్‌లో ఉచిత దర్శన టోకెన్లు అందుకున్న ఈ ప్రత్యేక దర్శన భక్తులను ఆలయ దక్షిణమాఢవీధిలో గ్యాలరీలోంచి అనుమతిస్తారు. ఉదయం 10.30గంటలకు అన్ని దర్శనాల క్యూలైన్లను ఆపివేసి వీరినిమాత్రమే తోపులాట, రద్దీ లేకుండా సాఫీగా ఆలయంలోనికి అనుమతిస్తారు. ఈ ఉచిత దర్శన టోకెన్లను ఈ ప్రత్యేక దర్శనాల భక్తులు 65ఏళ్ళపైబడిన వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలికవ్యాధులు న్నవారు సంబంధిత ఆధారాలతో పొందాల్సి ఉంటుంది. వీరికి లడ్డూలు కూడా సబ్సిడీకింద అందజేస్తారు. వృద్ధులు,దివ్యాంగ భక్తులు "తిరుపతి బాలాజీ. ఏపి.జీవోవి.ఇన్"వెబ్‌సైట్‌ద్వారా టోకెన్లు బుక్ చేసుకోవాలి.

## విజయవాడ ఎయిర్‌పోర్టు విస్తరణకు భూములిచ్చిన వారికి కౌలు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ(గన్నవరం) ఎయిర్ పోర్టు విస్తరణకు భూములిచ్చిన వారికి కౌలు చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.చలసాని నిర్మల చలసాని అశ్వనీదత్, వినయకుమార్ దంపతుల పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ నిర్వహించింది.విమానాశ్రయం విస్తరణకు తమ నుంచి 39 ఎకరాల భూమిని సమీకరించారని వారి తరపు న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు.ఈ భూములకు కౌలు చెల్లించడం లేదని తెలిపారు.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ కీలక వ్యాఖ్యలు చేసారు.విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన వారికి వార్షిక కౌలు ఎందుకు చెల్లించడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయమూర్తి ప్రశ్నించారు. ... ఎట్టి పరిస్థితిలో కౌలు చెల్లించాల్సిన బాధ్యత వారిదేనని తేల్చి చెప్పింది.సాంకేతిక కారణాలు చూపుతూ జాప్యం చేయడానికి వీలులేదని ఏపీ హైకోర్టు సూటిగా చెప్పింది.,కౌలు ఎప్పటి లోగా చెల్లిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని(రెవెన్యూశాఖ)ను హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చే సమాధానం సంతృప్తి కంగా లేకపోతే ఈ విషయంలో కచ్చితమైన ఆదేశాలు ఇస్తామని హైకోర్టు వెల్లడించింది.

# జిల్లాలో ధాన్యం కొనుగోలుకు 25 వేల గోనెసంచులు సిద్ధం

## జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాసు

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 56 ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనడానికి ఇప్పటికే 25 వేల గోనెసంచులు



జెడ్డంగిలో ధాన్యం కొనుగోలుపై చర్చిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాసు

సిద్ధంగా ఉంచడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాసు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి రైతు బరోసా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో ఏఓ రమేష్‌నాయుడు నిర్వహించిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరకే ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. ఏగ్రేడ్ రకాన్ని కూడా సాధారణ రకంగా చూస్తున్నారని రైతులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ధాన్యం కొనేటప్పుడు తేమ శాతం బాగానే ఉందని, మిల్లుకు వెళ్ళేసరికి తేమఉందని అంటున్నారని రైతులు సమస్యను మొరపెట్టుకున్నారు. అనంతరం జెడ్డంగి సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ చూసారు. ఆధార్ అప్‌డేషన్ చేయడానికి శాంకేతిక సమస్య ఉందని డిజిటల్ అసిస్టెంట్ కె.లోవప్రసన్న చెప్పడంతో ఆధార్ రాష్ట్రస్థాయి అధికారులుతో జెసి మాట్లాడారు. జెడ్డంగిలో మార్కెట్ యార్డు నిధులు రూ.32 లక్షలుతో నిర్మాణ పనులు చేస్తున్న గోడౌన్ ప్రాంతాన్ని, పెట్రోల్ బంకు కేటాయించిన స్థలాన్ని ఆయన చూసారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లాలో 671 రేషన్ డిపోలు పరిధిలో గల కార్డుదారులకు ఈనెల ఉచిత బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 14 మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్లకు 170 టన్నుల పంచదార చేరిందని, కందిపప్పు కూడా వస్తుందని ప్రతీ కార్డుదారునికి డిపోలద్వారా నిర్ణీత ధరకే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో గల 14 మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్లలో వివరాలు వెంటనే ఆన్‌లైన్ అయ్యేలా ఆదేశాలు జారీ చేయమని డియం గణేష్‌కుమార్‌ను ఆదేశించారు. గత ఏడాది ధాన్యం కొనుగోలు నిమిత్తం రూ.4.12 లక్షలు సివిల్ సప్లయిస్ నుండి రావాల్సి ఉందని చైర్మన్ రామకృష్ణ జాయింట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్, మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు, విఆర్వో నానాజీ,ప్రవీణ్ , శింగిరెడ్డి రవి, శ్రీధర్ పాల్గొన్నారు.

# కమ్మవారిని నిర్లక్ష్యం చేయడం సరికాదు

## మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు



**విజయవాడ, నవంబరు22, ప్రభాత వార్తప్రతినిధి:** కమ్మవారు కీలక భూమికను నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో వారిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని మాజీ మంత్రి, మైలవరం నియోజకవర్గ వైకాంగ్రెస్‌పార్టీ ఎంఎల్‌ఏ కృష్ణప్రసాద్ తండ్రి వసంత నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రి వర్గంలో కమ్మవారికి స్థానం కల్పిం చకపోవడం పట్ల ఆక్షేపణ తెలిపిన వసంత నాగేశ్వరరావు మరో పర్యాయం ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు.తానేమీ వివాదం కోసమో.అసంతృప్తి తెలియజేయడానికి ఈ వ్యాఖ్యలు చేయడం లేదన్నారు.సీనియర్ రాజకీయవేత్తగా తన అభిప్రాయం.సూచన మాత్రమే వ్యక్తం చేసానన్నారు.వసంత నాగేశ్వరరావు అయిత వరం గ్రామంలోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ-గుంటూరు నడుమ రాజధాని నిర్మాణం జరగడం ఆహ్వానించదగిన పరిణామన్నారు. రూపాయి తీసుకోకుండా రాజధాని కోసం 32వేల ఎకరాల ఇచ్చిన ఘనత ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు.29గ్రామాలకు చెందిన రైతులు తమ భూములను త్యాగం చేసారన్నారు.వారికి తాను చేతులు ఎత్తి నమస్కరిస్తానన్నారు.విజయవాడలో అతిపెద్దరైల్వే జంక్షన్, విమానాశ్రయంతో పాటు కృష్ణానది అందుబాటులో ఉన్నందున అమరావతి రాజధానికి అనువైన ప్రాంతమన్నారు. రాష్ట్రం మధ్యలో ఉన్న విజయవాడ ప్రాంతం అందరికి అందుబాటులో ఉంటుందన్నారు.రాష్ట్ర మంత్రి వర్గంలో కమ్మ సామాజిక వర్గానికి ప్రాధాన్యం లేకపోవడం భాదాకరమని వ్యాఖ్యానించారు.ఇలా చేయడం ద్వారా కమ్మ సామాజిక వర్గానికి ఏటువంటి సంకేతాలు ఇచ్చినట్లన్నారు.అన్ని సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.సీఎం జగన్ ప్రభుత్వ విధానాలు బాగానే ఉన్నాయన్నారు.తాను మంత్రిలో కమ్మసామాజిక వర్గానికి అవకాశం కల్పించడంపై సీఎం జగన్ పునరాలోచన చేయాలన్నారు.

# ప్రపంచస్థాయిలో సత్యసాయి వేడుకలు

## విశ్వం విస్మయం చెందే రీతిలో సత్యసాయి శతజయంతి ఉత్సవాలు జరగాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల హృదయాలలో కొలువై ఉన్న భగవాన్ సత్యసాయి బాబా యొక్క శతజయంతి ఉత్సవాలు రాబోయే కాలంలో విశ్వం విస్మయం చెందే రీతిలో జరగాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సత్యసాయి 97వ జయంతి వేడుకలలో భాగంగా హిల్‌వ్యూ స్టేడియంలో సాయంత్రం 08:30 గంటలకు సౌండ్ లేజర్ లైట్‌షోను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజతో కలసి



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రారంభించారు. ఈ మేరకు పుట్టపర్తి విచ్చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌లు పుట్టపర్తిని పర్యాటక పరంగా అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి సహకరించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవాళికి సత్య, ధర్మ, శాంతి,



ప్రేమలను అందించినటువంటి సేవా తత్పరుడు భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను ప్రపంచంలో ఎక్కడా జరగని రీతిలో జరిగే విధంగా ఇప్పటి నుండే ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ జయంతి ఉత్సవాలు జరపడంలో కేంద్ర ప్రభుత్వం సైతం భాగస్వామ్యం అవుతుందని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడితో చర్చించి ఈ ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు తమవంతు పాత్రపోషిస్తామన్నారు. తదనానంతరం సౌండ్‌లేజర్ లైట్‌షో ద్వారా హిల్‌వ్యూ స్టేడియంలో భగవాన్ సత్యసాయి బాబా జీవిత చరిత్రలోని ముఖ్యఘట్టాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మంత్రి గీతారెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మలతో పాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కాగా, హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన సౌండ్‌లేజర్‌లైట్‌షో ద్వారా బాబా జీవితచరిత్రను చూసిన వేలాది మంది భక్తులు తన్మయత్వం చెందారు.



## కపిలేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిసిన రుద్రయాగం

**తిరుమల,నవంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా వున్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం రుద్రయాగం శాస్త్రోక్తంగా ముగిసింది. కార్తీకమాస విశేష,ప్రత్యేకఉత్సవాలు, అభిషేకాదులు,హోమాలలో భాగంగా గత పదిరోజులుగా ఆలయంలో రుద్రయాగం జరిపించారు. ఈ యాగం మంగళవారం ఉదయం మహాపూర్ణాహుతి, మహాశాంతి అభిషేకం, కలశ ఉద్వాసన,కలశాభిషేకంతో ముగిసింది. హోమ మహోత్సవాల్లో బుధవారం చండికేశ్వరస్వామి హోమం అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఇఓ పార్థసారధి, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ ,అర్చకులు పాల్గొన్నారు.

## కార్తీకమాసాన లక్ష్మీనరసింహునికి ప్రత్యేక అభిషేకం



**తిరుమల, నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై నుంచి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌రోడ్డులోని కాలినడక మార్గంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పవిత్రమైన కార్తీకమాసం స్వాతి తిరునక్షత్రం సందర్భంగా ప్రతిసంవత్సరం ఆలయంలో ఈ ప్రత్యేక అభిషేకం జరిపించడం జరుగుతుంది. మంగళవారం ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి మూలమూర్తికి అర్చకులు శాస్త్రోక్తంగా పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో ప్రత్యేక అభిషేకాదులు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక నివేనదలు సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పారుపత్తేదార్ ఉమా మహేశ్వరరెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# అన్నదాతల్లో తుపాను బెంగ

**కోట, నవంబరు 22 ప్రభాతవార్త:** అన్నదాతల్లో తుపాను బెంగ వెంటాడుతోంది. పదేళ్ల క్రితం అప్పటి వాతావరణ పరిస్థితులను గమనిస్తే ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాలు కురిసేవి. ఆ తర్వాత పెద్దగా ఉండేది కాదు. రైతులు ఎలాంటి వర్షాల భయం లేకుండా రబీ సీజన్ కింద పంటలు సాగు చేసుకునే వారు. ఇటీవల కాలంలో పరిస్థితులు మారాయి. నవంబర్ నెలలోనే అత్యధిక వర్షపాతం నమోదవుతోంది. రెండు మూడు వారాల్లో అల్పపీడనం ఏర్పడటం, ఆ తర్వాత తుపానుగా మారి భారీవర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట నష్టపోతున్నారు. గత ఏడాది నవంబర్ 18న బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. పుదుచ్చేరి- చెన్నై మధ్య తీరం దాటింది. ఆ సమయంలో జిల్లాలో రెండురోజుల పాటు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. జిల్లా వ్యాప్తంగా 40వేల ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ, వరి పంటలు దెబ్బతిన్నాయి. వాతావరణాన్ని నమ్ముకుంటూ రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తారు. ఇప్పుడు అదే వాతావరణం వారి పాలిట శాపంగా మారుతోంది. అందిన కాడికి అప్పులు చేసి సాగు చేసిన పంటలకు భారీ వర్షాల రూపంలో నష్టం వాటిల్లుతోంది. దీంతో పెట్టిన పెట్టుబడులు చేతికందక అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతోంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నవంబర్ నెల అంటేనే హడలిపోతున్నారు. చిన్న సన్నకారు రైతులైతే నవంబర్ నెలలో వర్షాల ధాటికి శనగ సాగుకు జంకుతున్నారు. ఈ ఏడాది అదే పరిస్థితి నెలకొంది. బంగాళాఖాతంలో వాయుగుండం స్థిరంగా ఉండటంతో పాటు చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా కేంద్రీకృతమై ఉంది. తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు కదులుతూ రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు కురవవచ్చని రాష్ట్ర విపత్తుల సంస్థ ఇప్పటికే ప్రకటించింది. ఈ ప్రభావంతో గత రెండురోజుల నుంచి ఆకాశం మేఘావృతమై తేలికపాటి జల్లులు పడుతున్నాయి. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సూర్యుడు కూడా కనిపించకపోవడంతో పాటు చలిగాలుల తీవ్ర పెరిగింది.

# పత్రి బిల్వం ఇచ్చి రూ.300 వసూలు

## భక్తులను మోసగించటమే లక్ష్యం: కర్ణాటక భక్తుని ఫిర్యాదు

**శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తిశ్రద్ధలతో వచ్చే భక్తులను మోసగించి జీవనం సాగించటమే కొందరు వ్యాపారులు నిర్ణయించుకున్నారు. దేవస్థానం, పోలీసులు ఎన్ని కట్టుదిట్ట చర్యలు చేసినా వారి తీరు మారదంతే.ఈ నేపథ్యంలో మంగళవారం కర్నాటకకు చెందిన పోలీసు శాఖకు చెందిన అభిషేక్ శ్రీజ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు. ఆయన తేరువీదిలోని బిక్షాల గాలిగోపురం సమీపంలోని ఓ మహిళా వ్యాపారి ఉషాఆ ఉద్యోగిని మభ్యపెట్టింది. ఆతనికి ఓ గరిక, ఓ పిడత, ఓ వత్తి,ఓ రూ.7ల నెయ్యి వేసిన పూజా సామగ్రి అని రూ.300లు తీసుకొని అంటగట్టింది. అయితే ఆ పూజా సామగ్రిని ఆలయంలో అనుమతించకపోవటంతో ఆ పోలీసు ఉద్యోగి తిరిగి వాపసు తతీసుకోవాలని తనకు పూజా సామగ్రిగా ఇచ్చారని అయితే ఆలయంలో అనుమతించలేదని తన గోడును వినిపించారు. అయితే అ మహిళా వ్యాపారి ఆతను తాను పోలీసు అని చెప్పినా ఖాతరు చేయలేదు. దాంతో ఆతను రాష్ట్ర ఐజికి ఫిర్యాదు చేసారు.ఇక్కడ జరుగుతున్న మోసం గురించి వివరించారు. ఈ సంఘటన పోలీసు శాఖలో ప్రకంపనలు రేపింది. దాంతో ఉదయం ట్రాఫిక్‌లో ఉన్న రియాజ్‌బాషాకు సమాచారం అందించారు. ఆయన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్ళి పిర్యాది అబిషేక్ ద్వారా రాతమూలక పిర్యాదు తీసుకున్నారు. వెంటనే వ్యాపారి ఉషాను అదుపులో తీసుకున్నారు. గతంలో కూడా ఉషా పోలీసు అధికారులతో విభేదించి అక్రమ వ్యాపారంపై ప్రశ్నించిన సిఐపై తిరగబడ్డారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేస్తున్నట్లు సిఐ అంజూయాదవ్ వివరణ ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తీక మాసం భక్త జనం పోటెత్తింది. రెండు సంవత్సరాలుగా కోవిడ్ కారణంగా కార్తీక మాసం భక్తులను అనుమతించలేదు. ఈ ఏడాది భక్తుల మనోభావాలకు అనుగుణంగా 'స్వచ్ఛమైన నేతి దీపాలను' వెలిగించుకొనుటకు అనుమతించారు. గతంలో డాల్డ దీపాలను అందించి నేతి దీపాలుగా మభ్యపరచి శివభక్తులను దోపిడి చేసే వారు. అయితే రెండు నెలల పాటు ఆలయంలో దీపాలను రద్దు చేసారు.అయితే వ్యాపారుల అభ్యర్థన మేరకు శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి సూచనల మేరకు ఆలయంలో స్వచ్ఛమైన నేతి దీపాలనే వెలిగించుకొనుటకు వ్యాపారులు స్వచ్ఛమైన బ్రాండెడ్ నెయ్యి 50 గ్రాములు ఇవ్వాలని అందుకు భక్తుల నుంచి రూ.100 మాత్రమే వసూలు చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు వ్యాపారులు అంగీకరించి వ్యాపారాలు ప్రారంభించారు. అయితే కార్తీక మాసం వ్యాపారులు తమ పూర్వ మోసాలను మరువ లేదు. 50 గ్రాముల స్వచ్ఛమైన నేతికి బదులు రూ.7ల విలువ చేసే నూనెను ఓ గరిక, వత్తి, పిడత అందించి రూ.వందకు బదులు ఇష్టారాజ్యంగా వసూలు చేయటంతో రచ్చకెక్కింది. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి దృష్టికి వచ్చింది. ఈ నాసిరకం నూనెను తేరువీధిలోని ఇద్దరు వ్యాపారులు సరఫర చేయటం మొదలెట్టారు. వారిలో ఒకరు దేవస్తానంకు కొబ్బరి కాయలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ మరోకరు గతంలో సరఫరా చేసిన కాంట్రాక్టర్.కార్తీక మాసంలో వ్యాపారులు భక్తులను నిలువు దోపిడీ చేసారు.ఈ కార్యక్రమాల్లో ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సింగపూర్‌లో పారిశ్రామిక సదస్సుకు హాజరైన మంత్రి అమర్‌నాథ్

**విశాఖపట్నం, నవంబర్ 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పెట్టుబడులను ఆహ్వానించేందుకు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ప్రఖ్యాత కంపెనీలను ఆంధ్రప్రదేశ్‌కు రప్పించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సింగపూర్‌లో మంగళవారం జరిగిన 12వ సౌత్ ఏషియా ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో సింగపూర్‌లో జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సుకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరయ్యారు. వివిధ కంపెనీలు, సంస్థలకు చెందిన పారిశ్రామికవేత్తలతో మంత్రి అమర్‌నాథ్ సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌళిక సదుపాయాల గురించి వారికి విశదీకరించారు. వచ్చే ఏడాది విశాఖలో జరిగే ఇన్వెస్ట్‌మెంట్ మీట్‌కి హాజరు కావలసిందిగా పలువురు పారిశ్రామిక వేత్తలను మంత్రి అమర్‌నాథ్ కోరారు. తెలుగు సమాజం ఆధ్వర్యంలో ఘన సన్మానం... ఇదిలా ఉండగా సింగపూర్ చేరుకున్న మంత్రి అమర్‌నాథ్‌కు సింగపూర్ తెలుగు సమాజం నాయకులు కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలుగు సమాజం సభ్యులు ఎన్ఆర్ఐలు ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రేట్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్ వారితో ముచ్చటిస్తూ, రాష్ట్రంలో ఇప్పటికే వచ్చిన పరిశ్రమలు, తద్వారా యువతకు లభించిన ఉపాధి గురించి వారికి తెలియజేశారు. సింగపూర్ తెలుగు సమాజం సభ్యులు, ఎన్ఆర్ఐలు మంత్రి అమర్‌నాథ్‌ను సత్కరించారు.

# ఇప్పటంలో అక్రమ నిర్మాణాల తొలగింపు కేసులో పిటిషనర్‌లపై హైకోర్టు అసహనం

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఇప్పటంలో అక్రమ నిర్మాణాల తొలిగింపు కేసుకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై ఏపీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.అక్రమ నిర్మాణాలకు తొలిగింపు సంబంధించి అధికారులు నోటీసులు ఇచ్చినా తప్పుడు సమాచారం ఇచ్చి మధ్యంతర ఉత్తర్వులు తీసుకోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.వాస్తవాలను తొక్కిపెట్టి స్టే ఉత్తర్వులు పొందినందుకు కోర్టు దిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో చెప్పాలని హైకోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది.ఇది కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనంటూ పిటిషనర్‌పై మండిపడింది.ఇప్పటం రోడ్డు విస్తరణలో భాగంగా అక్రమ నిర్మాణాలను తొలిగించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది.ఈ సందర్భంలో అక్రమ నిర్మాణాల తొలిగింపుకు సంబంధించి కట్టడందారులకు అధికారులు ముందుగా నోటీసులు ఇచ్చినట్లు పిటిషనరుల తరపు న్యాయవాది హైకోర్టుకు వివరించారు.

# ప్రభుత్వ తీరుపై సిపిఎస్ ఉద్యోగుల తీవ్ర అసంతృప్తి

**సచివాలయం, నవంబరు22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీరుపై సీపీఎస్ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్టు సీపీఎస్ సచివాలయ సంఘం అధ్యక్షుడు రాజేష్ అన్నారు. మంగళవారం సచివాలయం ఐదవ బ్లాకులో సీపీఎస్ ఉద్యోగులు సమావేశమై భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో పాత ఫించన్ విధానాన్ని అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో దాటవేత ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. కనీసం సీపీఎస్ విధానాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేక ఉద్యోగుల ఆగ్రహానికి గురవుతున్న విషయాన్ని ప్రభుత్వం గమినించుకోవాలన్నారు. 2022 మార్చి నుంచి ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ ఖాతాలో జమ కావడం లేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం ఆదాయపు పన్ను ఎలా చెల్లిస్తుందో వివరాలు తెలియజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచినా రాష్ట్ర ప్రభుత్వ వాటా 10 నుంచి 14 శాతం వరకు అమలు చేయాల్సి ఉండగా కొనసాగించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన జీపీఎస్ విధానాన్ని ఉద్యోగులు అంగీకరించేది లేదని తేల్చిచెప్పామన్నారు. రాజకీయ కారణాలతో అయిన ప్రభుత్వం సీపీఎస్ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ అంశంపై ఏపీ సచివాలయ ఉద్యోగులు కొత్త సంఘం ఏర్పాటు చేసుకున్నామని పోరాటానికి వెనుకాడబోమన్నారు. ఏపీ సచివాలయం, అసెంబ్లీ ఉద్యోగులు కలిసి అసోసియేషన్‌గా ఏర్పడి ప్రభుత్వం స్పందించే వరకు నిరసన తెలియజేస్తామని తెలిపారు.

# నేటి నుంచి సీమలో బైపాస్ రైలు మార్గం పనులు

## పలురైళ్లు పాక్షికంగా రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 22 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న బైపాస్ రైల్వే లైన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో రాబోయే అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ బైపాస్ రైలు మార్గాలను నిర్మించ తలపెట్టింది. ఇందులో భాగంగా, విజయవాడలో 19.5కిలోమీటర్లు, ఖాజీపేట-10.65 కి.మీలు, రేణిగుంట-9.6, వాడి-7.6, గుత్తి-3.8, మొటుమర్రి రైల్వే స్టేషన్లలో బైపాస్ రైలు మార్గాల నిర్మాణానికి రూ.426 కోట్లరూపాయల నిధులను మంజూరు చేసింది. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని జక్కల చెరువు-తురకపల్లి రైల్వే స్టేషన్ల మధ్య 3.8 కిలోమీటర్లతో గుత్తి బైపాస్ రైల్వే లైన్ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ రైలు మార్గాన్ని భారతీయ రైల్వే నెట్ వర్క్లతో అనుసంధాన పరిచేసాంకేతిక పనులను ఈనెల 23 బుధవారం (నేటి) నుంచి 26వరకు నాలుగు రోజులపాటు యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్నారు. దీంతో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రైల్వే శాఖ పాక్షికంగా రద్దు చేయడంతో పాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే మార్గాలు తెలిపాయి.

పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :

ఈ నెల 25, 26 తేదీల్లో తిరుపతి నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07657 ఇంటర్సిటీని తాడిపత్రి-గుంతకల్లు మధ్య రద్దు చేశారు. దీంతో ఈ రైలు తిరుపతి-తాడిపత్రి-తిరుపతిల మధ్య మాత్రమే తిరుగుతుది. అదే విధంగా ఈనెల 25, 26వ తేదీల్లో హుబ్లీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07658 ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు-తాడిపత్రిల మధ్య రద్దు చేశారు. దీతంఠ ఈ రైలు హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీల మధ్య మాత్రమే తిరుగుతుంది.

దారి మళ్లించిన రైళ్లు :

గుంతకల్లు నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 07693 పాసింజర్ రైలును ఈనెల 23 నుంచి 26 వరకు, హిందూపురం నుంచి గుంతకల్లుకు వెళ్లే నెంబర్ 07694 హిందూపురం పాసింజర్ రైళ్లను గుంతకల్లు, గూళ్లపాలెం, కల్లూరు, అనంతపురం, ధర్మవరంల మీదుగా మళ్లించారు. ఈ నెల 24, 26 తేదీల్లో రేణిగుంట నుంచి హజరత్ నిజాముద్దీన్కు బయలు దేరే నెంబర్ 00761 దూద్దురంతో ప్రత్యేక రైలును రేణిగుంట, గూడూరు, విజయవాడ, బల్హార్షాల మీదుగా మళ్లించారు. అలాగే ఈ నెల 25న, బెంగుళూరు నుంచి నాందేడ్కు బయల్దేరే నెంబర్ 16593 ఎక్స్ప్రెస్ను, అదే రోజు నాందేడ్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 16594 నాందేడ్ ఎక్స్ప్రెస్ రైళ్లను గుంతకల్లు, గూళ్యాపాలెం, కల్లూరు, ధర్మవరంల మీదుగా మళ్లిచారు. ఈ నెల 25న సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్లకు బయల్దేరే నెంబర్ 12770/69 సెవెన్ హిల్స్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్లను, గద్వాల, రాయచూరు, గుంతకల్లు, గూళ్యాపాలెం, కల్లూరు, ధర్మవరం, పాకాల రైల్వే స్టేషణ్ల మీదుగా మళ్లించారు. ఈ నెల 23న బుధవారం పూణే నుంచి కన్యాకుమారి వ ఎళ్లే నెంబర్ 16381 జయంతి జనతా ఎక్స్ప్రెస్ , ఈనెల 25న శుక్రవారం తిరుపతి నుంచి హజరత్ నిజాముద్దీన్కు బయల్దేరే నెంబర్ 12707 ఆంధ్రప్రదేశ్ సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులు నిర్ణీత వేళలకంటే మూడు గంటల ఆలస్యంగా బయల్దేరుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.



# శివనామస్మరణతో పునీతం: స్వర్ణమ్మ హారతులతో సర్వ పాపహారణం - వరుణుని కరుణతో విజయవంతం

**శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శతాబ్దాల క్రితం నిర్వహించిన 'గంగా హారతుల్ని' శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి రెండేళ్ళ క్రితం పునరుద్ధరింపజేశారు. రెండేళ్ళ పాటు కోవిడ్ నిబంధనలతో అమలు జరగలేదు. ఈ ఏడాది ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో గంగా హారతులను తప్పక నిర్వహించాలని ధృడ సంకల్పంతో చేపట్టారు. అయితే ఓ వైపు తుఫాను ప్రకటనలు ఉన్నప్పటికి సత్ సంకల్పంతో చేపట్టిన కార్యక్రమం విజయవంతం అయ్యింది. శాసనసభ్యుని నిర్ణయం జనం మదిలో ప్రత్యేక స్థానం సాధించారు. మంగళవారం రాత్రి ఇక్కడి జీవనది స్వర్ణముః నదిలో గంగమ్మకు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. కాశి, విజయవాడ కృష్ణానదిలో నిర్వహించే పవిత్ర హారతుల్ని ఇక్కడ పునః ప్రారంభింపజేశారు. పూర్వం రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయయాత్రలో భాగంగా శ్రీకాళహస్తికి వచ్చినపుడు కార్తీక మాసం. ఆ రోజుల్లో స్వర్ణముః నదిలో హారతులు నిర్వహించే వారని ఆ హారతుల్లో శ్రీకృష్ణదేవరాయాలు కుటుంబసమేతంగా పాల్గొన్నారని స్థానికులు చెబుతారు. అయితే తరువాత కాలంలో ఈ ఉత్సవం దేవస్థానం నిర్వహించేది లేదు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైకాపా నుంచి పోటీ చేసి గెలుపొందిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయంలో పురాతన కాలంలో నిర్వహించే పూజలు,సేవలకు సంబంధించి ఆరా తీశారు. క్షేత్ర పరిరక్షణ సమితిలోని వృద్ధులైన బ్రాహ్మణుల్ని విచారించారు. వారి సూచనలతో కార్తీక మాసం చివరి రోజు 'స్వర్ణమ్మ హారతులు' ఇవ్వటానికి నిర్ణయించారు. శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డు నుంచి స్వర్ణముః నది ప్రవహిస్తుంది. ఏడు కొండల్లో పుట్టి సముద్రంలో కలిసే జీవనది స్వర్ణముః శ్రీకాళహస్తి పట్టణాన్ని రెండుగా విభజిస్తుంది. ఈ నది ఒకప్పుడు బంగారు చాయ కల్గి ఉండేది. నేడు ఇసుకాసురులతో బక్క చిక్కింది. రాళ్ళు రప్పలతో నిండింది. ఇటు అటు ఆక్రమణలతో కుచించుకుపోయింది. మున్సిపల్ మురికి నీటితో నిండి మురికి ముఃగా మారింది'ఈ దుస్థితిని గమనించి గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు 'అమృపథకంలో' రూ.26కోట్లు కేటాయించి టెండర్లు పిలిచి మురికి నీటిని తరలించుటకు ప్రణాళికలు రూపొందించారు. కానీ ప్రభుత్వం మారటంతో పనులు ఆగిపోయాయి. ఎన్నికల హామీల్లో స్థానిక శాసనసభ్యుడు స్వర్ణముః ప్రక్షాళణ చేస్తామంటూ ప్రకటించారు. వారం రోజుల నుంచి ప్రతి రోజూ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు దగ్గరుండి స్నాన ఘట్టాలు నదీ ఒడ్డును ఆకట్టుకునే రీతిలో లైటింగ్ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా తాత్కాలిక షెడ్డులను నిర్మింపజేసారు. శ్రీకాళహస్తి ఏరియాలోని స్వర్ణముఃని చక్కగా శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదల్ని తొలగించారు. నదికి పూర్వ వైభవం కాకున్నా చక్కటి రూపం కల్పించారు. చూపరుల్ని ఇట్టే ఆకట్టుకునే విధంగా తీర్చి దిద్దటానికి అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యత వ్యవహారించారు. శ్రీకాళహస్తి దేవస్థానం తరపున కార్తీక మాసం మాస శివరాత్రి పవిత్ర దినమైన మంగళవారం 'స్వర్ణముః హారతులు' ఏర్పాటు చేశారు. గంగాదేవి, మరో వైపు సోమాస్కందమూర్తి అయిన శివయ్యలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి జలవినాయక ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. నభూతో అన్నట్లు హారతుల్ని నిర్వహించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి పునఃప్రారంభించిన ఉత్సవాలను మరింత పట్టుదలగా శ్రీనివాసులు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. స్వర్ణముః అందాల్ని హారతుల్ని తిలకించటానికి స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజలు తండోపతండాలుగా కదలి వచ్చారు. స్వర్ణముః తీరం భక్త జనులతో కిట కిట లాడింది. శివనామస్మరణతో దద్దరిలింది. హారతులతో పునీత మైంది. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఒ వికె సాగర్బాబు, ఇఇ గంగయ్య, డిఇఇ శ్రీనివాసులురెడ్డిలు ఏర్పాట్లు పర్యవేక్షించగా, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# సర్పంచ్ల గౌరవ వేతనం పెంచాలి

## సర్పంచ్ల ప్రతినిధి చిలకలపూడి పాపారావు

**విజయవాడ, నవంబరు 22, ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్త సర్పంచ్లు అందరూ ఏకీకృతమై సమావేశం నిర్వహించారు. విజయవాడ ప్రెస్క్లబ్లో మంగళవారం నిర్వహించిన ఈ సమావేశంలో అధ్యక్షత వహించిన చిలకలపుడి పాపారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ల గౌరవ వేతనం 3 వేల నుండి రూ.15వేలు చేయాలి. గ్రామ పంచాయితీల్లో గ్రామ అంబాసిడర్ జీతాలు రాష్ట్ర ప్రభుత్వాలే భరించే విధంగా చర్యలు తీసుకోవాలి. గ్రామ సర్పంచ్ల ఆధీనంలో గ్రామ సచివాలయ కార్యకలాపాలు జరగాలి. వాలంటీర్లు, సిబ్బంది కూడా సర్పంచ్ల ఆధీనంలో ఉండాలి. 15వ ఆర్థిక సంఘం నిధులు డైరెక్ట్గా కేంద్రం పిఎంఎఫ్ఎస్ లింకేజ్ ఉన్న పంచాయతి కొత్త బ్యాంక్ ఖాతాల్లోనే వేయాలి. గడపగడపకు ప్రోగ్రామ్ కింద ప్రతి సమస్యకు విడుదల చేస్తున్న 20లక్షల నిధులు సర్పంచ్ల పరిధిలో జరిగేవిధంగా ఆదేశాలు జారీ చేయాలి. మైనర్ పంచాయితీ కరెంట్ బిల్లులు, తాగునీటి సరఫరా, వీధిలైట్లకు ఉచిత కరెంట్ రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. సచివాలయ ఖర్చులు, స్టేషనరీ, కరెంట్ ఇతర మెయిన్టెనెన్స్ నిమిత్తం సచివాలయాలపై వచ్చే ఆదాయమును గ్రామ పంచాయతీల ఖాతాలోనే వేయాలి. విధి నిర్వాహణలో మరణించిన సర్పంచ్కు ప్రభుత్వం ఉచిత 20 లక్షల ప్రమాద భీమా, మైనర్, మేజర్ గ్రామ పంచాయతీలకు విద్యుత్ శాఖ వారు వేసిన చక్రవడ్డీ, సబ్ చార్జెస్ పూర్తిగా రద్దు చేయాలి. గ్రామ పంచాయితీలు సిబ్బందికి రివైజ్డ్ పే స్కేల్స్ భరించే స్థితిలో లేనందున ఏపి పిఆర్ కమీషనర్ ఇచ్చిన మోమో 744494/సిపిఆర్/ అండ్ ఆర్డి/ఎన్2/2020 18/6/22ను పూర్తిగా రద్దు చేయాలి. 15వ ఆర్థిక సంగం నిధులు కేంద్రం నుంచి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి సర్పంచ్లు అంతా బిల్లులను అప్లోడ్ చేసిన తర్వాత ఇమ్మీడియెట్గా బిల్లులు పాస్అయ్యే విధంగా రాష్ట్ర ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్ సంఘ నాయకులు చిలకలపూడి పాపారావు, శివచ ంద్రరెడ్డి, ముప్పాళ్ల మనోహర్, టి.కృష్ణమోహన్, కె.నరేంద్ర, వరి శ్రీదేవి, అల్లాభక్షు, తాడికొండ నరసింహారావు, మంచాల సాంబశివరావు, మేకతోటి శ్రీకాంత్, కల్లూరి శ్రీనివాసరావు, రామయ్య, శివరెడ్డి, రాము, జాస్తి వీరాంజనేయులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన విశాఖ శారదాపీఠం స్వాత్మానందేంద్రసరస్వతిస్వామీజీ

**లేపాక్షి, నవంబర్ 22 ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దేవాలయాన్ని విశాఖ శారదాపీఠం ఉత్తరాధిపతి శ్రీస్వాత్మానందేంద్రసరస్వతిస్వామీజీ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాసులు స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మేళతాళాలతో స్వామివారిని ఆలయంలోకి స్వాగతించారు. అనంతరం ప్రధానఅర్చకులు ఆలయ విశిష్టత గురించి వివరించారు. చవితివినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతామంటపంలోని లేపాక్షి డిజైన్లు, వాటి విశిష్టతను వివరించారు. అసంపూర్తి కళ్యాణమండపంలోని శివపార్వతుల కళ్యాణ ఘట్టాలను కళ్యాణానికి హాజరైన అష్టదిక్పాలకులను స్తంభాలపై శిల్పాల చరిత్రను వివరించారు. కళ్యాణమండపంలోని తైలరవ్ణచిత్రాల ప్రత్యేకతను స్వామీజీకి తెలిపారు. అదేవిధంగా వేలాడే స్తంభం చరిత్రను వివరించారు. అనంతరం గరాభలయంలో పైకప్పుకు వేసిన భారతదేశంలో అతిపెద్ద వీరభద్రస్వామి తైలవర్ణ చిత్ర చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామికి స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవికి కూడా విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒ నరసింహామూర్తి, తహశీల్దార్ బాబు, ఎంపిడిఒ నరసింహానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లేశ్వరస్వామి అన్నాభిషేక ప్రసాద సంతర్పణ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 22, ప్రభాతువార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం మృత్తికతో సహస్ర లింగములు ఏకాకృతి లింగరూపకముగా అమర్చి సహస్ర లింగార్చన నిర్వహించారు. అలాగే రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన, సహస్ర దీపాలంకరణ తదితర పూజాధికాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామి వారికి బాలాలయంలో అన్నాభిషేకం నిర్వహించి, భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ ఇవో భక్తులకు స్వయముగా వడ్డన చేయడం జరిగినది. అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

- దుర్గమ్మ హుండీలు లెక్కింపు : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మంగళవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో స్వీయ పర్యవేక్షణలో హుండీలు లెక్కించగా 17 రోజులకు గాను రూ.3,13,34,270/-లు సగటు ఆదాయం ఒక రోజుకు రూ.18.43 లక్షలు చొప్పుననగదుగాను, 994 గ్రాములు బంగారం రూపకంగాను, 7 కేజీల 435 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్లైన్ హుండీ ద్వారా రూ.55,623/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.



# దూరవిద్య విద్యార్థులకు మొబైల్ యాప్ సేవలు

## టీం లీజ్తో ఎఎన్యు ఒప్పందం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 22, ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున వర్సిటీ దూరవిద్య కేంద్ర సేవలను మరింత విస్తృతం చేసే క్రమంలో ప్రముఖ సంస్థ టీం లీజుతో ఎంఒయు కుదుర్చుకుంది. ఈ ప్రకారం ఆ సంస్థ విద్యార్థులకు మెరుగైన ఆన్లైన్ సేవలను అందించనుంది. అలాగే ప్రత్యేక మొబైల్ యాప్ రూపకల్పన, ఆన్లైన్లో స్టడీ మెటీరియల్ అందుబాటులోనికి తీసుకురానుంది. విద్యార్థులకు ప్రత్యేకంగా కాల్ సెంటర్ను కూడా ఏర్పాటు చేయనున్నారు. న్యూఢిల్లీలోని డెబ్ ఆదేశాల మేరకు వారు సూచించిన విధంగా యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం ఆన్లైన్ సేవలను విస్తృతం చేస్తుంది. ఈ సందర్భంగా టీం లీజు సంస్థ సీనియర్ మేనేజర్ రోహిత్ నుంచి యూనివర్సిటీ వైస్ చాన ్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణలు ఎంఒయు పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే క్రమంలో ఇటువంటి కార్యక్రమాలను, ఎంవోయులను యూనివర్సిటీ నిరంతరం చేపడుతుందన్నారు. ఈ సందర్భంలో రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార ప్రొఫెసర్ బండి కరుణ, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు, ర్యాంకింగ్ విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ నాగకిషోర్, యూనవర్సిటీ ఇంజనీర్ కుమార్రాజు తదితరులు.



ఎంఒయు పత్రాలు మార్చుకుంటున్న టీం లీజు సీనియర్ మేనేజర్ రోహిత్, ఎఎన్యు విసి రాజశేఖర్ తదితరులు

# ఎన్టీఆర్కు భారతరత్న తేవడంలో విఫలమైన చంద్రబాబును ప్రశ్నించలేదెందుకు?

## మాజీ మంత్రి కొడాలి నాని

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కమ్మ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని సీనియర్ రాజకీయవేత్త, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు వ్యాఖ్యానించడం సరికాదని ఏపీ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కమ్మ సంఘాల వనసమారాధనల్లో వసంత నాగేశ్వరరావు మాట్లాడిన అంశాలుపై నాని స్పందించారు. వసంత మాట్లాడిన మాటలు ఆక్షేపణీయమన్నారు. ఎన్టీఆర్ను ఒక్క కమ్మ సామాజిక వర్గానికి పరిమితం చేయడం సరికాదన్నారు. ఎన్టీఆర్కు భారతరత్న తీసుకుని రావడంలో విఫలమైన చంద్రబాబును ఎవ్వరు ఎందుకు నిలదీయరన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పదవులు కేటాయించదాల్సి ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వంలో మైనార్టీలు, ఎస్టీలకు మంత్రివర్గంలో అవకాశాలు కల్పించలేదన్నారు. కమ్మ సామాజిక వర్గం అన్ని రంగాల్లో ముందంజన ఉందన్నారు. ప్రభుత్వం కమ్మనేతలకు ప్రాధాన్యతను ఇస్తునే ఉందన్నారు. మంత్రి వర్గ విస్తరణలో కొన్ని వర్గాలకు అవకాశం కల్పించాల్సిన సందర్భంలో కొన్ని వర్గాలకు మంత్రి పదవులు రాలేదన్నారు. అయినప్పటికి ఆయా వర్గాల వారికి సీఎం జగన్ కేబినేట్ హోదా కల్పించిన అంశాన్ని గమనించాలన్నారు.



# పర్వత హారతుల పళ్లెంలు నిత్యాన్న ప్రసాదానికి విరాళాలు



పర్వత హారతి దీపాలను అందిస్తున్న గుణుపాటి శ్రీధర్ఉమాదేవి

**శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళ హస్తీశ్వ రాలయానికి భక్తుల నుంచి విరాళాలకు విశేష స్పందన వస్తుంది. ఈ నేపధ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాదానికి స్వామి అమ్మవార్ల సేవలో హారతులకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. అంతేకాక ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో వచ్చిన అతిధులతో వ్యవహారిస్తున్న తీరు విరాళాలు వెల్లువ అందుతుంది. ఈ నేపధ్యంలో మంగళవారం ఆలయానికి ఓ దాత రూ.2.21లక్షల విలువ గల108 వెండి దీపాల పర్వత హారతిని విరాళంగా అందించారు. మాస శివరాత్రి సందర్భంగా గుణుపాటి శ్రీధర్ ఉమాదేవిలు వెండి దీపాలను అందించారు. కాగా నిత్యాన్న పథకానికి విశాఖపట్టణానికి చెందిన గంప హరి కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకొని నిత్యాన్న ప్రసాదంలో భోజనం చేసారు. భక్తులకు అందిస్తున్న సేవలో సంతృప్తి చెంది రూ.1,08,888 విరాళాన్ని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ద్వారా ఆలయానికి అందించారు.

# అండర్-19 క్రికెట్ క్రీడాకారిణీ షబ్నంను ఘనంగా సన్మానించిన ఐ.హెచ్.ఫారుఖీ




**అల్లిపురం (విశాఖపట్నం), నవంబర్ 22, ప్రభాతవార్త** విశాఖ మర్రిపాలెంకు చెందిన మహమ్మద్ షబ్నం అంతర్జాతీయ అండర్-19 క్రికెట్ టీంలో సెలెక్ట అయిన సందర్భంగా రాష్ట్ర మైనారిటీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫారుఖీ కార్యాలయంలో ఫారుఖీ యువసేన టీమ్ విశాఖ తరపున రాష్ట్ర మైనారిటి శాఖ ప్రధాన కార్యదర్శి ఫారుఖీ పాల్గొని మాట్లాడుతూ షబ్బమ్ క్రీడల్లో రాణించిన మాత్ర దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడాకారిణి షబ్నం మాట్లాడుతూ తనను సన్మానించిన ఐహెచ్ ఫారుఖీకి షబ్నం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా వీడియో కాల్ ద్వారా షబ్నంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపధ్యంలో షబ్నం మాట్లాడుతూ భారతదేశానికి మంచి పేరు తీసుకువస్తానని అన్నారు.

# తెలంగాణలో కష్టాల్లో విద్యుత్ డిస్కంలు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏటా నష్టాలు పెరుగుతున్నాయి. గత యేడాది నాటికి నష్టం 66 శాతం పెరిగి 50,281 కోట్ల రూపాయలకు చేరాయి. అయితే విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన 16 జన్కోలు మాత్రం గత ఏడాది 2,700 కోట్ల రూపాయల చొప్పున లాభాలు నమోదు చేశాయి. దేశ వ్యాప్తంగా 68 డిస్కంలు, 23 పవర్ జనరేషన్ యుటిలిటీలు, 22 పవర్ ట్రాన్స్మిషన్ యుటిలిటీలు, 4 పవర్ ట్రేడింగ్ యుటిలిటీలతో కూడిన విద్యుత్ సంస్థలు పనిచేస్తున్నాయి. వీటిలో డిస్కంల పనితీరు రెండేళ్ల క్రితం 20.73 శాతం మేర ఉండగా, అది గత ఏడాది నాటికి 22.32 శాతానికి క్షీణించిందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజా నివేదిక వెల్లడించింది. డిస్కంల మొత్తం నష్టాలు రెండేళ్ల క్రితం 30,203 కోట్ల రూపాయలు ఉండగా, అవి గత ఏడాది నాటికి ఒక్క సంవత్సరంలోనే 20 వేల కోట్ల రూపాయలు పెరిగి 50,281 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. డిస్కంల పునరుద్ధరణ పథకం అయిన ఉదయ్ స్కీమ్ కింద రెగ్యులేటరీ ఆదాయం, రెవెన్యూ గ్రాంట్ మినహా అందుకున్న టారిఫ్ సబ్సిడీపై మొత్తం నష్టాలు ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

ఈ నేపధ్యంలో డిస్కంల మొత్తం నష్టం 63,949 కోట్ల రూపాయల నుండి 88,500 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ డిస్కమ్ల కార్యాచరణ, ఆర్థిక పటిష్టత కల్పించే లక్ష్యంతో ఇప్పటికే కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ డిస్కమ్ అస్యూరెన్స్ యోజన (ఉదయ్) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద వడ్డీ భారం, విద్యుత్ ఖర్చు, పంపిణీ రంగంలో విద్యుత్ నష్టాలను తగ్గించడం, విద్యుత్ పంపిణీ సంస్థల సామర్థ్యాన్ని మెరుగు పరచడం ధ్యేయంగా కలిగి ఉన్నట్లు ఆ నివేదికలో వెల్లడించింది.

**రూ.50,281 కోట్లకు చేరిన నష్టాలు**
**గత యేడాది 66 శాతానికి పెరిగాయి**

కాగా డిస్కంలు విక్రయించే స్థూల శక్తి రెండేళ్ల క్రితం 10,24,309 మిలియన్ యూనిట్లు ఉండగా, గత ఏడాది ప్రాతిపదికన 1.88 శాతం క్షీణతను నమోదు చేసింది. టారిఫ్ సబ్సిడీ బిల్లుతో సహా విద్యుత్ విక్రయం ద్వారా వచ్చే ఆదాయం రెండేళ్ల క్రితం 6,43,881 కోట్ల రూపాయలు ఉండగా, గత ఏడాది నాటికి 6,32,543 కోట్ల రూపాయలకు తగ్గి 1.76 శాతం క్షీణించిందని నివేదికలో వివరించింది. ఇక డిస్కంలు బిల్లు చేసిన టారిఫ్ సబ్సిడీ 1,20,828 కోట్ల రూపాయల నుండి 1,32,416 కోట్ల రూపాయలకు పెరిగింది. మొత్తం ఆదాయంలో యుటిలిటీల ద్వారా బిల్ చేయబడిన టారిఫ్ సబ్సిడీ 16.52 శాతం నుండి 18.53 శాతానికి పెరుగుదల నమోదైంది. ఉదయ్ కింద రెగ్యులేటరీ ఆదాయం, రెవెన్యూ గ్రాంట్ను మినహాయించి టారిఫ్ సబ్సిడీపై తేడా అదే కాలంలో కిలోవాట్ పర్ హవర్ (కెడబ్ల్యుహెచ్)కి 0.50 పైసలు నుండి 0.71 పైసలకు చేరుకుంది. మరోపక్క డిస్కమ్ల ద్వారా తీసుకున్న మొత్తం రుణాలు 5,05,246 కోట్ల రూపాయల నుండి 5,86,104 కోట్ల రూపాయలకు పెరిగినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నివేదికలో పేర్కొంది.

# 'ధమాకా' నుంచి దుడు.. సాంగ్



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రాన్ని టివి విశ్వప్రసాద్ భారీగా నిర్మి స్తున్నారు. ఇప్పటికే విడుదలైన ధమాకా పాటలు, టీజర్ అద్భుతమైన స్పందనతో సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. తాజాగా ఈ చిత్రం నుంచి దుడు సాంగ్‌ను నవంబర్ 25న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. ఈసందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ లుక్ టెర్రిఫిక్‌గా ఉంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ప్రసన్నకుమార్ బెజవాడ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

# '18 పేజిస్' నుంచి 'నన్నయ్య రాసిన' లిరికల్ వీడియో...



జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటిం గ్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం '18 పేజిస్'.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈ చిత్రాన్ని బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఇదివరకే రిలీజైన ఈచిత్రం టీజర్ సినిమాపై మరిన్ని అంచాలను పెంచేసింది.. ఇటీ వలే కార్తికేయ2 సినిమాతో పాన్‌ఇండి యా హిట్ అందుకున్నారు. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ . ఈచిత్రం తర్వాత మళ్లీ ఇదే జంట ఈచిత్రంలో నటిస్తోంది.. ఈ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా ఈచిత్రం నుంచి నన్నయ్య రాసిన.. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ మంగళ వారం విడుదల చేశారు. ఏ కన్నుకు ఏ స్వప్నమో నే రెప్పలైనా తెలిపేనా..అంటూ సాగి ఆకట్టుకుం టోంది.. ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. కచ్చితంగా ఈపాట మెలొడీ హిట్ అవుతుంది.. పల్నాటి సూర్రప్రతాప్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు.

# టైటాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా 'దహిణి-మంత్రగత్తె'

నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ రాకేష్ టచ్ రివర్ తెరకెక్కించిన మరో విలక్షణ చిత్రం 'దహిణి- మంత్రగత్తె'.. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ వేదికలపై ఈసినిమా అద్భుతమైన స్పందనను , అవార్డులను రాబట్టుకుంటోంది.. తాజాగా రాజేష్ టచ్ రివర్ కీర్తి కిరీటంలో మరో వజ్రం వచ్చేసింది.. ఆస్ట్రేలియాలో జరిగిన టైటాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌మగా దహిణి-ది విచ్ అవార్డును దక్కించుకుంది.. ఈ అవార్డును సోమవారం సిడ్నీలోని ప్యాలెస్ చౌవెల్ సినిమాలో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో పసిఫిక్ బీచ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్ వేడుకల్లో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా నిలిచింది.. స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్ వేడుకల్లో బెస్ట్ ఫీచర్‌ఫిల్మ్‌గా నామినేట్ అయ్యింది.. దహిణి- మంత్రగత్తె మూవీ సోషల్ థ్రిల్లర్. భారతదేశం 17 రాష్ట్రాల అన్వేషణలో ఉన్న మంత్రగత్తె కథే ఈ సినిమా .ఇదొక క్రూరమైన వాస్తవి కత. అంతర్జాతీయంగా పలు ప్రశంసలను అందకుంటునన దర్శకుడు రాజేష్ టచ్ రివర్ మంత్రగత్తె అన్వేష అనే విలక్షణమైన కాన్సెప్ట్‌తో సినిమాను తెరకెక్కించారు.. దీంతో ఇండియా సహా పలు దేశాలను పీడిస్తున్న మానవ హక్కులకు సంబంధించిన ఆందోళనను ప్రస్తావించారు. లింగ బేధమైన హింసకు సంబంధించిన రూపాల్లో మంత్రగత్తె అన్వేషణ అనేది ఒకటి.. ఈసినిమాతో అసలు ఎవరూ బహిరంగంగా మాట్లాడని విషయాలను స్క్రీన్‌పై చూపించే ప్రయత్నంచేశారు. సినిమాను పూర్తిగా ఒరిస్సాలో మంత్రగత్తెల అన్వేషణ ఎక్కువగా ఉండే మయూర్ భంజ్ జిల్లాలోచిత్రీకరించారు. తన్నిష్ట చటర్జీ ఇందులో ప్రధానపాత్రలో నటించారు. జెడి చక్రవర్తి ఇప్పటి వరకు ఎపుడూచేయని ఓ వైవిధ్యమైన పాత్రనుపోషించటం విశేషం.. ఇంకా ఆషికీ హుస్సేన్, బద్రూల్ ఇస్లామ్, అంగనా రాయన, రిజ్జు బజాజ్, జగన్నాథ్ సేత్, శ్రుతీ జయన్, దిలీఆప్ దాస్ వంటి వెర్సటైల్ ఆర్టిస్టులు సైతం ఇందులో కీలకపాత్రల్లో నటించి మెప్పించారు. ఓరియన్ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి , సన్‌టచ్‌ప్రొడక్షన్స్ బ్యానర్లపై పద్మశ్రీ అవార్డుగ్రహీత, మానవతా నాయకురాలు సునీత కృష్ణన్, ప్రదీప్ నారాయణ్‌తోకలిసి ఈచిత్రాన్ని నిర్మించారు.




# 'గాలోడు' సక్సెస్‌ను ముందే ఊహించా: రాజశేఖరరెడ్డి

సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన పక్కా మాస్ ఎంటర్‌టైనర్ గాలోడు.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటించిది. ఈచిత్రానికి రాజశేఖరరెడ్డి పులిచర్ల దర్శకత్వంవహించారు. ఈచిత్రం ఈనెల 18న థియేటర్లలో విడుదలై సూపర్‌హిట్ టాక్ అందుకుంది. ఈసందర్భంగా దర్శకుడు రాజశేఖరరెడ్డి మీడియాతో మాట్లాడారు.. గాలోడు మంచి కమర్షియల్ కంటెంట్ కావటం తో ఈ విజయాన్నిముందే నేను ఊహించానని అన్నారు. తాను ఇది వరకు కమర్షియల్ డైరెక్టర్ల వద్ద పని చేశానని, తాను చేసిన చిత్రాలన్నీ కూడ దాదాపుగా హిట్ అయ్యాయన్నారు. అందుకే ఈసినిమా మీద ముందు నుంచి నమ్మకంగానే ఉన్నానన్నారు. తాను ముందు డైలాగ్ రైటర్‌గా పనిచేశానని, కాబట్టి కథలో ఎక్కడైనా స్లోగా అన్పిస్తే డైలాగ్స్ తో మ్యానేజ్ చేశానని, అది చాలా ప్లస్ అయ్యిం దన్నారు. నేను ఎక్కువగా ఘోస్ట్ రైటర్‌గానే పనిచేశానన్నారు.. కానీ ఎప్పటికైనా సక్సెస్ అవు తాను అనే నమ్మకంతోనే ఉన్నానన్నారు. తన వద్ద బౌండ్ స్క్రిప్టులున్నాయని, అవి సుధీర్‌గారికి సూట్ అవుతాయి కాబట్టే ఆయనతో సినిమాలు చేశానన్నారు.ఇపుడు గజ్జల గుర్రం అనేది కథగానే ఉందని, అందుకే కాస్త లేట్ అవుతుందన్నారు. ఎంత కొత్తదనంతో సినిమాలు వస్తున్నా కూడ అందులో ఎంటర్‌టైన్‌మెంట్ ఉండాల్సిందే అన్నారు. కంటెంట్ లేకుండా ఎంత బడ్జెట్ పెట్టినా కూడ వృధానే అన్నారు. అందుకే ఒక కమర్షియల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకోవాలని ఉందన్నారు. గాలోడు సినిమాకు మంచి ప్రశంసలు , విమర్శలు వచ్చాయని, వాటిని సరిదిద్దుకుంటానన్నారు.








# 'మెగాస్టార్' మూవీ సెట్‌లో 'పవర్‌స్టార్'


మెగాస్టార్ చిరంజీవి క్రేజీ ప్రాజెక్టు 'వాల్తేరు వీరయ్య' ..బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం సెట్‌లోకి ప్రత్యేక అతిఆతిథి విచ్చేశారు. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తన హరిహర వీరమల్లు చిత్ర దర్శకుడు క్రిష్, నిర్మాత ఏఎం రత్నంతో కలిసి హైదరాబాద్‌లోని సెట్స్‌ను సందర్శించారు. బుధవారం అధికారికంగా విడుదల కానున్న బాస్ పార్టీ పాటను చూసి పవన్‌కల్యాణ్ ఆనందించారు. దర్శకుడు కొల్లి బాబ్జీ ఈ మెగా మూమెంట్‌పై గొప్ప సంతోషం వ్యక్తం చేశారు. 'ఇది ఎప్పటికీ గుర్తుపెట్టుకునే గొప్ప క్షణం.. మా మోస్ట్ ఫేవరేట్ పర్సన్స్ మెగాస్టార్ చిరంజీవిగారు, పవన్‌కల్యాణ్‌గారు పక్కనే ఉన్నాను.. కల్యాణ్‌గారు బాస్ పార్టీ.. పాటను చూశారు.. కల్యాణ్‌గారికి చాలా నచ్చింది.. ఆయన గొప్ప పాజిటివ్ పర్సన్.. ఎన్నేళ్లు గడిచినా అదే ప్రేమ, వాత్సల్యం..' అని బాబీ ట్వీట్ చేశారు. ఈసందర్భంగా పవన్‌కల్యాణ్ షూటింగ్ స్పాట్‌కు వెళ్లి పాటను చూస్తున్న ఫొటోలను బాబీ షేర్ చేశారు. మంగళవారం విడుదలైన ఈ పాట ప్రోమోకు మంచి స్పందన లభించింది.. దేవిశ్రీ ప్రసాద్ చేసిన మాస్ నంబర్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. బాస్ పార్టీలో చిరంజీవి సరసన ఊర్వశి రౌతేలా సందడి చేయబోతోంది. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

**త్రిగున్, మేఘా ఆకాష్ హీరోహీరోయిన్లుగా శ్రీకాంత్ సిద్ధం దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ప్రేమదేశం'.. శ్రీ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శిరీష సిద్ధం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. మణిశర్మ సంగీతంలో రూపొందిన పాటలకు మంచి మార్కులు పడ్డాయి. డిసెంబర్ 2న ఈచిత్రం గ్రాండ్ రిలీజ్ కానుంది.. ఈ నేపథ్యంలో ఈచిత్రంలో ప్రాముఖ్యమైన పాత్రలో కన్పించనున్న సీనియర్ హీరోయిన్ మధుబాల మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.**

## అదే నాకు ప్లస్..



నేను ఇదివరకు చాలా వరకు తల్లిపాత్రలు చేశాను. ఇపుడు హీరోయిన్‌గా చేయలేను కాబట్టి తల్లిపాత్రలు వస్తాయి.. ఆ పాత్రను నా కోసమే రాశానని దర్శకుడు అన్నారు. నేను ముందు నో చెప్పాను.. కానీ పదేపదే నన్ను కలవాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు.. ఇన్ని సార్లు ప్రయత్నాలు చేస్తున్నారు కదా.. నేను చేయాలని ఫిక్స్ అయ్యా.. తల్లీ కొడుకల రిలేషన్ చాలా చక్కగా చూపించారు. ప్రేమ దేశం అనేటైటిల్ నాకు చాలా నచ్చింది.. ఈసినిమా లోని మ్యూజిక్ కూడ అద్భుతంగా ఉంటుంది. ఇండస్ట్రీలో ఎపుడూ పోటీ తత్వం ఉంటుంది.. హీరోయిన్‌గా చేసినపుడు అంతే ఇపుడు కూడ అంతే. .కానీ దాన్ని నేను కాంపిటీషన్‌లా ఎపుడూచూడను.. మనకు ఏపాత్ర దాసి ఉంటే.. ఆ పాత్రలు వస్తాయి.. సుహాసిని, చారు హాసన్ ఇలా అందరూ కలిసి ఓ వెబ్ సిరీస్ చేశారు. అలా మాకు కూడ ఫ్యామిలీ అంతా కలిసి నటించాలని ఉంది.. కానీ సరైన కథ దొరకాలి.. అయతే ఈ ప్రాజెక్టును మాత్రం మేం నిర్మించం కేవలం నటించాలని మాత్రమే ఉంది.. ప్రేమ దేశం సినిమా లో నేను కూడ ఒక హీరోయిన్‌లాంటి పాత్రలోనే కన్పిస్తాను.. నా పాత్ర కామెడీ యాంగిల్‌లో ఉండదు.. కానీ తమిళ్‌లో నేను స్వీట్ కార్న్ కాఫీ అనే వెబ్‌సిరీస్‌లో ఫుల్ కామెడీ రోల్ చేశాను. నేను మామూలుగానే సరదాగా ఉంటాను. ఆ వెబ్‌సిరీస్ చూశాక.. అందరూ నా కామెడీ టైమింగ్ బాగుందని అన్నారు. నాకు ఫుల్ లెంగ్త్ కామెడీ రోల్ చేయాలని ఉంది.. త్రిగుణ్ నాకు ఆదిత్ లానే తెలుసు.. ఫస్ట్‌సీన్ అతనితోనే ఉంది. కొత్త దర్శకుడు కొత్త కళా ఎలా కలిసి పోవాలని అనుకుంటూ ఉన్నానను.. ఆదిత్ పెర్ఫామెన్స చూసి నాకు కాన్ఫిడెన్స్ వచ్చింది. ఎంతో సహజంగా నటించేశాడు.. మేఘా అయితే స్వీట్,, యాక్టివ్ పర్సన్.. తెలుగు, హిందీచాలా దగ్గరగా ఉన్నట్టు అన్పిస్తోంది.. తమిళ్, మిగతా భాషల్లో కాస్త డిఫరెంట్ అన్పిస్తుంది.. తెలుగులో అయితే దర్శకులతో చర్చించే అవకాశం ఉంటుంది.. తెలుగు భాష నాకు అంతగా తెలియకపోయినా మిగతా భాషల్లో నటించిన దానికంటే బాగా పెర్ఫామెన్స్ చేసినట్టుగా అన్పిస్తుంది.. నేను దేవాజు అనే ద్విభాషా చిత్రంలో నటిస్తున్నాను.తమిళ్ దేవాజులో కంటే తెలుగు దేవావులోనే చక్కగా చేసినట్టు అన్పిస్తోంది. నా కెరీర్ ప్రారంభంలో ఈ భాషలోనేచేయాలి.. ఆ భాషలోనే చేయాలని అనుకోలేదు.. అన్ని భాషల్లో సినిమాలు చేశాను.. ఈ మధ్యే నేను ఒక తెలుగు సినిమాను పూర్తిచేశాను.. గేమ్ ఆన్ అనే చిత్రం అద్భుతమైన కథతో రాబోతోంది.. ఇపుడు తెలుగులో పనిచేస్తేనే. ఎక్కువ రీచ్ వస్తుంది.. అందుకే నేను తెలుగు సినిమాలపై ఫోకస్ పెట్టాను. రోజా, జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు, అన్నయ్య, యోధ ఇలా కొన్ని చిత్రాల్లో నాకు మంచి పేరు వచ్చింది. ఇవన్నీ నాకు నచ్చిన చిత్రాలే. గోవింద, హత్కడి అనే సినిమాల పెద్దగా ఆడకపోయినా కూడ అవి నాకు ఇష్టం.. ఆసినిమాల్లో నేను ఎక్కువగా కామెడీ రోల్స్‌చేశాను. ప్రస్తుతం నన్ను ఎవ్వరూ కూడ ముంబై అమ్మాయిగా చూడటం లేదు. రకుల్‌ప్రీత్ వంటి హీరోయిన్లు ఇక్కడకు వచ్చి తెలుగు నేర్చుకున్నారు. ఏ భాషలో సినిమా చేస్తే ఆ భాషకు చెందిన అమ్మాయిగా కన్పించేందుకు ప్రయత్నిస్తాను.. నేను అయితే ఎక్కువగా నార్త్ ఇండియన్‌లా కన్పించను.. సౌత్ ఇండియన్‌లా కన్పించను .అదే నాకు ప్లస్.. నేను ప్రస్తుతం హిందీలో కర్తమ్ హుక్తమ్ అనే సినిమాను సోనమ్ షాతో కలిసి చేస్తున్నాను. మరో సినిమా షూటింగ్ దశలో ఉంది.. జీ5లో ఓ వెబ్‌సిరీస్ చేస్తున్నాను. వివేక్ వర్మ దర్శకత్వంలో మరో సినిమాను చేస్తున్నాను. ఈ మధ్యే 'కలిబలి' అనే సినిమా వచ్చింది.




**నాకు కామెడీ రోల్స్ అంటే ఇష్టం.. నా వద్దకు వచ్చిన వాటిల్లో నచ్చిన కథలను మాత్రమే ఎంచుకుంటాను. నెగెటివ్ రోల్ అయినా కామెడీ రోల్ అయినా నేను చేసేందుకు రెడీ ..**

# 'ఇంటింటి రామాయణం'

తెలుగు ఓటిటి ఆహా..లో ఇంటింటి రామాయణం అనే చిత్రం రాబోతోంది.. ఇందులో నరేష్, రాహుల్ రామకృష్ణ, నవ్యస్వామి, గంగవ్వ, బిత్తిరి సత్తి నటించారు.. సురేష్ నాగెడ్ల ఈచిత్రాన్నితెరకెక్కించారు.. డీజే టిల్లు, భీమ్లానాయక్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమా ద్వారా ఓటిటిలోకి ప్రవేశించనుంది.. మధ్యతరగతి కుటుంబాల్లో సహజంగా జరిగే సంఘటనల నేపథ్యంలో ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. కరీంనగర్ ప్రాంతంలో నివసించే రాములు (నరేష్) కుటుంబం ఓ సమస్యల్లో చిక్కుకుంటుంది.. దీంతో కుటుంబ సభ్యు ల్లోనే ఒకరిపై మరొకరు అనుమానాలు పుట్టుకొస్తాయి.. వారిలో దాగి ఉన్న అసలు రూపాలన్నీ బయటకు వస్తాయి. త్వర లోనే ఈచిత్రం ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. నవం బర్21న ఈసినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఓటిటిలో ఇలా తొలిసారిగా ఎంట్రీ ఇస్తుం డటంపై సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, ఈసినిమాలో ఎంతో మంది మంచి నటులున్నారని అన్నారు. ఎంతో గొప్ప టీం పనిచేసిందన్నారు. ప్రతిఒక్కరూ ఈసినిమాబాగా రావాలని కష్టపడ్డారన్నారు. ఆహాలో రాబోతున్న మా చిత్రం అందరికీ ఎల్లపుడూ గుర్తుండిపోయేలా ఉంటుందన్నారు. మానవ బంధాలు, సంబం ధాలు జీవిత గుణపాఠాలు ఇలా అన్నింటినీ చిత్రంలో చూపించామన్నారు.. అంతా మనకు తెలిసిన ప్రపంచంలా ఉంటుందన్నారు. కానీ కొత్తగా ఉంటుందన్నారు.



# ఎన్‌సి 22 ప్రీలుక్ రిలీజ్



అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో తెలుగు,తమిళ ద్విభాషా చిత్రం రెండు నెలల క్రితమే సెట్స్‌పైకి వెళ్లింది.. ఎన్‌సి 22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత భారీ చిత్రాల్లో ఎన్‌సి 22 ప్రాజెక్టు ఒకటి.. మంచి తారాగణం, అద్భుతమైన సాంకేతిక విభాగం ప్రకటనలతో ఈచిత్రం భారీ బజ్‌ను క్రియేట్ చేసింది.. ఇపుడు మేకర్స్ స్టన్నింగ్ ప్రీలుక్‌తో అభిమానులు, సినీ ప్రేమికులను సర్‌ప్రైజ్ చేశారు. ప్రీలుక్‌లో నాగచైతన్య పోలీసు అవతార్‌లో ఫెరోషియస్ లుక్‌లో కన్పించారు. నాగచైతన్య తోటి అధికారులు చేతుల్లో లాక్ చేయ బడినట్టు తెలుస్తోంది. అతని ఆవేశాన్ని అదుపు చేయటానికి తుపాకీలను కూడ గురిపెట్టటం చూడవచ్చు. ఈ ఇంటెన్స్‌లుక్, ఫస్ట్‌లుక్‌పై అంచనాలను పెంచేసింది.. ఫస్ట్‌లుక్ ఈనెల 23న ఉదయం 10.18 గంటలకు చైతన్య పుట్టినరోజుసర్‌ప్రైజ్‌గా విడుదల కానుంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి దిగ్గజ తండ్రీకొడుకులు సంగీత ద్వయం ఇళయరాజా, యువన్‌శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. వి.పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.

# 'మీట్ క్యూట్' ప్రీస్ట్రీమింగ్ సెలబ్రేషన్స్



నాచురల్ స్టారన నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి త్రిపురనేని నిర్మిస్తున్న ఎంథాలజీ 'మీట్ క్యూట్'.. నాని సోదరి దీప్తి గంటా ఈచిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. సత్యరాజ్, రోహిణి, ఆదాశర్మ, వర్ష బొల్లమ్మ, ఆకాంక్షిసింగ్, రుహాని శర్మ, సంచిత పూనాచా, అశ్విన్‌కుమార్, శివ కందుకరి, దీక్షిత్‌శెట్టి, గోవింద్ పద్మ, సూర్య, రాజా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈనెల 25న సోనీలివ్‌లోస్ట్రీమింగ్ కానుంది.. ఈనేపథ్యంలో ప్రీస్ట్రీమింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరో నాని మాట్లాడుతూ, మీట్ క్యూట్ చాలా క్యూట్ ఎంథాలజీ అన్నారు. అందరూ చాలా ఎంజాయ్ చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇందులో అయిదు కథలు ఉన్నాయన్నారు. సందేశంలా కాకుండా చాలా చిన్న విషయాలను చాలా సెటిల్డ్‌గా అందంగా ప్రజెంట్ చేసే కథ అన్నారు. ఈ కథలో చాలా బ్యూటిఫుల్ మూమెంట్స్ ఉన్నాయ

# సందడిగా 'బేబీ' టీజర్ రిలీజ్ ఈవెంట్

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'బేబీ'.. ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్కేఎన్, దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సాయి రాకేష్ దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈసినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశ్శారు. ప్రముఖ దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్, వశిష్ట, వెంకటేష్‌మహా, విఐ ఆనంద్‌పాల్గొన్నారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, మంచిసినిమా చేయాలనే ప్యాషన్ ఉన్న టీం అంతా కలిస్తే ఎలాంటి అవుట్ పుట్ వస్తుందో బేబీ సినిమా టీజర్ చూపించిందన్నారు. ఆటోల వెనుక ప్రేమ గురించి మంచి మంచి కొటేషన్స్ రాస్తుంటారు. ఆ భాషలో తప్పులున్నా, భావం చాలా బాగుంటు ంది. అలాంటివి ఈ సినిమా టీజర్‌లో వాల్ మీద పెట్టారు. ఐడియా చాలా బాగుంద న్నారు. ఆనంద్ కెరీర్‌లో బేబీ మంచి సినిమాగా నిలిచిపోతుందన్నారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, ప్రేక్షకులకు నచ్చేలా ఈ కథ ఉంటుందన్నారు. ఆనంద్, విరాజ్ ఇద్దరి నటన ఆకట్టుకుంటుందన్నారు ఈసినిమా మేం చూసుకున్నాక చాలా సంతృప్తిగా అన్పిం చిందన్నారు. బడ్జెట్‌కు రాజీపడకుండా క్వాలిటీగా సినిమాను చేశామన్నారు. మనపై వచ్చే విమర్శలే గొప్ప చిత్రాలు చేసే స్ఫూర్తినిస్తాయన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్కేఎన్, హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి, హీరో విరాజ్ అశ్విన్,తదితరులు మాట్లాడారు.



# ఈ నొప్పులతో జాగ్రత్త !



సాధారణంగా మహిళల్లో నెలసరి సమయంలో పొత్తికడుపులో నొప్పి వస్తూ ఉంటుంది. కేవలం పిరియడ్స్ అప్పుడే కాకుండా మరికొన్ని సందర్భాల్లో కూడా కడుపునొప్పి రావడం మనం గమనిస్తూనే ఉంటాం. దీనికి సరైన కారణమేంటో చాలామందికి తెలియకపోవచ్చు. పైగా ఇది చిన్ని సమస్యే కదా అని దాన్ని అశ్రద్ధ చేయడం లేదా ఇంటి చిట్కాలు పాటించడం.. అదీ కాదంటే మాత్రలు వేసుకోవడం.. ఇలా దాన్నుంచి ఏదోలాగా ఉపశమనం పొందుతుంటాం. అయితే ఇలా చేసే ముందు నొప్పి వస్తున్న విధానాన్ని బట్టి అది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు సూచనో తెలుసుకోవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా నొప్పిని గుర్తించి, దాన్ని వైద్యులకు వివరించి సరైన చికిత్స పొందే అవకాశం కూడా ఉంటుంది.

**ఇన్ఫెక్షన్ కావచ్చు....** మూత్రనాళంలో మొదలై పొత్తికడుపు వరకు నొప్పి చేరుకొంటే దాన్ని మూత్రనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లకు సూచనగా భావించాలి. కడుపు నొప్పితో పాటు యూరిన్‌కి వెళ్లేటప్పుడు మంట, నొప్పి కూడా యూరిన్ ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు సాధారణంగా కనిపించే లక్షణాలు, కొన్ని సందర్భాల్లో మూత్రంతో పాటు రక్తం కూడా పడే అవకాశాలుంటాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. ఇన్ఫెక్షన్ ప్రభావం కిడ్నీల వరకు వ్యాపిస్తుంది. అప్పుడప్పుడూ మూత్ర వ్యవస్థలో కణితులు ఏర్పడటం వల్ల కూడా ఇలా నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇలా మూత్రనాళం నుంచి పొత్తికడుపు వరకు నొప్పి వస్తున్నట్లయితే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించడం మంచిది. మూత్రపరీక్ష చేయడం ద్వారా వైద్యులు మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్ ఉందో లేదో తెలుసుకొని ఆ తర్వాత చికిత్స చేయడం ప్రారంభిస్తారు. అంతేకానీ.. చిన్న సమస్యే కదా అని వదిలేస్తే అది క్రమంగా ప్రాణాల మీదకు వచ్చే అవకాశమూ లేకపోలేదు.

**పొత్తికడుపు మధ్యభాగంలో...** కొంతమంది మహిళల్లో పొత్తికడుపు మధ్య భాగంలో తరచూ నొప్పి వస్తున్నట్లుగా అనిపిస్తుంది. దీనికి గర్భాశయం, ఫెలోపియన్ ట్యూబ్స్,



అండాశయాల్లో ఏదో ఒకదానిలో నొప్పి వస్తున్నట్లు భావించాలి. ఇది మహిళల్లో ప్రత్యుత్పత్తి వ్యవస్థకు సంబంధించి ఎండో మెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్, అండాశయాల్లో సిస్టులు.. వంటి ఆరోగ్య సమస్యలకు సూచనగా భావించాలి. వీటిని నిర్లక్ష్యం చేస్తే.. గర్భస్రావం జరగడం లేదా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ (ఫెలోపియన్ ట్యూబ్స్‌లో బిడ్డ పెరగడం) వంటి క్లిష్టమైన సమస్యలు ఎదురుకావచ్చు. కాబట్టి పొత్తికడుపు మధ్య భాగంలో తరచూ నొప్పి వస్తుంటే వైద్యులను సంప్రదించడం మంచిది.

**బొడ్డు దగ్గర మొదలై...** కొన్ని సందర్భాల్లో కడుపు నొప్పి బొడ్డు దగ్గర మొదలై ఛాతీ వరకు పాకుతుంది. దాంతో పాటు కడుపులో మండుతున్నట్లుగానూ అనిపిస్తే అది పెప్టిక్ అల్సర్‌కి సూచనగా భావించవచ్చు. ముఖ్యంగా ఇది రాత్రివేళల్లో ఇబ్బంది పెడుతూ ఉంటుంది. దీనితో పాటు ఒక్కసారిగా బరువు తగ్గడం, ఆహారం జీర్ణం కాకపోవడం, వాంతులవడం, ఛాతీ నొప్పి వంటి ఇతర లక్షణాలు కూడా కనిపిస్తాయి.

**కడుపు ఉబ్బరంతో పాటు..** కడుపు ఉబ్బినట్లుగా అనిపించడంతో పాటు ఎక్కువ నొప్పి వస్తే.. అది ఉదర సంబంధిత క్యాన్సర్లకు సూచన కావచ్చు. కాబట్టి సత్వరమే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

**కంటిభాగంలో...** కొంతమంది స్త్రీలలో కంటిభాగంలో చాలా తక్కువ స్థాయిలో నొప్పి వస్తూ ఉంటుంది. నొప్పి తీవ్రత తక్కువగా ఉంది కదా అనే ఉద్దేశంతో చాలామంది దీన్ని పెద్దగా పట్టించుకోరు. కానీ ఆరు నెలలకు మించి ఈ నొప్పిని భరిస్తున్నట్లయితే.. దాన్ని పెల్విక్ కంజెషన్ సింద్రోమ్‌కి సూచనగా భావించాలి. దీనిని సత్వరమే చికిత్స తీసుకోవడం తప్పనిసరి. కాబట్టి నొప్పి తీవ్రస్థాయికి చేరుకోకముందే వైద్యులను సంప్రదించడం ఉత్తమం. ❑

# బరువు తగ్గించే పియర్ !



◗. వేగంగా బరువు తగ్గాలా? రోజువారీ ఆహారంలో పియర్‌ని చేర్చుకోమంటున్నారు నిపుణులు. దీనిలో పీచు ఎక్కువ. తిన్నాక చాలాసేపు ఆకలనిపించదు. కెలోరీలూ తక్కువే. పండులో నీటిశాతం ఎక్కువుండటంతో జీర్ణక్రియను మెరుగుపరచి బరువు తగ్గడంలో సాయపడుతుంది.

◗. దీనిలోని గుణాలు మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. విటమిన్ సి, కె ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. మధుమేహం, గుండెజబ్బులనూ దరి చేరనివ్వవు. ఐరన్, కాపర్ గుణాలెక్కువ. తరచూ తీసుకుంటే అనీమియాను రానివ్వదు. తరచూ నీరసపడుతున్నా, అలసిపోతున్నా దీన్ని రోజూ తీసుకోండి. ఫలితం త్వరగా కనిపిస్తుంది.

◗ .చర్మం, కురుల ఆరోగ్యానికి విటమిన్ ఎ తప్పనిసరి. ఇది ఈ పండులో సమృద్ధిగా లభిస్తుంది. దీనిలోని జీక్సాంథిన్, లుటీన్ ముడతలు, మచ్చలను దూరంచేసి చర్మం యవ్వనంగా ఉండేలా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. కాపర్, కాల్షియం, ఫాస్పరస్, మాంగనీరస్, మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి సాయ పడతాయి. ఆస్టియోపోరోసిస్ ఉన్న వారు దీన్ని రోజూ తీసుకుంటే సమస్య నుంచి త్వరగా బయట పడొచ్చు.

◗ విటమిన్ సి, ఎలు గాయాలను త్వరగా మాన్పడమే కాదు.. రోగనిరోధకతనూ పెంచుతాయి. పిల్లల్లో తరచూ జలుబు, ఆరుగుదల లేకపోవడం వంటివి కనిపిస్తే ఈ పండుని ఇవ్వండి. సమస్యలు దూరమవుతాయి. దీనిలోని ఫ్లావనాయిడ్లు, సినమిక్ ఆసిడ్లు క్యాన్సర్‌ని దరి చేరనివ్వవు. యాంథోసియానిన్ టైప్2 మధుమేహాన్ని అడ్డుకుంటుంది. ❑

# తనలాంటి వికలాంగులను నడిపిస్తోంది!



పోలియో వల్ల తాను పడిన బాధలు ఇతరులు పడకూడదనుకుందామె. ఒక ట్రస్ట్ ఆరంభించింది. ఆ మార్గంలో వారిని నడిపించడమే కాదు, ఆ దారి తన వృద్ధికి దారితీసి అపూర్వ ఆత్మవిశ్వాసాన్ని నింపింది. సేవాపథంలో సంతృప్తి పొందుతూ మరెందరికో మార్గగామి నిలిచింది మధుమైఖురీ.

అందాకా ఆడుతూపాడుతూ తిరుగుతున్న చిన్నారి మధుకు పన్నెండేళ్ల వయసులో రెండు కాళ్లకూ ఒక చేతికీ పోలియో వచ్చింది. ఆ బాధను దిగమింగడం ఒక ఎత్తయితే సాటివారు చూపించే సానుభూతి మరీ దుర్భరమనిపించేది. స్వతంత్రంగా నిలబడి, ఈ జాలికబుర్లు వినిపించనంత ఎత్తుకు ఎదగాలి అనుకుంది. దాన్ని సాకారం చేసుకుంది. ఉత్తరాంచల్ గ్రామీణ బ్యాంకులో ఉన్నతాధికారిగా పదవీ విరమణ చేసిన మదుమైఖురీ.

'నా వైకల్యం నాకెన్నో అవకాశాలను కల్పించినట్లయింది. నేనెం చేయొచ్చు, చేయాలి అనుకున్నాను. ఘర్వాల్‌కు చెందిన క్రియాశీలి మోహన్ జాగుడి నాకు ఆదర్శం. ఆమె ప్రభావంతో 1997లో గోకుల్ సంస్థను ఆరంభించాను. ఈ పాతికేళ్లలో పదివేలమంది వికలాంగులకు సాయం చేయగలిగాను. సంస్థ నెలకొల్పి మూడేళ్లయిన సందర్భంగా 2000 సంవత్సరంలో భారీ ఎత్తున మెడికల్ క్యాంప్ నిర్వహించాం. 800 మందికి మూడు చక్రాల సైకిళ్లు, వీల్‌చెయిర్లు, ఊతకర్రలు ఇచ్చాం. 2007లో ఆరంభించిన ఫిజియోథెరపీ సెంటర్‌లో 4 వేల మందికి పైగా లబ్ధి పొందుతున్నారు. 2010లో మొదలైన కృత్రిమ అవయవాలను అమర్చే ప్రోస్థెసిస్ సెంటర్‌లో 502 మంది లబ్ధి పొందారు.

**రామాయణం సూర్ఫి...**

నా చిన్నతనంలో అమ్మ రోజూ నాన్నమ్మకు రామాయణం చదివి వినిపించేది. రాముడి దుఃఖవర్ణన విన్నప్పుడు నా శారీరక బాధ చాలా చిన్నదనిపించింది. పోలియో వ్యాధి నుంచి ఎలా నెట్టుకురావాలని అమ్మానాన్నల్ని అడిగాను. వాళ్లకీ ఏం చెప్పాలో తోచలేదు. అయితే కొన్నేళ్ల తర్వాత ఎడమచేతికి సర్జరీ చేశారు. నేనున్న స్థితిలో పెళ్లి వద్దనిపించింది. అమ్మానాన్నా నా నిర్ణయాన్ని గౌరవించి ఒత్తిడి చేయలేదు. నేను ఒంటరిగా ఉన్నా ఎందరో వికలాంగులకు పెళ్లిళ్లు చేసే అదృష్ట కలిగింది. గోగుల్ సంస్థ సేవానిరతి, లక్ష్యాలను విశ్వసించిన ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తోంది. మా ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా 252 మంది వికాలాంగులైన చిన్నారులకు ప్రభుత్వం సాయం చేసింది. ఆరోగ్యపరంగానే కాకుండా పిల్లలూ పెద్దలకు తర్ఫీదిచ్చేందుకు రుద్రప్రయాగ్ జిల్లాలో కంప్యూటర్ ట్రైనింగ్ కేంద్రాన్ని నెలకొల్పాం. సేవా సంస్థలన్నీ ఏకతాటిమీద నడిస్తే మరింత ఎక్కువమందికి ప్రయోజనం చేకూరుతుంది' అంటారీమె. ❑

# నలుగురిలో చులకన చేయొద్దు !



పిల్లలంతా ఒకేలా ఉండరు. కొందరు చదువుల్లో వెనకబడితే, మరికొందరు.. ఇతర విషయాల్లో మందకొడిగా ఉంటారు. అయినంత మాత్రాన ఇతరుల కంటే తీసిపోయినట్లు కాదు. అది ఆత్మన్యూనతకు దారి తీయకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందుకేం చేయాలంటే..

- తల్లిదండ్రులుగా పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని కోరుకోవడం మంచిదే కానీ.. మీ ఆలోచనల్నీ, ఆశయాల్నీ వారి మీద రుద్దకండి. మీ అంచనాలకు తగ్గట్లు వారు లేకపోతే.. అందుకు విమర్శించడం, అందరి లోనూ చులకన చేయడం సరికాదు. ఇది వాళ్లని ఆత్మన్యూనతకి గురిచేస్తుంది. అలాకాకుండా ముందు పిల్లల ఇష్టాలనూ, ఆరిని ఇబ్బంది పెట్టే అంశాలనూ తెలుసుకోండి. వారిలో లోపాలకు అవి ఎంత వరకూ కారణమో గమనించండి. వాటిని పరిహరించడానికి కృషి చేయండి. అప్పుడు వారు లక్ష్యాన్ని చేరుకోగలరు.
- ఎప్పుడూ ఇతర పిల్లలతో పోల్చవద్దు. ముఖ్యంగా తోబుట్టువులతో అసలు పోల్చకండి. పోలిక ఆత్మన్యూనతకి దారితీసి, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఎవరి వ్యక్తిత్వాలు వారివి. ఎవరి ప్రత్యేకతలు వారివి అన్నది గుర్తుంచుకోండి. వారి వారి తత్వాల ఆధారంగా వారికి లక్ష్యాలు నిర్దేశించండి.
- మీ భయాల్ని, అనుమానాల్ని పిల్లల ముందు బయటపెట్టకండి. ధైర్యాన్ని నూరి పోస్తూ, సానుకూల అంశాల్ని ప్రస్తావించండి. మీ జీవితంలో జరిగిన సంక్లిష్ట సంఘటనల్ని చెబుతూ వాటినుంచి మీరెలా బయటపడ్డారో.. ఎలా పరిస్థితుల్ని అధిగమించారో వాళ్లకి చెప్పాల్సిందే అలాగని.. అదే పనిగా నీకోసం అది చేశా.. ఇది చేశా అనడం వల్ల మీపై ప్రతికూల భావం ఏర్పడే ప్రమాదం ఉంది.
- పిల్లలు పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుంటే ప్రశంసించండి. వాళ్లే సాధించినా మెచ్చుకోండి. చిన్నారుల గెలిచిన బహుతులను నలుగురికి చూపించి వాళ్ల ముందు గొప్పగా చెప్పండి. ఒక ప్రశంస వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. అలానే ఏదైనా ప్రయత్నించి ఓడిపోతే నీకేమీ రాదని తిట్టకండి. ఓటమిని కూడా గెలుపుతో సమానంగా అంగీకరించాలని చెబుతూ వెన్ను తట్టి ప్రోత్సహించండి. ఓటమిని సానుకూల దృక్పథంతో విశ్లేషించుకుని గెలుపు దిశగా సాగడం ఎలానో నేర్పించండి. ❑

## చెలి చిట్కా



కాఫీ పొడి నిల్వ చేసిన డబ్బాలో రెండు బిర్యానీ ఆకులు వేయండి. ఎక్కువ రోజులు తాజాగా ఉంటుంది.

# కీరా పుడ్డింగ్



**కావలసినవి**

... బియ్యం : అరకిలో, కీరాదోస: పావుకిలో, కొబ్బరికాయ్ ఒకటి, బెల్లంతురుము : 400గ్రా, ఉప్పు: చిటికెడు

**తయారు చేసే విధానం :** బియ్యం నాలుగు గంటలపాటు నాననివ్వాలి. కొబ్బరి తురమాలి. కీరా తొక్కు తీసి సన్నగా తురమాలి. బియ్యంలో నీళ్లు వంపేసి మిక్సీలో వేయాలి. అందులోనే తురిమిన కొబ్బరి, కీరాదోస తురుము తగినన్ని నీళ్లు వేసి మెత్తగా దోసెపిండిలా రుబ్బాలి. విడిగా ఓ గిన్నెలోకి బెల్లంతురుము, ఉప్పు వేసి అది కరిగేవరకూ కలపాలి. ఇప్పుడు రుబ్బిన మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. ఇడ్లీ కుక్కర్‌లో అడుగున నీళ్లు పోసి మరిగించాలి. ఓ మంద పాటి గిన్నెలో అడుగున నెయ్యిరాసి, ఈ మిశ్రమాన్ని వేసి మూతపెట్టి ఆవిరిమీద సుమారు 30 నిమిషాలపాటు ఉడికించాలి. చల్లారాక బయటకు తీసి కావలసిన సైజుల్లో ముక్కలుగా కోసుకుంటే సరి. ఇది బలవర్ధకమైన ఆల్పాహారం . ❑

# కెరియర్‌లో గెలవాలంటే..




ఇద్దరు అమ్మాయిలలో ఒక అమ్మాయి కెరియర్‌లో అడుగు పెట్టినప్పటి నుంచి లక్ష్యాలను సాధిస్తుంటే మరో అమ్మాయి మాత్రం వెనుకబడుతోంది. కెరియర్‌లో నైపుణ్యాలను పొందాలంటే కొన్ని అలవాట్లను తప్పనిసరిగా పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం త్వరగా నిద్రలేవడం అలవరుచుకోవాలి. అలా లేవాలంటే రోజూ రాత్రి ఒకే సమయానికి నిద్రపోవాలి. ధ్యానం, యోగా వంటి వాటికి ప్రాధాన్యతనిస్తే, భావోద్వేగాలను అదుపులో ఉంచే నైపుణ్యం అలవడుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. చల్లని లేదా గోరు వెచ్చని నీటిలో 20 నిమిషాల ఈత మెదడును రోజంతా చురుకుగా ఉంచుతుంది. సమయపాలనతో చేసే ఈ వ్యాయామాలన్నీ ఆరోగ్యాన్నిస్తాయి. కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి మెదడును చురుకుగా మారుస్తాయి.

**ప్రణాళిక....** రాత్రి నిద్రపోయే ముందు ఆ రోజు చేసిన పనులన్నింటినీ ఓసారి పరిశీలించుకోవాలి. మరుసటి రోజు పూర్తిచేయాల్సిన వాటిని డైరీలో పొదుపరుచుకోవాలి. పనుల ప్రాముఖ్యతను బట్టి వరుసక్రమంలో రాసి, వాటిని పూర్తిచేసేలా ప్రణాళిక వేసుకోవాలి. ఆ రోజు జరిగిన సంతోషకరమైన క్షణాలను గుర్తుకు తెచ్చుకుంటే మనసంతా సానుకూలంగా మారుతుంది. అనుకున్నట్లుగా రోజును పూర్తిచేసినందుకు హాయిగా నిద్రపడు తుంది. కంటినిండా నిద్రతో శరీరం, మెదడు ఆరోగ్యవంత మవుతాయి. ఉదయానికి మనసంతా ఉల్లాసంగా ఉంటుంది.

**సమన్వయం...** కెరియర్ గురించి మాత్రమే కాకుండా స్వీయ సంరక్షణకూ ప్రాముఖ్యతనివ్వాలి. శారీరక మానసికా రోగ్యం ఉంటేనే కుటుంబ ఆరోగ్యాన్నీ పరిరక్షించగలం. పోషకాహారానికి ప్రాధాన్యతనివ్వడం, ఆరేడు గ్లాసుల నీటిని తీసుకోవడం అలవరుచుకోవాలి. లక్ష్యాలను సాధించగలననే ఆత్మవిశ్వాసాన్ని వీడకుండా ఉంటే, అది ముఖంలోనూ ప్రతిఫలించి మరింత అందంగా కనిపించొచ్చు. కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉంటేనే, నిత్యం అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అనుసరించొచ్చు. మల్టీ టాస్కింగ్‌తోనే కెరియర్, కుటుంబ సమన్వయం సాధ్యం. కుటుంబంతో కలిసి గడిపే సమయం బంధాలను బలపరుస్తుంది. వ్యక్తిగత సంతోషం బయటి ప్రపంచాన్ని గెలవడానికి కావాల్సినంత శక్తినిస్తుంది. ❑

# సత్యోపదేశమే సత్యసాయి సందేశం

**సత్యధర్మశాంతి ప్రేమ** అహింసలకు ఓ ఆకారం వస్తే ఆకారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అనేది బాబా భక్తుల విశ్వాసం. తాను ఆచరించిందే తన సందేశంగా 'నా జీవితమే నా సందేశం' అని చెప్పిన మహనీయుడు స్వామి. స్వామి నెలకొల్పి నిర్వహించిన విద్యాలయాలు వినూత్న పద్ధతిలో నడపబడు తుంటాయి. ఆ విద్యాలయాలలో మామూలు విద్యతో పాటు మనిషి మనిషిగా మారేందుకు అవసరమైన మహోన్నత విద్యను కూడా అందిస్తారు. విలువల ఆధారిత విద్యను అందించటంలో ఆ విద్యాలయాలది ఓ ప్రత్యేకత. తరగతి గది పాఠాలతోపాటు గురుశిష్యుల అనుబంధం నేపథ్యంలో, అత్యున్నత స్థాయి ఆధ్యాత్మిక విద్యను కూడా నేర్పుతారక్కడ. మహోన్నతమైన విషయాలను మామూలు విషయాలతో సమనవ్వయం చేస్తూ వివరించటం ఆ విద్యాలయాల ప్రత్యేకత. సత్యసాయి భగవానుని 'అందరినీ ప్రేమించు అందరినీ సేవించు' అనే తత్వాన్ని అన్నింటా ఆచరిస్తుంటారు. ఆ విద్యాలయలలో. అతి క్లిష్టమైన ఆధ్యాత్మిక విషయాలను, సరళంగా ఆసక్తికరంగా అక్కడి గురువులు ఉదాహరణ పూర్వకంగా వివరిస్తుంటారు. విద్యార్థులు మంత్రముగ్ధులై వింటుంటారు. గురువుల బోధనా తీరు విద్యార్థులను బాగా ఆకట్టుకుంటుంది.



అక్కడ చదువుతున్న విద్యార్థులను చాలా అమితంగా ప్రేమించేవారు సత్యసాయిబాబా, ' నా విద్యార్థులే నా నిజమైన ఆస్తి' అనేవారు బాబా. విద్యార్థులకు అన్నింటిలోను ఎంతో ప్రాధాన్యత యిచ్చేవారు. ఓ పర్యాయం స్వామి విద్యార్థులతో మాట్లాడుతున్నారు. తాను చెప్పదలచుకున్నది చెప్పుకుంటూ పోయే పద్ధతికి భిన్నంగా, చెబుతున్న విషయాన్ని మధ్యలో ఆపి, మధ్య మధ్యలో విద్యార్థులను ప్రశ్నలు అడుగుతుంటారు స్వామి. చెబుతున్న విషయం అర్థమవుతోందో లేదో తెలుసుకోవడానికి స్వామి ఆచరించే పద్ధతి అది. ఘాఢత బాగా ఉన్న లోతైన విషయాన్ని, స్వామి ఆ రోజు వివరిస్తున్నారు. చెప్పటం ఆపి ఓ విద్యార్థిని ఓ ప్రశ్న అడిగేరు 'ఒకటికి ఒకటి కలిస్తే ఎంత బంగారు?'. అని, ప్రతి ఒక్కరిని బంగారు అని సంబోధించడం స్వామి అలవాటు. ఏ మాత్రం తడుము కోకుండా 'రెండు' అని సమాధాన మిచ్చేడు ఆ విద్యార్థి. మిగిలిన విద్యార్థులను కూడా అడిగేరు స్వామి. అందరూ మూకుమ్మడిగా 'రెండు' అనే వంతపాడేరు. 'ఆహా అలాగా బంగారు! అయితే మీ అందరి సమాధానం శుద్ధ తప్పు.' అన్నారు స్వామి. 'అదెలాస్వామీ' అని అడిగేరు విద్యార్థులు. 'అవును బంగారూ, ఒకటికి ఒకటి కలిస్తే, మీరన్నట్లు రెండు అయితే అది గణితం. ఒకటికి ఒకటి కలిస్తే, ఒకటే అయితే అది ఆధ్యాత్మికం.' అని అసలు నిజం బయట పట్టేరు స్వామి. విద్యార్థులకు ఏమీ అర్థం కాక అయోమయంగా అమాయకంగా చూస్తున్నారు. అప్పుడు స్వామి చెప్పారు. 'అవును బంగారు జీవాత్మ పరమాత్మలో కలిస్తే పరమాత్మే కదా'. అని వివరించేరు స్వామి. ఆనందంతో విద్యార్థులు చప్పట్లు కొట్టేరు. అవును! ఉన్నది ఒక్కటే, రెండోది లేదు. ఆధ్యాత్మికం లెక్కవేరు. అది భౌతికానికి అందదు. ఓ పర్యాయం స్వామి విద్యార్థులతో సంభాషిస్తున్నారు. ఒక విద్యార్థి. 'స్వామీ! అందరూ అనుకునేట్లు మీరు భగవంతుడేనా?' భయపడుతూనే అడిగేడా విద్యార్థి. 'ఇంత గొప్ప మహాడౌటు నీకెందుకు వచ్చింది బంగారూ?' అన్నారు స్వామి. స్వామి ఎంతో ప్రశాంతంగా, మరెంతో ఆప్యాయంగా యిలా చెప్పేరు. 'అవును బంగారూ! నేను భగవంతుడినే. ఏ మాత్రం సందేహం అక్కర్లేదు. నిజానికి నేనేకాదు. నువ్వూ భగవంతుడివే.' అని నవ్వుతూ సమాధానమిచ్చేరు స్వామి. కంగుతిన్నాడా విద్యార్థి బాగా తెలివైనవాడు. ధైర్యం కూడగట్టుకుని' నేను కూడా భగవంతుడినేనా? నేనూ కూడా భగవంతుడినే అయితే, ఈ భజనలు నాకెందుకు? పూజలెందుకు? వ్రతాలెందుకు? ఆరాధనలెందుకు? అర్చలెందుకు? ఇవన్నీ నాకెందుకు స్వామీ?' అని అడిగేడా విద్యార్థి ధైర్యంగా. స్వామి అప్పుడిలా చెప్పేరు. 'నేను భగవంతుడిని అని నాకు తెలుసు బంగారూ. నువ్వు భగవంతుడుని అని నీకు తెలీదు. అదే మనిద్దరికీ తేడా. నువ్వు భగవంతుడుని అని నువ్వు తెలుసుకునేందుకు నువ్వు చేయవలసిన సాధనా మార్గంలో, నీకు ఉపయోగపడే సాధనాలు నువ్విప్పుడు చెప్పినవన్నీ. నువ్వు భగవంతుడుని అని నీకు తెలిసిపోయిన తర్వాత, భజనలు, అర్చనలు వగైరా నువ్వన్నవన్నీ అవసరం లేనివే.' అని చెప్పారు స్వామి ఎంతో ఆధ్యాత్మిక లోతులున్న, బాగా ఘాఢత గలిగిన వివరాణాత్మక సందేశమది. అరటి పండుని ఒలిచి, ఆధ్యాత్మికాన్ని అరచేతిలో పెట్టి అందించే స్వామిక స్వామే సాటి! హేట్సాఫ్ టు స్వామి !! స్వామిని అనుకరిద్దాం. స్వామిని అనుసరిద్దాం. స్వామి మార్గాన్ని ఆచరిద్దాం. ఆధ్యాత్మి కాన్ని అర్థం చేసుకుందాం. ఆధ్యాత్మికాన్ని అనుభవిద్దాం. జీవితాలను ఫలవంతం చేసుకుందాం.

**- రమాప్రసాద్ ఆదిభట్ల**

ఆధ్యాత్మికం

# మూడో టి20మ్యాచ్ టై
# సిరీస్ భారత్ కైవసం






**నేపియర్(న్యూజిలాండ్):** న్యూజిలాండ్ జట్టుతో జరిగిన మూడో టి20 మ్యాచ్ టైగా ముగిసింది. నేపియర్ వేదికగా జరిగిన ఈమ్యాచ్‌లోముందు బ్యాటింగ్‌చేసిన కివీస్‌జట్టు 19.4 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌట్‌కాగా వర్షం కారణంగా మ్యాచ్‌నిలిచిపోయే సమయానికి భారత్ తొమ్మిది ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 75 పరుగులు చేసింది. ఎంతకూ వర్షం తగ్గకపోవడంతో

## భారీ వర్షం మ్యాచ్‌కు అడ్డంకి

డక్‌వర్త్‌లూయిస్ నిబంధనల ప్రకారంభారత్ విజయానికి 76 పరుగులు అవసరం కాగా మ్యాచ్‌టైగా ముగిసిందని అంపైర్లు ప్రకటించారు. తొమ్మిదో ఓవర్ చివరి బంతికి న్యూజిలాండ్ మిస్‌ఫీల్డింగ్ కారణంగా సింగిల్‌రావడంతో భారత్ మ్యాచ్‌ను టైగా ముగించగలిగారు. 8.6 ఓవర్లలో మిస్ ఫీల్డింగ్ తమ ఓటమికి కారణమయిందని మ్యాచ్ అనంతరం మిచెల్ శాంట్నర్ అన్నాడు. వర్షం పడితే ఎన్నిపరుగులు అవసరమనే విషయమై తమకు అవగాహనలేదని కివీస్ క్రికెటర్ అన్నాడు. మరో వికెట్‌పడితే మ్యాచ్ మావైపే ఉండేదన్నాడు. అంతకుముందు బ్యాటింగ్‌లో కాన్వే 49 బంతుల్లో 59, గ్లేన్‌ఫిలిప్స్ 33 బంతుల్లో 54తో రాణించడంతో 15 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 129 పరుగులుచేసిన కివీస్ సులువుగా 180 పరుగులుచేసింది.

చివరిలో మహ్మద్‌సిరాజ్, అర్షదీప్‌సింగ్ చెలరేగడంతో 160 పరుగులకే ఆలౌట్ అయింది. సిరాజ్, అర్షదీప్ చెరోనాలుగు వికెట్లుతీసారు. 161 పరుగుల లక్ష్యంతో బరిలోకి వచ్చిన భారత్ 2.5 ఓవర్లలో 21పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది.

జట్టుస్కోరు 60 పరుగులవద్ద సూర్య 13పరుగులకే ఔటైట్ కావడంతో భారత్ ఇబ్బందుల్లోపడింది. వికెట్లు పడుతున్నా కెప్టెన్ హార్థిక్ పాండ్య 18 బంతుల్లో 30 పరుగులుచేసి నాటౌట్‌గానిలిచాడు. దీపక్ హుడా తొమ్మిదిపరుగులుచేసాడు.

తొమ్మిది ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 74 పరుగులుచేసింది. అప్పుడే వర్షంకురవడంతో మ్యాచ్ నిలిచిపోయింది. తొలి టి20 వర్షం కారణంగారద్దుకావడం, మూడోటి20 డక్‌వర్త్ లూయిస్ నిబంధనలతో టైగా ముగియడం, రెండో టి20లో 65 పరుగులతేడాతో విజయం సాధించిన భారత్ సిరీస్‌ను 1:0తో కేవసంచేసు కుంది. చివరి ఓవర్‌లో భారత్ ఒక్కపరుగు తక్కువచేసినా సిరీస్ సమం అయ్యేది.



## సౌదీచేతిలో అర్జెంటీనా ఓటమి
### లియోనల్‌మెస్సీ గోల్‌చేసినా తప్పని షాక్

**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022 పోటీల్లో హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగిన లియోనల్‌మెస్సీ సార్థ్యంలోని అర్జంటీనాకు ఊహించని షాక్ ఎదురయింది టోర్నీ ఆరంభ మ్యాచ్‌లోనే ఆజట్టుకు ప్రపంచ 51వ ర్యాంకర్ సౌదీ ఆరేబియా షాక్ ఇచ్చింది. లుసాలీ స్టేడియంలో మంగళవారంజరిగిన మ్యాచ్‌లో సౌదీ జట్టు 2:1 తేడాతో అర్జంటీనాను ఓడించింది. ఫుట్‌బాల్‌చరిత్రలోనే అర్జంటీనాపై సౌదీ అరేబియాకు ఇదే తొలి విజయం. ఈమ్యాచ్‌కుముందు ఇరుజట్లు నాలుగుసార్లుపోటీపడినా రెండుసార్లు అర్జంటీనా గెలిచింది. రెండుమ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఇక అర్జంటీనా స్ట్రైకర్ లియోనల్ మెస్సీ మెరిసినా ఆజట్టుమాత్రం విక్టరీ సాధించలేకపోయింది. గ్రూప్‌సిలోభాగంగాజరిగిన ఈమ్యాచ్‌లో అర్జంటీనా విజయం సాధిస్తే ఇటలీ రికార్డునుసమంచేసింది. 2019నుంచి తాజా మ్యాచ్‌వరకూ వరుసగా 36 మ్యాచ్‌లు గెలిచిన అర్జంటీనా చివరకు తమకంటే తక్కువస్థాయి ఉన్న సౌదీచేతిలో ఓడింది. మ్యాచ్ ప్రారంభం అయిన తొమ్మిదవ నిమిషంలోనే అర్జంటీనా గోల్‌కొట్టింది. దిగ్గజప్లేయర్ లియోనల్ మెస్సీ పెనాల్టీకిక్‌ను గోల్‌గా మలిచి అర్జంటీనా ఖాతాతెరిచాడు. తర్వాతకూడా పూర్తి పట్టుసాధించిన అర్జంటీనా ఫస్టాఫ్‌లో 1:0తో లీడ్‌లోనిలిచింది. సెకండాఫ్‌లో సౌదీ గట్టి ప్రతిఘటన ఇచ్చింది. 467వ నిమిషంలో సౌదీ ప్లేయర్ అల్‌షెహ్రీ గోల్‌కొట్టి స్కోరును సమంచేసాడు. 57వ నిమిషంలో సౌదీప్లేయర్ సలీమ్ ఆల్ దవాసరి మరోగోల్‌కొట్టి 2:1తో ఆధిక్యం తెచ్చాడు. తర్వాత అర్జంటీనా ఎంత చేసినా సౌదీ ఆటగాళ్లు ఛాన్స్ ఇవ్వలేదు. సౌదీ డిఫెన్స్ కట్టడిచేసింది. గోల్‌చేసే ఛాన్స్ ఇవ్వలేదు. ఈమ్యాచ్‌లో మెస్సీగోల్‌ద్వారా ప్రపంచకప్‌లోక్రిస్టియానో రొనాల్డో గోల్స్‌ను సమంచేసాడు. రోనాల్డో ఏడుగోల్స్‌చేసాడు. 2006నుంచి ప్రపంచకప్ ఆడుతున్న మెస్సీకి ఇది 20వ ప్రపంచకప్‌మ్యాచ్. అర్జంటీనా తదుపరి మ్యాచ్ ఆదివారం మెక్సికోతో ఆడుతుంది.

## టి20 విజేతకు వన్డేసిరీస్ ఓటమి పరాభవం
### మూడు వన్డేలను క్లీన్‌స్వీప్‌చేసిన ఆస్ట్రేలియా





**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ విజేత ఇంగ్లండ్ ఆస్ట్రేలియా పర్యటనను ఓటమితో ముగించింది. టి20 ప్రపంచకప్‌కోసం వచ్చిన ఇంగ్లండ్ టి20 సిరీస్‌తోపాటు టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. కానీ మూడు వన్డేసిరీస్‌లో మాత్రం ఘోరపరాజయం చవిచూసింది. మూడు మ్యాచ్‌ల్లో చిత్తుగాఓడింది. మూడు వన్డేల్లో ఆస్ట్రేలియాకు కనీసపోటీ ఇవ్వలేకపోయింది. మంగళవారం జరిగిన చివరి వన్డేలో సమిష్టిగా విఫలం అయిన ఇంగ్లండ్ డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో 221 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌కు వర్షం అంతరాయం కలగడంతో 48 ఓవర్లకు అంపైర్లు మ్యాచ్‌కుదించారు. టాస్‌ఓడి బ్యాటింగ్‌చేసిన ఆసీస్ 48 ఓవర్లలో ఐదు వికెట్లకు 355పరుగులుచేసింది. ఓపెనర్లుట్రావిస్ హెడ్ 130 బంతుల్లో 16 ఫోర్లు నాలుగు సిక్స్‌లతో 152చేస్తే, డేవిడ్ వార్నర్ 102 బంతుల్లో 8 ఫోర్లు రెండు సిక్స్‌లతో 106 పరుగులుచేసాడు. ఈ సెంచరీతో వార్నర్ రెండున్నరేళ్ల నిరీక్షణకు తెరపడింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలిస్టోన్ ఒక్కడే నాలుగు వికెట్లుతీసాడు. లియామ్‌డాసన్ ఒక వికెట్‌తీసాడు. లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 31.4 ఓవర్లలో 142 పరుగులకు ఆలౌట్ అయింది. జేసన్‌రాయ్33, జేమ్స్ విన్స్ 22 టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ సక్సెస్‌తో ఆసీస్ 3:0తో సిరీస్‌ను కైవసంచేసుకుంది సెంచరీ హీరోట్రావిస్ హెడ్‌కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కగా డేవిడ్‌వర్నర్‌కు మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ లభించింది.

## ఐపిఎల్ వేలం తేదీ మార్చాలని
# బిసిసిఐపై ఒత్తిడి

**కోచ్చి:** ఐపిఎల్‌ఫ్రాంచైజీలు మినీవేలానికి సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే ఆటగాళ్ల రిటైన్, రిలీజ్ ప్రక్రియను పూర్తిచేసిన పది ఫ్రాంచైజీలు వేలంలో ఎవరిని సొంతంచేసుకోవాలనే విషయమై కసరత్తులుచేస్తున్నాయి. మినీవేలం డిసెంబరు 23న కొచ్చిలో జరుగనుండగా మెజార్టీ ఫ్రాంచైజీలు ఇపుడు వేలం తేదీని మార్చాలని బిసిసిఐని కోరనున్నాయి. 25న క్రిస్మస్ ఉండటంతోఫ్రాంచైజీలకు విదేశీ సహాయక సిబ్బంది 23వ తేదీ అందుబాటులోకి రారు. అందువల్ల వేలం తేదీ రీషెడ్యూలుచేయాలని ఫ్రాంచైజీలు బిసిసిఐని కోరతాయని సమాచారం. మినీ వేలం తేదీని మారిస్తే తమ సహాయక సిబ్బందిలో ఎక్కువగా అందుబాటులో ఉంటారని, ఫ్రాంచైజీలు చెపుతున్నాయి. వేలం తేదీ మార్పు విషయమై ఫ్రాంచైజీలు అభ్యర్థిస్తే బోర్డు సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. వేలాన్ని కాస్తముందుకానీ జనవరి తొలివారంలోకానీ నిర్వహించాలని కోరుతున్నారు. ఐపిఎల్ వేలంలో సామ్‌కరన్, కేన్ విలియమ్సన్, బెన్‌స్టోక్స్, అలెక్స్ హేల్స్, ఆదిల్‌రషీద్ లాంటి స్టార్ ఆటగాళ్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. ఇంగ్లండ్ టి20 ప్రపంచకప్ గెలవడంలో కీలకంగా ఉన్న సామ్‌కరన్‌కోసం ఫ్రాంచైజీల్లో పోటీ తప్పదు. 163 మందినిరిటైన్‌చేసుకున్న ఐపిఎల్ ఫ్రాంచైజీలు 85 మందిని వేలానికి విడుదలచేసాయి. గత ఏడాదిరెండురోజులు జరిగిన వేలం ఈసారి ఒక్కరోజులోనే జరుగుతుంది. వచ్చేసీజన్‌లో హోంగ్రౌండ్ అడ్వాంటేజ్ దేశీయ జట్లకు మేలుచేస్తుంది.

## టి20 ప్రపంచకప్‌కు ఇకపై 20 జట్లు పోటీ



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ మరోసారి వార్తల్లోనిలిచింది. వచ్చే టి20 ప్రపంచకప్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. 20 జట్లను నాలుగుగ్రూపులుగా వేరుచేసి టోర్నీని నిర్వహిస్తారు. ఐసిసి కొత్తఫార్మాట్ వివరాలను వెల్లడించింది. టి20 ప్రపంచకప్‌కోసం 12 జట్లు ఇప్పటికే బెర్తులు ఖరారుచేసుకున్నాయి. మిగిలిన 8 జట్లను రీజినల్‌క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల ద్వారా ఎంపికచేస్తారు. 2021, 2022లోజరిగిన టి20 కప్‌ల్లో క్వాలిఫయర్ మ్యాచ్‌ల అనంతర ంసూపర్12 దశను నిర్వహించారు. వచ్చే టి20 టోర్నీలో మరో దశకూడా చేర్చారు. మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుచేస్తారు. ఒక్కోగ్రూపులో తొలిరెండుస్థానాల్లోనిలిచినజట్లు సూపర్8 దశకు చేరతాయి. ఇక్కడినుంచి సిసలైన పోరు కొనసాగుతుంది. సూపర్ 8 స్టేజిలో ఎనిమిది జట్లు నాలుగేసి చొప్పున రెండుగ్రూపులుగా విడిపోయి తలపడతాయి. ఈ రెండుగ్రూపుల్లో తొలిరెండుస్థానాల్లోనిలిచినజట్లు సెమీస్‌కువెళతాయి. సెమీఫైనల్‌లో గెలిచేరెండుజట్లు ఫైనల్‌లో ఉంటాయి. ఇప్పటివరకూ 12 జట్లు బెర్తులు ఖరారుచేసుకున్నా, ఆతిథ్య దేశాలుగా వెస్టిండీస్, యుఎస్‌ఎలు తొలిరెండుస్థానాల్లో ఉన్నాయి. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌సూపర్12 స్టేజ్‌నుంచి టాప్ ఎనిమిదిజట్లు 2024 వరల్డ్‌కప్‌కు నేరుగాచోటు దక్కించుకున్నాయి. ఐసిసి టి20 ర్యాంకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశ్‌జట్లు కూడా ఈ టోర్నీలో స్థానం సాధించాయి. మిగిలిన 8 స్థానాలు కోసం జట్లను రీజినల్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లద్వారా ఎంపికచేస్తారు. మొన్నటి టి20 ప్రపంచకప్‌లో వెనుకబడ్డజట్లు మరికొన్ని జట్లు క్వాలిఫైరౌండ్‌లో పనితీరు ఆధారంగా టోర్నీకి ఎంపికవుతాయి.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. చైనాలో మరోసారి కరోనా విస్తరణ, ఆసియా మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో దేశీయ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మరోవైపు చమురు ధరలు 90 డాలర్ల దిగువకు చేరడం కూడా సానుకూలంశంగా మారింది. అయినప్పటికీ గత మూడు రోజుల నష్టాలకు చెక్ పెట్టి సెన్సెక్స్ ఆరంభంలో లాభాలతో ట్రేడయింది. అదే ధోరణి రోజంతా పటిష్టంగా కొనసాగి చివరికి సెన్సెక్స్ 275 పాయింట్లు లాభపడి 61,419 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85 పాయింట్లు పెరిగి 18,244 పాయింట్ల వద్ద ముగిసింది. ఐటి, మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు దాదాపు అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. రియాల్టీ రంగం ఒత్తిడిని ఎదుర్కొంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసిం ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, బిపిసిఎల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 12 పైసలు పెరిగి రూ.81.67 వద్ద స్థిరపడింది. కేన్సర్ ఔషధం నిమిత్తం ఫైజర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు గ్లెన్‌మార్క్ ఫార్మా వెల్లడించింది. దీంతో ఈ సంస్థ షేరు 2.68 శాతం పెరిగి రూ.422.70 వద్ద నిలిచింది. పేటిఎం షేరు విలువ మంగళవారం కూడా 11.44 శాతం క్షీణించి రూ.475.55 వద్ద నిలిచింది. భవిష్యత్తులో జియోఫైనాన్స్ నుంచి ఫిన్‌టెక్ సంస్థలు తీవ్ర పోటీ ఎదుర్కొనే అవకాశం ఉండదన్న వార్తలే ఈ నష్టాలకు కారణమనినిపుణులు వెల్లడించారు.




## ఒటిటిలకు లైసెన్స్ ఉండాలి: కోయ్

**న్యూఢిల్లీ, నవంబరు 22:** వాట్సాప్, సిగ్నల్, టెలిగ్రామ్ వంటి కమ్యూనికేషన్ ఒటిటిలకూ లైసెన్స్ ఉండాలని టెలికం ఆపరేటర్ల సంఘం కోయ్ కోరింది. ఆయా కమ్యూనికేషన్ సర్వీసులు టెలికం కంపెనీలకు పరిహారం చెల్లించేలా నిబంధనలు ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టెలికం ముసాయిదా బిల్లు రూపకల్పనలో భాగంగా ఒటిటి కమ్యూనికేషన్ సేవలను ఎలా నిర్వచించాలన్న దానిపై కొన్ని సూచనలు చేసినట్లు కోయ్ డైరెక్టర్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ తెలిపారు. ఆదాయంలో వాటా పంపకం విషయంలో నిబంధనలు రూపొందించాలని కోరినట్లు తెలిపారు. డేటా వినియోగం ఆధారంగా ఆదాయ పంపకాన్ని భవిష్యత్తులో అన్ని కేటగిరీల ఒటిటిలకూ వర్తించ చేయాలని విన్నవించినట్లు చెప్పారు. ఒటిటిలు కూడా నెట్‌వర్క్ ఆపరేటర్లలానే వాయిస్, విడియో, టెక్ట్స్ సేవలను అందిస్తున్నాయని, కానీ వాటికి ఎలాంటి లైసెన్స్ గానీ, లైసెన్స్ నిబంధనలు గానీ వర్తించడం లేదని కాయ్ వాదిస్తోంది. వాటికీ టెలికం కంపెనీల తరహాలో లైసెన్స్ ఉండాలంటోంది. పన్నులు, సుంకాల రూపంలో 30శాతం ఆదాయాన్ని తాము ప్రభుత్వానికి చెల్లిస్తుండగా, ఒటిటి ప్లేయర్లు నయా పైసా కూడా చెల్లించడం లేదని చెబుతోంది. కాబట్టి ఒకే తరహా సేవలందిస్తున్న వాటన్నింటికీ ఒకే తరహా నిబంధనలు ఉండాలని ముందు నుంచీ చెబుతోంది. ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు అయిన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కాయ్‌లో సభ్యులుగా ఉన్నాయి.



## ఉద్యోగులకు గూగుల్ ఉద్వాసన!

**ముంబై, నవంబరు 22:** ప్రస్తుత క్లిష్ట వ్యాపార వాతావరణంలో గూగుల్ 6శాతం మంది ఉద్యోగులను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో దాదాపు 10వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు. తొలగించాల్సిన ఉద్యోగులను ఎంపిక చేసేందుకు గూగుల్ ర్యాంకింగ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తుంది. ఇది ఉద్యోగుల పనితీరును కంపెనీ ఇచ్చే ర్యాంకింగ్ విధానం. ఆల్ఫాబెట్ ఎదుర్కొంటున్న టఫ్ మార్కెట్ పరిస్థితుల కారణంగా ఉద్యోగులను తగ్గించాలనే ఒత్తిడి ఆర్థికంగా పెరుగుతోంది. పేలవంగా పని చేస్తున్న ఉద్యోగులను గుర్తించి తొలగించాలని గూగుల్ నిర్ణయించింది. దీని కోసం ర్యాంకులు ఇవ్వాల్సిందిగా గూగుల్ తన మేనేజర్లను కోరినట్లు సమాచార నివేదిక పేర్కొంది. పనితీరు ఆధారంగానే తొలగింపులు చేయాలని ఉన్నత అధికారులు నిర్ణయించారు. గూగుల్ గత త్రైమాసికంలో నియామకాల్లో భారీ పెరుగుదలను నమోదుచేసింది. అయితే నిపుణులు మాత్రం పెరిగిన వర్క్‌ఫోర్స్‌తో పాటు జీతాల గురించి గూగుల్‌ను హెచ్చరిస్తున్నారు. బిలియనీర్ యాక్టివిస్ట్ ఇన్వెస్టర్ క్రిస్టోఫర్ హోన్ మాట్లాడుతూ, మిగిలిన పరిశ్రమలతో పోలిస్తే గూగుల్ ఉద్యోగులకు చాలా ఎక్కువ జీతం ఇస్తోందని పేర్కొన్నారు. వాస్తవ అవసరాన్ని మించి నియామకం జరిగిందని ఆయన అన్నారు. ఈ యేడాది చివరి త్రైమాసికంలో నియామకాలు నెమ్మదిస్తాయిన ఇప్పటికే గూగుల్ వెల్లడించింది. అయితే ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలోని వాస్తవ పరిస్థితులు కంపెనీ సాధారణంగా ఊహించిన దాని కంటే మూడు రెట్లు అధికంగా తొలగింపులు ఉంటాయని తెలుస్తోంది.




## ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% జిఎస్‌టి

**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఆన్‌లైన్ గేమింగ్‌పై 28శాతం జిఎస్‌టి విధించాలని ఆర్థిక మంత్రులతో కూడిన ప్యానెల్ మరోసారి సిఫారసు చేయనుంది. నైపుణ్యంతో కూడిన ఆటైనా, ఛాన్స్ మీద ఆధారపడే గేమ్ అయినా సరే గరిష్ట జిఎస్‌టి విధించాలని మంత్రి మండలి ప్రతిపాదించనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే జిఎస్‌టి లెక్కింపు విధానంలోనూ కొన్ని మార్పులు చేసినట్లు తెలిపింది. మంత్రుల బృందం నివేదిక దాదాపు ఫైనల్‌అయ్యిందని, త్వరలోనే జిఎస్‌టి కౌన్సిల్‌కు సమర్పించనున్నారని తెలిసింది. ఆన్‌లైన్ గేమింగ్‌పై ప్రస్తుతం 18శాతం జిఎస్‌టి విధిస్తున్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌లో పాల్గొనే ఆటగాడు చెల్లించే ప్రవేశ రుసుంతో పాటు పూర్తి విలువపై జిఎస్‌టి వర్తిస్తోంది. అయితే జిఎస్‌టి 28శాతానికి పెంచాలని జూన్‌లో మేఘాలయ ముఖ్యమంత్రి కన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని బృందం సిఫారసు చేయగా, నివేదికను పునః సమీక్షించాలని జిఎస్‌టి మండలి మంత్రుల బృందానికి సూచించింది. దీంతో అటార్నీ జనరల్‌తో పాటు ఆన్‌లైన్ గేమింగ్ ఇండస్ట్రీకి చెందిన భాగస్వామ్యపక్షాల నుంచి అభిప్రాయాలను సేకరించింది. అందుకు అనుగుణంగా నివేదిక రూపొందించింది. ఈ నివేదికలో ఆన్‌లైన్ గేమింగ్‌ను గేమ్స్ ఆఫ్ స్కిల్, గేమ్స్ ఆఫ్ ఛాన్స్‌గా మంత్రుల బృందం వర్గీకరించింది. అయినప్పటికీ రెండు రకాల గేమింగులపైనా 28శాతం జిఎస్‌టి విధించాలని నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. అయితే లెక్కింపు విషయంలో కొంతమేర ఊరట కల్పించినట్లు మాత్రం విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.




## కేన్స్ టెక్నాలజీ లిస్టింగ్ భేష్

**ముంబై, నవంబరు 22:** ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ కేన్స్ టెక్నాలజీ షేర్లు మంగళవారం విజయవంతంగా లిస్టయ్యాయి. భారీ ఒడుదుడుకుల్లో అరంగేట్రం చేసిన ఐపిఒ మార్కెట్ అస్థిరతలను పక్కనబెట్టి మంచి లాభాలను తెచ్చిపెడుతోంది. ఈ క్రమంలో స్టాక్ తన ఇష్యూ ధర అయిన రూ.587 కంటే 32శాతం ప్రీమియంతో లిస్ట్ చేయబడింది. ప్రీమియం ధరకు లిస్ట్ అయిన స్టాక్ ఎన్‌ఎస్‌ఇలో 778 రూపాయల వద్ద, బిఎస్‌ఇలో 775 రూపాయల వద్ద తన ట్రేడింగ్ ప్రారంభించింది. గడచిన నెలరోజుల్లో దాదాపు అరడజను కంపెనీలు తమ ఐపిఒలను మార్కెట్లోకి తీసుకురాగా అందులో విజయవంతంగా నిలిచిన వాటిలో ఇది కూడా ఒకటి. మైసూరుకు చెందిన కంపెనీ రూ.858 కోట్ల ఐపిఒ 34.16 సార్లు సబ్‌స్క్రైబ్ చేయ బడింది. కేన్స్ టెక్నాలజీ దేశవ్యాప్తంగా కర్ణాటక, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఎనిమిది మాన్యుఫ్యాక్ష రింగ్ కేంద్రాలను కలిగి ఉంది. 2021లో ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్, తయారీ మార్కెట్ దాదాపు 2.65 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. అయితే ఇది 2026లో 9,96,300 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా. అందు వల్ల కంపెనీ వ్యాపారానికి భవిష్యత్తులో మరింత డిమాండ్ పెరుగుతున్నందున కంపెనీ ముఖ్య బలం దాని పోర్ట్‌ఫోలియోతో కూడిన విభిన్న వ్యాపార నమూనా, పరిశ్రమ నిలువు, ప్రత్యేకించి రక్షణ, మార్క్యు కస్టమర్ బేస్‌తో దీర్ఘకాలిక సంబంధాలని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇవి కంపెనీకి మంచి లాభాలను తెచ్చిపెట్టడంతో పాటు వ్యాపారాన్ని మరింతగా పెంచుతుందని తెలుస్తోంది.




## బ్రెజిల్‌లో 'కూ' యాప్ దూకుడు

**ముంబై, నవంబరు 22:** గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో గందరగోళం నెలకొంది. ఈ కారణంగా దానికి దూరమవుతున్న వినియోగదారులు భారతీయ కంపెనీకి దగ్గరవుతున్నారు. ఇప్పుడు 'కూ' విదేశాల్లో కూడా బాగా పాపులర్ అవుతూ ప్రజలకు బాగా దగ్గరవుతోంది. కూ యాప్ బ్రెజిల్ మార్కెట్లో లాంచ్ అయిన 48 గంటల్లోనే 10 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. అంతర్జాతీయ కంపెనీకి మేమేం తక్కువకాదంటూ ముందుకు సాగుతోంది. అనేక ప్రపంచ భాషల్లో ప్రారంభించడం ద్వారా అంతర్జాతీయంగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని కూ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని బహుభాషా మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన కూడా యాప్ బ్రెజిల్‌లో పోర్చుగీస్ భాషతో ప్రారంభించబడిందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం యాప 11 ఒరిజినల్ భాషల్లో తన సేవలను అందిస్తోంది. తమ సేవలకు విశేష స్పందనరావడంపై కూ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అప్రమేయ రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్‌లో యాప్ అందుబాటులో ఉంది. స్థానిక భాషల్లో మాట్లాడే ప్రజల సమస్యలకు రానున్న కాలంలో పరిష్కరించేందుకు కంపెనీ ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.